ఆంధ్ర సచిత్ర వారపత్రిక

	రు.	న.పై.
సంవత్సరం చందా ...	13	00
అర్ధ సంవత్సరం చందా ...	6	50
విడి ప్రతి ...		25

భారతి (సాహిత్య మాసపత్రిక)

సంవత్సరం చందా ...	12	00
అర్ధ సంవత్సరం చందా ...	6	00
విడి ప్రతి ...	1	00

ఆంధ్రపత్రిక

301663
Regd. No. M 1118

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం 50 : సంచిక 145

మంగళవారం 27-8-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో క్రొత్త మార్పులు గమనించారా?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు చదువదగిన కథలు, విశేషాలు ఎన్నో ఉన్నాయి !!
తప్పకుండా వెంటనే చదవండి.

గత ఐదు నెలల్లో చైనా చే 22 సార్లు భారత సరిహద్దుల అతిక్రమణ

లోక్‌సభలో రక్షణ శాఖ సహాయమంత్రి చవాన్ వివరణ

నీఫాలోగాని, లడక్‌లోగాని పెకింగ్ కొత్త ప్రాంతమేదీ వశపర్చుకోలేదని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 26

"నీఫా సరిహద్దుల్లో ఇప్పుడు చైనా ఆక్రమణలో వున్న భారతభూభాగం అంటూ ఏమీలేదు; అట్లాగే లడక్ ప్రాంతంలో 1962 సెప్టెంబరుకు పూర్వం ఆక్రమించుకున్న భూభాగమేగాని, అంతకుమించిన కొత్త భూభాగం ఏదీ చైనా ఆక్రమణలోనికి పోలేదు," అని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో ప్రకటి చారు.

శ్రీ నెహ్రూ ఈ సందర్భాన్ని ఇంకా ఇట్లా వివరించారు: "నీఫాలో ఇప్పుడు ఏ ప్రాంతము కూడా చైనా ఆక్రమణలోలేదు; లడక్‌లో మాత్రం నిస్సైన్యమే ప్రాంతంలోకూడా పూర్వం సైనిక స్థావరాలు లేక కేంద్రాలు వుండేవి. భారత దేశంకూడా ఆ నిస్సైనిక ప్రాంతంలో సైనిక స్థావరాలను, పౌర స్థావరాలను పూర్వం నెలకొల్పి వుంది.

ఆ తర్వాత ఈ స్థావరాలు పరస్పరం చేతులు మారుతూ వచ్చాయి. అందువల్ల లడక్‌లో ఎవరు ఎంత ప్రాంతాన్ని ఆక్రమించుకున్నది చెప్పడం కష్టం. ప్రస్తుతం మాత్రం ఆ నిస్సైనిక ప్రాంతంలో భారతదేశం తాలూకు స్థావరాలు ఏమీ లేవు. చైనా మాత్రం చాలా పౌరకేంద్రాలు నెలకొల్పుకున్నది, ఇంతకుమించి వేరే భూభాగాన్ని చైనా ఆక్రమించుకున్న జాడ కన్పించదు."

నేడు ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ కారుల్ పేసిన ప్రశ్నకు సమాధానంగా ప్రధాన మంత్రి ఈ వక్తవ్యం చేశారు. అంతకుముందు మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, లడక్‌లోని నిస్సైనిక ప్రాంతంలో చైనావారు చాలా పౌరవాసాలను నెలకొల్పుకున్నా, అయితే నీఫాలోనికిగాని, లడక్‌లోనికిగాని సైన్యం తాలూకు బృందాలను మాత్రం చైనావంపలేదని వివరించారు.

సరిహద్దులఅతిక్రమణలు

శ్రీ పి. సి. బరూవా మరో 32 మంది కలిసి వేసిన ప్రశ్నకు సమాధానంగా ఉపరక్షణ మంత్రి శ్రీ డి. ఆర్. చవాన్ ఇట్లా తెలియజేశారు. 1963 ఏప్రిల్ 1 నుంచి ఇప్పటిదాకా చైనాసేలు 10 సార్లు భారత భూభాగాన్ని, సరిహద్దులను అతిక్రమించాయి. ఆకాశ సరిహద్దులను గూడా ఇట్లాగే 11 సార్లు అతిక్రమించబడినాయి. ఈ అన్నిసందర్భాలను గురించి పెకింగ్ అధికారులకు తెల్పబడింది. కొందరోజ్యాలకుగూడా ఈ విషయాన్ని గురించి తెలియజేశాము."

శ్రీమతి సావిత్రిదేవి: ఇప్పుడు ఈ నిస్సైనిక ప్రాంతంలో చైనా నెలకొల్పిన పౌర స్థావరాలు సైనిక స్థావరాలు అవునోకావో. అవి మనకైవుకు ఎంతదూరంలో వున్నాయో చెబుదారా?

శ్రీ నెహ్రూ: ఇప్పుడు ఆ పౌర స్థావరాలలోవున్న వారందర్నీ అయుధాలుగూడా వుండివుంచవచ్చు. అందులో ఎవరు సాలుటోల్లో, ఎవరు సైనికులో తేల్చిచెప్పడం కష్టం. వాటిని పౌరకేంద్రాలుగా అంటున్నారు. ఇక అవి మనకు ఎంతదూరంలో వున్నాయి అన్నది వుంది. బహుశా, 5-6 మైళ్ల దూరంలో వుండి వుంటాయి.

చైనా దురాక్రమణ వల్ల మనం చేసేదేమీ లేదు. ఇదంతా ఎలా తీరుతుందనే ప్రశ్నకు సమాధానంగా శ్రీ నెహ్రూ: ఇప్పుడు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టం. ఇదంతా ఎలా తీరుతుందనే విషయం ఎవరికీ తెలియదు. మొన్న 12½ కు శ్రీ నెహ్రూను కలిసికొన్నప్పుడు నా రాజీనామాను గురించి కాక, గోపాలరెడ్డి ఎక్కడున్నాడని అడిగినప్పుడే ఈ గౌరవం నాకు దక్కదని, గోపాలరెడ్డికే దక్కుతోందనీ అనుకున్నాను. అసలిని మంత్రి పదవులకోసం దెబ్బలాడే రోజులు. అలాంటప్పుడు నా రాజీనామాను ఎందు కామోదించరని దెబ్బలాడడం చూస్తే ఆశ్చర్యం వేస్తుంది.

"ఇప్పుడు కాంగ్రెస్ నూతనాధ్యాయాన్ని ప్రారంభించింది. ప్రపంచంలో అధికారంకోసం, అహంకారంకోసం యుద్ధాలు జరుగుతున్నాయి. యుద్ధాలు తగవని చెప్పిన నాయకుడు గాంధి. ఆయనను శ్రీ నెహ్రూ అనుసరించారు. 10 ఏళ్ల అధికారంలో ఉన్నవారు రాజీనామా ఇవ్వాలన్న నా పథకాన్ని ఆలోచిస్తే బాగుంటుందని భవుటికీ నా అభిప్రాయంగా ఉంది.

"ఏ పదవిలోనూ నేను 3 ఏళ్లు మించి లేను. గ్రీస్‌లాండ్‌లోనికి వెళ్లాలేనా బయటకు రావడం చాలా కష్టం. పదవిని వదలి పెట్టమని నోటీసు రాకుండానే నేనాలి. ఆ పదవిని అలా అంటీ అంటనట్లు కూర్చోవాలి.

మొన్న 23, 24 తేదీలలో న్యూఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ కార్యవర్గసమావేశంలో పాల్గొనడానికి వెళ్లుతున్న మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య, ప్రధాని నెహ్రూలు.

3 వ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి

గ్రామాల విషయమై వివరాలు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 25: తృతీయ ప్రణాళికాకాలానికి 5000కు మించిన జనాభాగల అన్ని పట్టణాలు, గ్రామాలకు, జనాభా 2000 నుంచి 5000 వరకు ఉన్న 50 శాతానికి విద్యుచ్ఛక్తి సౌకర్యాలు ఏర్పాటు కాగలవని ఆశిస్తున్నట్టు అధికార ప్రకటనలో వెల్లడియ్యింది.

ఈ ఏడాది మార్చి ఖరువరకు వివిధ రాష్ట్రాలకు చెందిన మొత్తం 32,500 పట్టణాలు, గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించారు వాటిలో 3,314 పట్టణాలు, గ్రామాలు జనాభా 5000 అంతకన్నా ఎక్కువ. మిగతా వాటిలో జనాభా 5000 కన్నా తక్కువ.

పాండిచేరి, గోవా-దమన్-డయ్యూ-డామన్‌లతో పాటు కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించి నంతవరకు ఇదే వ్యవధిలో జనాభా 5000 అంతకన్నా ఎక్కువ ఉన్న 36 పట్టణాలు గ్రామాలకు, జనాభా అంతకన్నా ఎక్కువ ఉన్న 1164 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పించారు.

క్షామనివారణకు రు 1½ కోట్లు

రాష్ట్రీ ఆర్థికమంత్రి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26: తరచు క్షామానికి గురిఅయ్యే ప్రాంతాలలో క్షామనివారణకు నాలుగవ ప్రణాళికలో కేంద్రప్రభుత్వం కోటిన్నర రూపాయలు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

ఈ విధంగా కేంద్రప్రభుత్వం చేసే రాష్ట్రప్రభుత్వం క్షామం వచ్చినప్పుడల్లా ఇచ్చే శిస్తు మినహాయింపు, బకాయిలు వసూళ్ళు నిలుపుదల, ఇత్యాదిపనుల చెయ్యనల ఏన అవసరం తగ్గుతుందని ఆర్థికమంత్రి అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణవ్యయం పూర్తిగా కేంద్రం భరించవలెనని, ఈ వ్యయం వల్ల ఇతరరాష్ట్రాలకు కొత్త రాష్ట్రప్రభుత్వం పెద్దుగా చెయ్యలేనిస్థితిలో వున్నదని ఆర్థికమంత్రి అన్నారు.

పోలీసుల తలలు లభ్యం

జగదల్‌పూర్ (మధ్యప్రదేశ్), ఆగస్టు 25: గత బుధవారంనాడు పోలీసులకు ఇచ్చంటికి సమీపంలోని బెజ్రీపదార్ గ్రామంలో ఇద్దరు పోలీసు రక్షకులు బుళ్ళ శవాల-తలలు లేని మొండెములు కనబడటంతో తీవ్రంగా గాలించి నేడు రెండు తలలను కనుగొన్నారు.

జగదల్‌పూర్‌కు 4 మైళ్ళదూరంలో ఉన్న ఇంద్రీవ గ్రామం సమీపంలో ఒక గుంటలో ఈ తలలు కనబడ్డాయని పోలీసులు తెల్పారు.

విద్యాసంస్థల మూసివేత; విద్యార్థుల అరెస్టులు

ప్రదర్శనలను నివారించేందుకు దక్షిణాదిరాష్ట్రాల ప్రభుత్వ చర్యలు

సైగాన్, ఆగస్టు 26: దక్షిణ వియత్నాంలోని విశ్వవిద్యాలయాలూ, పాఠశాలలూ అన్నీ మూసివేయబడినాయి తిరిగి తెలియబరిచేవరకూ వీటిని తెరువరాదని ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

బౌద్ధుల విషయంలో ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు పెద్దపెట్టున ప్రదర్శనాలు జరిపే సూచనలు కనబడగా వందలాది విద్యార్థులను, యువకులను అరెస్టుచేయటం కూడా జరిగింది.

నగర మధ్యభాగంలోగల మార్కెట్‌వద్ద విద్యార్థుల ప్రదర్శనను ఒకదాన్ని పోలీసులు చెదరగొట్టారు. ఆ సందర్భంలో ఒక యువతి కాళ్ళకు గుండు అయి మరణించింది.

రాజధానినగరాన్ని పెద్దదూరంగా మార్చివేశారు. అధ్యక్షుడు గో దిన్ దీమ్ నివాసానికి చుట్టూ పెద్ద దీ అయిన బందోబస్తు ఏర్పాటుచేశారు. ఇక్కడినుంచి ఇతర ప్రదేశాలకు టెలిఫోన్ సౌకర్యం తొలగించివేయబడింది.

విద్యార్థులకూ, పోలీసులకూ మొన్న జరిగిన సంఘర్షణల సందర్భంలో అక్కడ వుండి, ఫోటోలుతీసినందుకు అరెస్టుచేయబడిన విదేశ పత్రికాప్రతినిధుడు మగ్గురిని దరిమిలా విడిచిపెట్టారు. వీరు తాము ఫోటోలు తీసిన నెగటివ్‌ను బయటికితీసి, పరిశీలకుండా చేసి, పోలీసులకు ఇచ్చివేశారు.

ప్రభుత్వ ప్రకటన

సైనిక శాసనం అమలు జరిపినమీదట హ్యూ నగరంలో అరెస్టు చేయబడిన ఉపాధ్యాయులలో చాలామందిని విడిచిపెట్టినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇంకా కొద్దిమంది ఉపాధ్యాయులూ, విద్యార్థులే నిర్బంధంలో వున్నారట.

బౌద్ధులలో పెద్దలను చాలామందిని వగోడాలకు వెళ్ళనిస్తున్నట్లు కూడా ఈ ప్రకటనలో తెలిపారు. 'బౌద్ధ మతస్థుల తరఫున అధికారికంగా మాట్లాడిన ప్రతినిధులు' చాలమంది వున్నారనీ, వారితో 'సంతృప్తికరమైన పరిష్కారం' కుదుర్చుకోవేందుకు ప్రయత్నం జరుగుతుందనీ కూడా వివరించారు.

దక్షిణ వియత్నాంలో బౌద్ధ వర్గీయులు పెడుతున్న బాధలను గురించి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఈనెల 27 న చర్చించనున్నదని కార్యదర్శి రఘునాథ్‌సింగ్ ఢిల్లీలో ప్రకటించారు.

అణ్వస్త్ర పరీక్షలు:

మాస్కో ఒప్పందాన్ని అన్ని దేశాలు ఆమోదించాలి

ఉథాంట్ విజ్ఞప్తి: చైనాకు సమితిలో సభ్యత్వం ఉండాలి: సమితి ఆర్థిక స్థితిపై ఆందోళన

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 26: శాంతి-అభ్యుదయం సాధించడంలో ప్రపంచానికి నూతనమయిన ఆశను కల్పించిన అణ్వస్త్రపరీక్షల నిషేధపు టొప్పందంపై సంతకాలు చేయనలసిందిగా ప్రపంచంలోని అన్ని దేశాలకు సమితి కార్యదర్శి శ్రీ ఉ-థాంట్ నేడు విజ్ఞప్తి చేశారు.

అంతర్జాతీయంగా పరిస్థితి మెరుగయిందని గత ఏడాదిలో జరిగిన పరిణామాల మూలంగా సమితి బలపడిందని తెలిపారు.

వార్షిక నివేదికను వ్రాసిన ఉపోద్ఘాతంలో ఉథాంట్ ఇంకా ఇలా పేర్కొన్నారు:

"మన వాగ్దానమన్న పూర్తి విముక్తీకరణ సాధించడమే. అణ్వస్త్ర పరీక్షల నిషేధపుటొప్పందం ఆకస్మికమే అణుదాడి ప్రమాదరహిత ఒప్పందం ఈ సందర్భంలో గమనించదగిన ముఖ్య విశేషాలు. తగాదాలుగల రాజ్యాల మధ్య రాజీ కుదర్చడానికి సమితి మంచి సాధనంగా ఉపయోగపడుతున్నది. నిరుడు అక్టోబరులో క్యూబా వ్యవహారం, వర్తమాన అరియస్‌ను శాంతియుతంగా ఇండోనీషియాకు వప్పగించడం, ఇందుకు నిదర్శనాలు. నవెంబ్‌లోనూ ఉత్తరలోర్నియో-సారవాక్‌లలోను, ప్రస్తుత సమితి బృందాలు చిక్కుల నెదుర్కొంటున్నాయి. అయినా ఒక ప్రపంచసంస్థ అవసరత, ఉద్రిక్తతల తగ్గింపుకు దాని తోడ్పాటు ఎట్టిదో అందరూ గుర్తిస్తున్నారు."

"కాంగోలో 1963 లో పరిస్థితి బాగా మెరుగయింది. సమితి ఉదేశం చాలావరకు పాటించబడింది. సమితి సైన్యాన్ని అక్కడనుంచి ఇక త్వరలో ఉపసంహరించాల్సిన అవసరం వచ్చిందని నేను భావిస్తున్నాను."

"సమితి ఆర్థిక పరిస్థితి చాలా తీవ్రంగానే వుంటూ వున్నది. అనేకరాజ్యాలు తమవంతు కాంగో, వర్చమాసియా, ఖర్చును చెల్లించక పోవడం ఇందుకు కారణం. రష్యా, ఫ్రాన్సు దక్షిణాఫ్రికా, దేశాల కాంగో ఖర్చును చెల్లించ నిరాకరించాయి. జూన్ 30 నాటికి, వర్తమాసియాల ఖర్చు తాలూకు బకాయిలు 720 లక్షల డాలర్లు, 273 లక్షల డాలర్లు, వున్నాయి."

"దక్షిణాఫ్రికా పరిస్థితి ఇంకా ఆందోళన కలిగిస్తూనే వున్నది. జాతివివక్షల విధానాలను మానుకోమని మళ్లీ అర్థిస్తున్నాను, అఫ్రికా వలసల విషయంలో పోర్చుగల్ కూడా సహకార నిరాకరణ గావించింది. సమితి నిర్ణయాలను త్రోసిపుచ్చింది. దక్షిణరోడీషియా వ్యవహారాలలో సమితికి తనకుగాని కల్పించుకుల హక్కు లేదని బ్రిటన్ అన్నప్పటికీ వలసల ప్రత్యేకసంఘంతో సహకరించింది."

"చైనాకు సభ్యత్వం సమస్య: ఇటీవలి సంవత్సరాలలో వీలయినంతవరకు ఎక్కువ రాజ్యాలకు సభ్యత్వం కల్పించడంలో అభివృద్ధి సాధించబడింది. ఇది ఇలాగే సాగాలని, ప్రోత్సహించబడాలని నా విశ్వాసం. తీవ్రమయిన అపేక్షలు, గట్టినమ్మకాలు, అడుగవేసే సందర్భాలలోకూడ ఈ వైఖరే మనకు దోహదమివ్వాలి. భిన్న రాజకీయ, ఆర్థిక, సాంఘిక వ్యవస్థలుగల ప్రభుత్వాలు కలిగివున్నదేశాలకు సమితిలో స్థానం వుండలేకూడా నా విశ్వాసం."

సికింద్రాబాదు మాన్మాడ్ మార్గం

వర్షాలవల్ల గండ్లు: రైళ్ల రాకపోకల్లో మార్పులు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 26. సికింద్రాబాదు మన్మాడు రైలుమార్గంలో అధిక వర్షాలవల్ల నాందేడ్, ముద్‌ఖేడ్‌ల మధ్య మార్గానికి గండ్లు పడిన కారణంచేత, ఆ మార్గంలో రైళ్ల రాకపోకల విషయమై కొన్ని మార్పులు జరిగినట్లు కేంద్ర రైల్వే సికింద్రాబాద్ విభాగం వారు ఒక ప్రకటన చేశారు.

ఈ మార్పుల ప్రకారం కాచిగుడా-ముద్‌ఖేడ్ సెక్షన్‌లో ప్యాసెంజరుబళ్ళు కాచిగుడా-ముద్‌ఖేడ్‌ల మధ్యమాత్రమే నడుస్తాయి. గోదావరి లోయఎక్స్‌ప్రెస్ కాచిగుడా నిజామాబాద్‌ల మధ్య మాత్రమే నడుస్తుంది.

మన్మాడ్-నాందేడ్ సెక్షన్‌లో ప్యాసెంజర్లు ఆ రెండు స్టేషన్‌ల మధ్య నడుస్తాయి. మన్మాడ్-పూర్ణాల మధ్య ప్యాసెంజర్లు, ఎక్స్‌ప్రెస్‌లు నడుస్తాయి. కాచిగుడా ఖండ్వా ప్యాసెంజరు పూర్ణాలు ఖాండ్వాల మధ్య మాత్రమే నడుస్తుంది.

ఈ పరిస్థితి ఇట్లా 48 గంటలపాటు వుండవచ్చునని ఈ ప్రకటనలో వుంది.

జంటనగరాలలో బిచ్చగాళ్ల ఆధిక్యం

ప్రధాన కారణాలు: మేయరు వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 26 జంటనగరాలలో బిచ్చగాళ్ళ అధిక్యానికి రెండు ప్రధాన కారణాలు వున్నాయని, (1) ధర్మం చేసే ఉదారులు అధికంగా వుండటం (2) టిక్కట్టు లేకుండా రైళ్లలో అధిక సంఖ్యాకులు ప్రయాణాలు చేయగల్గడం-ఈ ప్రధాన కారణాలని మేయరు శ్రీమతి రాణీ కుముదినీదేవి విన్న సాయంత్రం ఒక రేడియో సంభాషణంలో వివరించారు.

జంట నగరాలలో బిక్షుకుల సమస్యను గూర్చి కాల్పొవేన్‌వారు దర్యాప్తు జరుపబోతున్నారని, బిచ్చగాళ్లకు ఆయా చేతిసంజ్ఞలలో శిక్షణ ఇస్తే, ఈ సమస్య కొంతవరకు పరిష్కారం కావచ్చునని ఆమె తెలియజేశారు.

బిక్షా వ్యాపార నిరోధకచట్టం అమలులో ప్రజలు ప్రభుత్వంతో సహకరించవలసిన ఆవశ్యకతపై గూడా ఆమె ఈ సందర్భంలో కొన్ని సూచనలు చేశారు.

చైనాకు నేపాల్ సమాధానం

భాట్మాండు, ఆగస్టు 25: అణ్వస్త్ర పరీక్షల నిషేధపు టొప్పందం, చైనా ఆశించిన లక్ష్యాన్నిసాధించడానికి తోడ్పడే పరిణామమే నన్న చర్యయేనని నేపాల్ చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్‌లైకు ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నది.

ఉభయుల లక్ష్యాలకు తెడాలేదని స్పష్టం చేసింది.

కాంగ్రెసు చరిత్రలో నవశకం ప్రారంభం

విజయవాడ సభలో శ్రీ సంజీవరెడ్డి అభిభాషణ: పురపాలక భవనాలకు ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, ఆగస్టు 26:

తమ చేతిలోని అధికారాన్ని స్వచ్ఛందంగా త్యాగంచేయడం ద్వారా నేడు దేశంలో కాంగ్రెస్‌వాదులు ఒక నూతనాధ్యాయాన్ని ప్రారంభించారనీ, అధికారంకోసం, మంత్రిపదవుల కోసం తెగవులు చెలరేగే సమయంలో తమకు పదవులు అక్కరలేదని తమ రాజీనామాలను ఆమోదించడంపై ఢిల్లీలో పోటాపోటీలు పడ్డారనీ నిన్న సాయంకాలం, ఇక్కడ పురపాలక సంఘ కార్యాలయ నూతనభవనానికి ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి అన్నారు.

విజయవాడకు కార్పరేషన్ ఏర్పాటు చేయడం సమంజసమేనని అంగీకరిస్తూ, ఇది ప్రజల, కౌన్సిలర్ల సహకారంపై ఆధారపడి ఉంటుందనీ, ఏ పట్టణంలోనూ లేని రీతిగా ఈ నగరంలో పన్నులు రు 56 లక్షలు బకాయి ఉండడం ఆశ్చర్యకరమనీ, ఈ సభకు అధ్యక్షత వహిస్తూ, పురపాలక వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అన్నారు.

పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. ఎ. ఖద్దూస్ స్వాగతం చెప్పి, శాసన మండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు, మంత్రులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు, శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగార్లకు సన్మానపత్రం సమర్పించారు. శ్రీయుతులు మాడపాటి అప్పారావు, వెంకట్రామయ్యలు తమకు జరిగిన పౌర సన్మానానికి కృతజ్ఞత తెలిపారు.

శ్రీ ఆలపాటి మాట్లాడుతూ, శ్రీ సంజీవ రెడ్డిని అదర్శప్రాయంగా పెట్టుకొని దేశాభివృద్ధికై కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడను కార్పరేషన్ చేయాలన్న కోర్కెను ప్రస్తావించి, ఆయన ఇలా అన్నారు: "ఇది సముచితమైన కోర్కెయే. కాని, కౌన్సిలర్ల పౌరుల సహకారంపై ఇది ఆధారపడి ఉంటుంది. కౌన్సిలర్లు ఏకగ్రీవంగా కావాలన్నప్పుడు ప్రభుత్వం తప్పక ఆలోచిస్తుంది. ఏ పట్టణంలోనూ లేని పరిస్థితులు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ రు. 56 లక్షలు పన్నులు బకాయి ఉంది. అన్ని పురపాలక సంఘాలలో కన్నా ఇక్కడ పన్ను తక్కువ. ఇక్కడ పన్ను రేటు 22%కాగా, విశాఖలో 37%. ఇలాటప్పుడు కూడా కోర్టులకు వెళ్ళి అవరోధాలు కలుగచేస్తే, మంచి నీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల వంటి పథకాలు ఎలా అమలు అవుతాయో ఆలోచించండి."

అనంతరం కమీషనరు శ్రీ బషీర్ అహమ్మద్ నివేదిక సమర్పిస్తూ, భవనానికి రు. 865 వేలు ఖర్చు అయిందనీ, ఈ భవనం ఉన్న స్థలం వైశాల్యం 2.3 ఎకరాలనీ అన్నారు. భవనం ప్రత్యేకంగా ఉన్న స్థల విస్తీర్ణం 19 వేల చదరపు గజాలు.

తరువాత శ్రీ సంజీవరెడ్డి భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ ఇలా అన్నారు. "ప్రారంభోత్సవాలు ముఖ్యంకాదు. ప్రజలను కలిసికొనడం ప్రధానం. అందుకే పునాదిరాళ్లు వేయడానికీ, ప్రారంభోత్సవాలు చేయడానికీ అంగీకరించడం. అయితే కార్యక్రమాలు పూర్తికాని వాటికి రాళ్లు వేయకూడదు."

కామరాజుపథకం: పూర్వాపరాలు

కామరాజు పథకాన్ని ప్రస్తావించి ముఖ్యమంత్రి ఇలా అన్నారు. "ప్రపంచంలో ఎక్కడా కని విని ఎరుగని విషయాలు ఢిల్లీలో జరిగాయి. ప్రజల మన్ననలుపొంది అధికారంలోనికి రావడం ప్రజాస్వామ్యంలో జరుగుతుంది. అధికారంలోనికి వచ్చాక దానిని వదలుకుంటానని ప్రపంచంలో ఏ పార్టీ అనలేదు. ఆత్మ విమర్శ చేసికొనడం కోసం కాంగ్రెస్ ఈ నిర్ణయం చేసింది. మూడు నెలల క్రిందట నేను, సుబ్రహ్మణ్యం, కామరాజు తిరుచినాపల్లి వెళ్లినప్పుడు ఈ పథకంపై ఆలోచన ప్రారంభమైంది. అంతకుముందు నేను కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉన్నప్పుడు 10 ఏళ్ల అధికారంలో ఉన్నవారు రాజీనామా ఇవ్వాలని సూచించారు. ఈ సూచనకు అంతా అభినందించారే కాని, అంగీకరించలేదు. కాని, ఆ సంభాషణే కొత్తశక్తి నిచ్చి, కామరాజు ప్రతిపాదించారు. ఎన్ని ఏళ్ళు అధికారంలో ఉన్నా, 10 అయినా, 3 అయినా ఎవరికి వారు రాజీనామా ఇవ్వడం ముఖ్యమని ఆయన చెప్పారు. శ్రీ నెహ్రూ ఇటీవల హైదరాబాదులో ఉన్నప్పుడు ఈ పథకంపై 2, 3 రోజులు చర్చలు జరిపారు. అప్పుడు దీనికి శ్రీ నెహ్రూ ఆశీర్వాదం లభించింది. అధికారం ద్వారా చేయరాని పనులు చేస్తున్నారని విమర్శిస్తున్నారు. అయితే కాంగ్రెస్‌లో లోపాలు కొన్ని ఉన్నాయి. లేవనికాదు. కాని అవసరంగా పడడం మంచిదికాదు. అధికారాన్ని అంటిపెట్టుకొనడం వనికి రాదని చెప్పడానికే ఈ సూచన.

సాహసమైన నిర్ణయం

అధికారంలో ఉన్నవారు పదవులు వదులు తారా అని మన దేశమేకాదు, ప్రపంచమే ఎదురు చూసింది. ఇది సాధ్యమా అని విస్తుపోతున్న సమయంలో ఆరుగురు కేంద్ర మంత్రులు, ఆరుగురు ముఖ్యమంత్రులు తప్పుకోవాలని శ్రీ నెహ్రూ నిశ్చయించారు. శ్రీ నెహ్రూ తమ వయసులో ఇలాంటి పని చేయగలరా అని అనుమానపడుతున్నప్పుడు ఆయన సాహసమైన నిర్ణయం చేశారు. అధికారం చేతికి వచ్చాక వదలక పోవడం మానవ సహజం. వివిధ దేశాలలోను నేడు నియంతలు బయలు దేరుతున్నారు. శాశ్వతంగా అధికారాన్ని చెలాయించాలని చూసే ఈ రోజులలో తమ చేతులలో అధికారాన్ని స్వచ్ఛందంగా వదులుకోవడం ఆశ్చర్యం. అయితే ఇది మనకు కొత్తకాదు. బుద్ధుడు, గాంధీ నేర్పిన సిద్ధాంతం ఇది. ఆ మహాత్ముల పాదధూళి శక్తి ఇంకా కొంత దేశంలో ఉంది. జరగదనుకున్నది, సాధ్యం కాదనుకున్నది పలుమార్లు మన దేశంలో జరుగుతున్నాయి.

ఆంధ్రకు గౌరవందక్కింది

"కామరాజు పథకం అమలులో ఆంధ్రకు వాటా దక్కుతుందో, లేదో అని అనుమానంగా ఉంది నాకు. 18 నెలలు కాగానే తప్పుకుంటావా అని కొందరు మిత్రులు అడిగారు. మిత్రుడు గోపాలరెడ్డికి ఈ గౌరవం దక్కించడంగ ఆంధ్రకు గౌరవించడమే. శ్రీ గోపాలరెడ్డి ఈనాటి కాంగ్రెస్‌వాదికాదు. చాలా పాతవాడు. అనేక పౌదాలలో మంత్రిగా పని చేశాడు. ఈ గౌరవం ఆంధ్ర ప్రజానీకానికి దక్కింది. ఇందుకు గోపాలరెడ్డినీ అభినందించడానికి ఆయన నిండుకేవాల్లాను. ఇప్పుడాయన ఏకగ్రీవంగానే ఉన్నాడు. ఇలాంటి మహత్తర గౌరవం దక్కుతుందని ఆయనకు తెలియనే తెలియదు. మొన్న 12½ కు శ్రీ నెహ్రూను కలిసికొన్నప్పుడు నా రాజీనామాను గురించి కాక, గోపాలరెడ్డి ఎక్కడున్నాడని అడిగినప్పుడే ఈ గౌరవం నాకు దక్కదని, గోపాలరెడ్డికే దక్కుతోందనీ అనుకున్నాను. అసలిని మంత్రి పదవులకోసం దెబ్బలాడే రోజులు. అలాంటప్పుడు నా రాజీనామాను ఎందు కామోదించరని దెబ్బలాడడం చూస్తే ఆశ్చర్యం వేస్తుంది.

"ఇప్పుడు కాంగ్రెస్ నూతనాధ్యాయాన్ని ప్రారంభించింది. ప్రపంచంలో అధికారంకోసం, అహంకారంకోసం యుద్ధాలు జరుగుతున్నాయి. యుద్ధాలు తగవని చెప్పిన నాయకుడు గాంధి. ఆయనను శ్రీ నెహ్రూ అనుసరించారు. 10 ఏళ్ల అధికారంలో ఉన్నవారు రాజీనామా ఇవ్వాలన్న నా పథకాన్ని ఆలోచిస్తే బాగుంటుందని భవుటికీ నా అభిప్రాయంగా ఉంది.

"ఏ పదవిలోనూ నేను 3 ఏళ్లు మించి లేను. గ్రీస్‌లాండ్‌లోనికి వెళ్లాలేనా బయటకు రావడం చాలా కష్టం. పదవిని వదలి పెట్టమని నోటీసు రాకుండానే నేనాలి. ఆ పదవిని అలా అంటీ అంటనట్లు కూర్చోవాలి.

హిందీ వ్యాప్తికి కేంద్రం పథకం

శిక్షణ శిక్షణాశాల స్థాపనకు రాష్ట్రాలకు పూర్తి సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 26

హిందీ వాడుక భాషకాని ప్రాంతాలలో హిందీ ఉపాధ్యాయులను తయారుచేసే నిమిత్తం ట్రెయినింగ్ కాలేజీలు నెలకొల్పేందుకయ్యే ఖర్చు యావత్తూ తామే భరించగలమని కేంద్ర విద్యాశాఖ విశేదపరచినట్లు తెలుస్తున్నది.

అన్ని పాఠశాలలోను హిందీ తరగతులు ప్రవేశపెట్టడానికి తగినంత మంది హిందీ ఉపాధ్యాయులు లేరని పై ప్రాంతాల ప్రభుత్వాలు ఫిర్యాదు చేసినందువల్ల కేంద్ర విద్యాశాఖ సహాయానికి దిగి ది.

దక్షిణ భారతహిందీ ప్రచారసభను జాతీయ ప్రాముఖ్యం కల సంస్థగా పరిగణించేందుకు పార్లమెంటుకు ఒకతీర్మా అంద జేయబడింది.

హిందీ మాతృభాషకు రాష్ట్రాలలో హిందీ ఉపాధ్యాయుల జీతాలను కేంద్రమే పూర్తిగా భరిస్తున్నదని స్కూలు, కాలేజీలకు హిందీ పుస్తకాలను ఉచితంగా యివ్వబోతున్నట్లు ఇటీవల ప్రకటించింది. రైబ్రరీలకు కూడా ఇట్టి వసతి హామీ యిచ్చింది. స్కాలర్‌షిప్పులు, ఇతర విరాళాలు కూడా ఏర్పాటు చేసింది.

క్రీడారంగం

భారత్ హాకీజట్టు ఎన్నిక: చరణ్‌జిత్ నాయకత్వం

శిక్షకుడుగా ధ్యాన్‌చంద్ లాయిన్స్ వెళ్లే ఏర్పాటు

జలంధర్, ఆగస్టు 25: లాయన్స్‌లో (ఫ్రాన్సు) జరుగనున్న అంతర్జాతీయ హాకీ టోర్నమెంట్‌కు 18 మంది ఆటగాళ్ళు కల భారతజట్టుకు ఎన్నుకున్నారు. పంజాబ్ మేటి ఆటగాడు చరణ్‌జిత్ సింగ్ సెంటైనుగాను, సర్వీసెస్ ప్రతినిధి ఎస్. లక్ష్మణ్, బెంగాల్ ఆటగాడు గురుబక్స్ సింగ్ వైస్ కేప్టెనులుగాను నిర్ణయమైనారు.

నేడిక్కడ భారత హాకీసమాఖ్య వార్షిక సర్వసభ్యప్రతినిధిసభ శ్రీ అశ్వినీకుమార్ అధ్యక్షతన జరిగినప్పుడు భారతజట్టు వివరాన్ని అధికారరీత్యా ప్రకటించారు.

భారతజట్టులో ఇంకా క్రిందిఆటగాళ్ళు కలరు.

నటరాజన్ (మద్రాసు), ఆర్. విక్రిస్ట్, ధరంసింగ్, దేశ్‌ముఖ్, మొహిందర్‌లాల్, జస్వంత్, బల్బీర్‌సింగ్ (జూనియర్), పీటర్, హర్జీందర్‌సింగ్, ఉధ్దమ్‌సింగ్, జంధూ పాటిల్, దర్శన్‌సింగ్, ఆలీసయీద్.

క్రిందనలగురూ స్టాండ్‌బైలుగా నిర్ణయమైనారు.

అలెగ్జాండర్, కుగలీకుమార్, గురుబక్స్ సింగ్, గయక్వాడ్.

ధ్యాన్‌చంద్ శిక్షకుడు

ఈజట్టు వెంట హోవిజార్డ్ ధ్యాన్‌చంద్ శిక్షకుడుగాను, ఇందర్‌మోహన్ మహజన్ మేనేజర్‌గాను వెడలారు.

ఢిల్లీలో జాతీయ పోటీలు

ఈసారి జాతీయ హాకీ చాంపియన్‌షిప్ పోటీలను వచ్చేమార్చి మాసారంభంలో ఢిల్లీలో నిర్వహించేందుకు భారత హాకీ సమాఖ్య నిర్ణయించింది.

13 వ అఖిలభారత స్త్రీల హాకీ చాంపియన్‌షిప్ పోటీలు అక్టోబర్ 27 వ తేదీ నుంచి జబల్‌పూర్‌లో జరపబడగలవని నేడు ఢిల్లీలో ప్రకటించబడింది.

దాదాపు 18 టీములు ఈ పోటీలో పాల్గొంటవి.

పంజాబ్‌పై భారత హాకీజట్టు గెలుపు

జలంధర్, ఆగస్టు 25: లాయన్స్ వెళ్లనున్న భారత హాకీజట్టు నేడిక్కడ జరిగిన ఎగ్జిబిషన్ హాకీ మ్యాచ్‌లో పంజాబ్‌ను ఎదుర్కొని 3-1 గోలుతో ఓడించింది.

పోటీ ప్రారంభమైన ఐదునిమిషాలలోనే పంజాబ్ గోల్ కొట్టింది. షార్ట్‌కార్నర్ ద్వారా లెఫ్ట్‌బ్యాక్ ప్యారాసింగ్ ఆ గోలు సాధించారు. అంతటిలో భారతజట్టు విజృంభించింది కాని ఆరు కార్నర్‌లు వచ్చిన గోలు చెయ్యలేక పోయింది. విరామసమయానికి ఐదు నిమిషాల ముందు ఆన్‌స్పైడ్‌లెఫ్ట్ ఉధ్దమ్‌సింగ్ గోలు చేసి (1-1) సమమైనారు. విరామానంతరం వేగం పెంచి సెంటర్‌ఫార్వర్డ్ హర్జీందర్ సింగ్‌ద్వారా మరి రెండు గోలులు (3-1) సాధించారు.

17 అడుగుల ప్రమాణ సాధన పోల్ వాల్‌లో పెనెల్ ప్రతిభ

మిసూమీ, ఆగస్టు 26: శనివారంనుంచి ఇక్కడ జాన్‌పెనెల్ ఊతసహాయంతో 17 అడుగుల ముప్పావు అంగుళం ఎత్తుదూకి పోల్ వాల్ట్‌లో మొత్తం ప్రపంచానికి కొత్త ప్రమాణం స్థాపించారు.

17 అడుగుల అవరోధాని అధిరోహించిన మొట్టమొదటి ఎథ్లెట్ ఈయనే.

మద్రాసు ఫుట్‌బాల్

మద్రాసు, ఆగస్టు 26: నేడిక్కడ ఎస్.ఆయు.సి సిల్వర్‌జూబిలీ ఫుట్‌బాల్ టోర్నమెంటులో విమ్కో స్పోర్ట్స్ క్లబ్ పుదుచ్చేరి ఎలెవన్‌ను 2-0 గోలులతోను, స్టేట్ బ్యాంకీ, మినర్వాక్లబ్‌ను 4-2 గోలులతోను ఓడించినవి.

ఒలింపిక్స్‌కు కనీస ప్రమాణాలు

ఆసియా పోటీల ప్రథమస్థానం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 26: వచ్చేయేడు టోకియోలో జరుగబోవు ప్రపంచం ఒలింపిక్ పోటీలలో ఒలింపిక్ పోటీలలో భారత ఎథ్లెట్‌లు పాల్గొనడానికి కనీస ప్రమాణం 1962 లో జకార్తాలో జరిగిన ఆసియా క్రీడోత్సవంలో ప్రథమస్థాన ప్రమాణంతో నైనా సరిపోవాలని లేదా పాటియాలాలోని జాతీయ క్రీడానంస్థ ప్రధాన శిక్షకుడు జె. కోవాక్స్ సిఫారసు చేసిన ప్రమాణంపై దానికంటె మెరుగయితే దానితో కనీసం సమమైనా వుండాలని భారత ఒలింపిక్ సంఘం నిర్ణయించింది.

లోగడ, రోమ్: ఒలింపిక్స్‌లో ఐదుస్థాన ప్రమాణాన్ని కనీసస్థాయిగా ఒలింపిక్‌సంఘం నిర్ణయించింది. అది మరీ పెద్దు అని శిక్షకులు చెప్పగా కొత్తగా పై నిర్ణయం చేసింది.

కొత్త నిర్ణయం ప్రకారం పురుషుల పోటీలకు కనీసప్రమాణాలివి:

వరుగు: 100 మీ: 100.4 సెకండులు; 200 మీ: 21.3 సె; 400 మీ: 46.9 సె; 800 మీ: 2 నిమిషం 49.6 సె; 1500 మీ మూడు నిమిషాల 46.6 సె; 5000 మీ 14 ని 120 సె; 10 వేల మీ: 29 ని 50.0 సె.

మధ్య: రెండు గంటలు 34 నిమిషాల 54.2 సె.

4×100 మీ: రిలే — 41.2 సె; 4×400 మీ. రిలే. మూడు నిమిషాల 10 సె.

హర్డిల్స్—110 మీ: 14.3 సె; 400 మీ: 52.2 సె.

3,000 మీ స్టీపుల్‌చేజ్: ఎనిమిది నిమిషాల 55 సె.

హ్యై జంప్—2.08 మీటర్లు; పోల్‌వాల్ట్: 4.40 మీటర్లు; లాంగ్‌జంప్ — 7.41 మీటర్లు; హాప్, స్టెప్, జంప్—15.57 మి.

షాట్‌పుట్: 16.80 మీటర్లు.

డిస్కస్‌లో 52.0 మీటర్లు.

హామర్‌లో 63.88 మీటర్లు.

జావెలిన్‌లో 74.56 మీటర్లు.

డెకథ్లన్: 6,739 పాయింట్లు.

రాజమండ్రిలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

సత్యనారాయణ మూర్తికి "గౌతమి శ్రీ" బిరుదు

రాజమండ్రి, ఆగస్టు 20: 16 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో శ్రీ గౌతమి వ్యాయామ కళాశాల - రాజమండ్రి వారి ఆధ్వర్యాన వెయిట్ లిఫ్టింగ్ పోటీలు శాసనసభ్యులు శ్రీ పోతులి వీరబ్రహ్మయ్య చేతనాధిష్ఠానం ఆనంతరము ప్రారంభించబడినవి.

వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో వివిధ తరగతులకు చెందిన 20 మంది జవ్యర్థులు పాల్గొన్నారు. తరగతులవారీగా యీ క్రింది వారికి బహుమతులు లభించినవి. (ప్రెస్, స్నాచ్, క్లీన్ అండ్ జర్క్, మొత్తము పౌనులలో తెలుపబడినవి.)

వ్యూయి వెయిట్ తరగతి: 1. ఎస్. వీరభద్రరావు – (ద్రాక్షారామం 140 పౌ. 150 పౌ. 200 పౌ. (490) 2. ఎ. వీరరాజు – శ్రీ గౌ. వ్యాయామ కళాశాల రాజమండ్రి 140 110 180 (430) 3. టి. ధర్మారావు – కాకినాడ బాంటమ్ వెయిట్ 70 90 120 (280.)

1. కె. వెంకటాచలం – పామర్రుకోట 165 140 210 (515) 2. ఎస్. మూర్తారావు – పామర్రుకోట 150 145 185 (480) 3. బి. గోపాలకృష్ణ – పామర్రుకోట 130 135 190 (455)

ఫెదర్ వెయిట్: 1. జె. రత్నాజీరావు – కాకినాడ 185 160 225 (570) 2. ఎ. రుద్రరావు – పామర్రుకోట 150 130 180 (460) 3. జె. ఎస్. ఎల్. నరసింహారావు శ్రీ గౌతమి వ్యాయామ కళాశాల – రాజమండ్రి 150 130 170 (450)

లైట్ వెయిట్: 1. కె. నరసింహారావు (విశేష లెదర్ వర్కర్సు, రాజమండ్రి పురపాలక సమితి) 160 165 220 (545) 2. ఎస్. అప్పారావు – పామర్రుకోట 165 130 190 (485) 3. ఎం. రామకృష్ణ – కాకినాడ 120 110 150 (380)

మిడిల్ వెయిట్: 1. జి. అప్పారావు – కాకినాడ 170 170 215 (555) 2. ఎ. ముక్తేశ్వరరావు – ద్రాక్షారామం 150 150 200 (500) 3. ఎ. అబ్బులు – పెదపాడు 140 120 165 (425)

లైట్‌హెవీ 1. ఎం. సత్యనారాయణ – (ద్రాక్షారామ 210 165 230 (605)

2. జె. వెంకటేశ్వరరావు – కాకినాడ 190 165 200 (555) 3. ఎస్. హెచ్. పి. రాజు పామర్రుకోట 130 145 180 (455)

మిడిల్ హెవీ: ఎస్. వి. నాయుడమ్ – కాకినాడ 170 180 215 (565)

"గౌతమ శ్రీ"

ఆనంతరం శరీర సౌష్ఠవంలో 'గౌతమశ్రీ' బిరుదుకు జరిగిన పోటీలలో ఎత్తు ననుసరించి తరగతుల వారీగా యీ క్రిందివారు బహుమతులు పొందిరి.

పోటీదారులు: 1. వై. అప్పలరాజు – కాకినాడ ప్రథమ బహుమతి, 2. ఎస్. సూర్యారావు – పామర్రుకోట ద్వితీయ బహుమతి, 3. ఎస్. లక్ష్మణరావు – పామర్రుకోటి తృతీయ బహుమతి.

మామూలు ఎత్తువారు: 1. ఎస్. సత్యనారాయణమూర్తి – కాకినాడ ప్రథమ బహుమతి 2. టి. బ్రహ్మం కాకినాడ ద్వితీయ బహుమతి 3. ఆర్. వి. సూర్యారావు కాకినాడ తృతీయ బహుమతి.

పొడగరులు: 1. పి. రామం కాకినాడ ప్రథమ బహుమతి, 2. ఎస్. అప్పారావు పామర్రుకోట ద్వితీయబహుమతి, 3. ఎస్. బాబురావు కాకినాడ తృతీయబహుమతి.

'గౌతమశ్రీ' బిరుదుకై పై మూడు తరగతులలోని ప్రథమబహుమతిపొందినవారికి పోటీ రుగా శ్రీ ఎస్. సత్యనారాయణమూర్తి (కాకినాడ) 1963 నకు గెలుపొందారు.

పాయంత్రం కళాశాల అధ్యక్షులు శ్రీ తేతలి లక్ష్మీనారాయణరెడ్డి (పబ్లిక్ ప్రాసిక్యూటర్ అధ్యక్షతన జరిగిన సభలో మునిసిపల్ కమిషనర్ శ్రీ శాకూర్‌లాల్‌చే బహుమతి ప్రదానం జరుపబడింది.

శ్రీ టి. బి. ఆర్. నాగేంద్రగుప్త వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

పెద్దాపురం శ్రీ ముప్పన వీరరాజు సెకండరీ గ్రేడ్ ట్రెయినింగ్ స్కూలు జూనియర్ విద్యార్థి ఉపాధ్యాయులకు స్వాగతమిచ్చిన సభకు శ్రీ మహ్మద్ యూసుఫ్ హుస్సేన్ (ఆర్. డి. ఓ) అధ్యక్షత వహించారు. వేదికపై వున్నవారు ఎడమనుంచి కుడికి శ్రీయుతులు శ్రీ రాం వెంకట సూర్యప్రకాశరావు (అధ్యక్షులు) ముప్పన విశ్వనాథం (కరస్పాండెంట్) యస్. వెంకయ్యపంతులు, జి. నాగేశ్వరరావు (హెడ్‌మాస్టర్).

రాష్ట్రవార్తలు

స్వామి-వివేకానంద శతజయంత్యుత్సవాలు

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, ఆగస్టు 25: కావలిలో విశ్వోదయ కళాశాల అధ్వర్యమున శ్రీ వివేకానంద శతజయంత్యుత్సవాలకు నిన్న ప్రారంభోత్సవం చేస్తూ జిల్లాకలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ స్వామీ వివేకానందకు జోహారు అర్పించారు.

ఆయన ఇంకా యిలా అన్నారు: పాశ్చాత్యులకు ప్రాచ్యఖండము యొక్క సందేశాన్నిచ్చి, భారత గౌరవ ప్రతిష్ఠలను ఇనుమడింపచేసినవారు స్వామి వివేకానందం ఆయన జీవితము అనేక కార్యములతో నిండినట్టిది: ఆయన ప్రథ అంతటా అంధకారాన్ని పోగొట్టి, ఆధ్యాత్మిక తేజస్సును వ్యాపింపజేసి నిలిచింది." శ్రీ సేన్ గుప్తా మాట్లాడుతూ, విద్య, సాంస్కృతిక పథకాలను విజయవంతంగా అమలు జరుపుతున్నందుకు 'విశ్వోదయ' వారిని అభినందించారు. ఎవరి జీవిత సందేశము దేశచరిత్రలో ఒక మైలురాయి అయిందో అట్టి స్వామిజీ శత జయంత్యుత్సవాలను విశ్వోదయవారు జరుపడం ఎంతేని తగినప్పుడన్నారు వివేకానందుని అడుగుజాడల ననుసరించి తమ జీవితాల ధన్యమొనర్చుకోవలసిందిగా సదస్సుల నుద్బోధించారు.

అంతకుముందు కావలి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. ఆర్. వి. భుజంగరాయశర్మ సదస్యులకు స్వాగతం చెప్పారు. శ్రీమతి యామిని కృష్ణమూర్తి నిన్నరాత్రి నృత్య ప్రదర్శన లిచ్చారు. కళాశాల అధ్యాపక శ్రీ కె. ఎస్. రావు వందన సమర్పణ చేశారు.

కావలిలో కుట్టుపని శిక్షణ కేంద్రం ప్రారంభం

నెల్లూరు, ఆగస్టు 25: కావలి పంచాయతీ సమితి కార్యాలయంలో కుట్టుపని శిక్షణ కేంద్రానికి నెల్లూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ నిన్న ప్రారంభోత్సవం చేశారు. సుమారు రు.50 వేలు విలువచేసే 20 కుట్టుమిషన్‌లను ప్రదానం చేశారు.

అంతకుముందు సమితి అధ్యక్షుడు శ్రీ వై. అయ్యప్పరెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి (శ్రీ ఎ. సి. సుబ్బారావు అతిథులకు స్వాగతం చెప్పారు.

నెల్లూరు మున్సిపల్ శానిటరీ మేస్త్రీల సంఘం

నెల్లూరు, ఆగస్టు 20: పైనఘం నూతన కార్యవర్గానికి క్రిందివారు ఎన్నికయినారు: శ్రీయుతులు పేకేకాలేషసాహెబ్ (అధ్యక్షుడు), మహమ్మద్ ఖాదర్‌అలిసాహెబ్ (ఉపాధ్యక్షుడు), టి. ఎస్. కుమార్‌రాజా (కార్యదర్శి), టి. వెంకటచలం (స. కా.), ఎస్. వెంకయ్యనాయుడు (కోశాధికారి): శ్రీయుతులు పెంచలయ్య, కె. కళ్యాణసుందరం, డి. రమణయ్య, సి. హెచ్. పెంచలయ్య, ఎం. ఆదినారాయణరెడ్డిగార్లు వర్కింగ్‌కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడినారు. (స్వ. వి.)

రాయచోటిలో సిండికేట్ బ్యాంకు ప్రారంభం

కడప, ఆగస్టు 20: రాయచోటి పట్టణంలో కెనరా ఇండస్ట్రియల్ బ్యాంకింగ్ సిండికేట్ బ్రాంచి కార్యాలయానికి ఎటివేడా॥ తిప్పారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగినసభకు శ్రీ కె. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. సిండికేట్ బ్యాంకు డివిజనల్ మేనేజరు శ్రీ జి. ఎస్ నాగర్కార్ సదస్సులకు స్వాగతం చెబుతూ, ఈ బ్రాంచి కార్యాలయము ఆవసరమైన బుణాలనిచ్చి రైతులకు సహాయపడుతుందన్నారు. కడప బ్రాంచి మేనేజరు శ్రీ బి. కేశవమూర్తి వందనసమర్పణ చేశారు.

భద్రాచలం డివిజన్ స్వర్ణకారుల సంఘం

భద్రాచలం, ఆగస్టు 24: భద్రాచలం డివిజన్‌లోని స్వర్ణకారులు ఆటేలశ్రీ గణపతి స్థపతి అధ్యక్షతన సమావేశమై తమ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. క్రిందివారితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శ్రీయుతులు వి. విశ్వనాథమ్ (అధ్యక్షుడు), వీరరాజు (ఉపాధ్యక్షుడు), బి. అప్పారావు (కార్యదర్శి), ఎం. సూర్యనారాయణ (కోశాధికారి), 9 మంది సభ్యులు. కుటీర పరిశ్రమకు గ్రాంటులు యివ్వవలసిందిగాను తమ పిల్లలకు ఉచిత విద్యా సౌకర్యాన్ని కల్పించవలసిందిగాను, తమకు బంజరు భూములను కేటాయించవలసిందిగాను, విగ్రహ శిల్పి విద్యార్థులకు స్టైపండు ఇచ్చే పద్ధతిని ప్రవేపెట్టవలసిందిగాను, శిల్ప విద్యకు సంబంధించిన ఇష్టకాలను విద్యార్థులకు సప్లయ్ చేయవలసిందిగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఈ సంఘంవారు విజ్ఞప్తిచేశారు.

ఖమ్మంజిల్లా గిరిజన సలహా సంఘం

భద్రాచలం, ఆగస్టు 24: ఖమ్మంజిల్లా గిరిజన సలహాసంఘం క్రిందివారితో ఏర్పాటు చేయబడినది: కలెక్టరు శ్రీ ఎం.ఎ. సయీద్ (అధ్యక్షుడు); గిరిజన సంక్షేమశాఖ (భద్రాచలం) డిప్యూటీ డైరెక్టరు కార్యదర్శి. సభ్యులు శ్రీ కె. వి. రామారావు, శ్రీ జె. వెంగళరావు (ఎం, ఎల్. ఎ.), శ్రీ శీలం సిద్ధారెడ్డి (ఎం. ఎల్. ఎ.) కోటపాన్నయ్య (ఎం. ఎ.), శ్రీ వి. ఎ. శాస్త్రి, శ్రీమతి పి. వాణి రమణారావు: జిల్లా అధికారులంతా ఈ సంఘంలో ఎక్స్ ఆఫీషియో సభ్యులు. (స్వ. వి.)

భారత్ సేవకసమాజ వార్షికోత్సవము

అనంతపురం, ఆగస్టు 21: భారత్ సేవక సమాజ వార్షికోత్సవము గత 12 వ తేదీన ఇక్కడ జరుపబడినది. ఉత్సవము జాతీయ పతాకారోహణ ప్రభాత్ ఫేరీతో ప్రారంభమైనది. సెంట్రల్‌బ్యాంకు జాబిలీ హాలులో శ్రీ హనుమంతప్ప అధ్యక్షతన సర్వసభ్య సమావేశము జరిగినది. ( ) తులు కల్యాణ సుబ్బారావు, యాగంటి. పీబయ్య, శ్రీపతిగారు, సంస్థ ఆశయములను గూర్చి ఉపన్యసించారు. యువక విభాగాధ్యక్షుడు శ్రీ సీతూమాధవన్ కూడా ప్రసంగించారు. సాయంత్రం పాతూరి పార్కువద్ద జరిగిన సభలో శ్రీ కల్యాణ సుబ్బారావు మాట్లాడుతూ, ప్రజాహిత సంస్థల కార్యక్రమంలో అందరూ సహకరించాలని కోరారు. (స్వ. వి.)

4 వ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

ఒంగోలు, ఆగస్టు 21: ఒంగోలు తాలూకా 4 వ తరగతి ప్రభుత్వోద్యోగులసంఘం కార్యవర్గానికి క్రిందివారు ఎన్నికయినారు. శ్రీయుతులు వక్కా బలరామయ్య (అధ్యక్షుడు) సిహెచ్. వెంకటేశ్వర్లు (ఉపాధ్యక్షుడు). ఆర్. హనుమంతరావు (కార్యదర్శి). ఎస్. జాన్‌రయ్య. టి. సుబ్బారావు. కె. కోటేశ్వరరావు (స. కార్యదర్శులు), డి. పుల్లయ్య (కోశాధికారి). ఇ. సుబ్బారావు (స. కోశాధికారి).

మదరాసు వార్తలు

షినాయ్‌నగర్‌లో బస్‌స్టాండు: మౌంట్‌బేటన్ రోడ్డు పేరు మార్పు

మదరాసు, ఆగస్టు 25. షినాయ్‌నగర్‌లో బస్‌స్టాండు నిర్మాణానికిగాను ప్రభుత్వ రవాణాశాఖకు స్థలాన్ని విక్రయించటానికి సంబంధించిన ప్రతిపాదనను సిటీ కౌన్సిల్ సాయంత్రం ఆమోదించింది. మేయర్ శ్రీ కుచేలర్ యీ సమావేశానికి అధ్యక్షతవహించారు.

మైలాపూర్ లజ్ సమీపంలోని ఒక వీధికి వీ. కృష్ణస్వామి అయ్యర్ అవెన్యూ అని, యింకోదానికి సుబ్బరాయ అయ్యర్ అవెన్యూ అని వ్యవహరించాలని కౌన్సిల్ నామకరణం గావించింది. ఇంకా ఒక్కటి మద్రాసులో అడిగర్‌నగర్‌గాను మౌంట్‌బేటన్‌రోడ్డును తిరువికా హైరోడ్డుగాను పిలవాలని గూడా యీ సమావేశం నిర్ణయించింది.

'మైనింగ్‌కోర్సు' రద్దు: విద్యార్థులకు వేరు సదుపాయం

మదరాస్ అగస్టు 25: మదరాస్ సెంట్రల్ పాలీటెక్నిక్‌లోని మైనింగ్ ఇంజనీరింగ్ డిప్లొమాకోర్సును యీ సంవత్సరం రద్దు చేయటాన్నిబట్టి అందులోని విద్యార్థులకు యిబ్బందిలేకుండా వారికి ఎల్. సి. ఇ; ఎల్. ఇ. ఇ. ఎల్. ఎం ఇలాంటి యితర ప్రతిపాదిత ఇంజనీరింగ్ తరగతులలో ప్రవేశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

శాసనసభలో విద్యా పంతులకు ఎక్కువ స్థానాలు: రాజాజీ సూచన

మదరాస్, ఆగస్టు 25: ఉన్నత విద్య, కేవలం ఒక యోగ్యతగాని, స్వకీయ సౌకర్యగాని కాదనీ, అర్హితమైన ఒక సాంఘిక కర్తవ్యాన్ని బాధ్యతను ఆమోదించినట్టు దానికి ఆర్హమనీ ప్రధాన చక్రవర్తి రాజగోపాలాచారి, నిన్నసాయంత్రం, పచ్చయ్యప్పా కాశాలవద్ద హిస్టరీ ఆసోసియేషన్‌కు ప్రారంభోత్సవం జరుపుతూ స్పష్టం చేశారు.

స్వరూపం ఏమైనప్పటికీ, సమస్త ప్రభుత్వాల ఆశయము 'మంచి'గా ఉండటమేనని సుశిక్షితులు, విద్యావంతులు అయిన వారు పదవుల్లో ఉంటే తప్ప ఉత్తమ ప్రభుత్వం సాధించుటం సాధ్యం కాదనీ ఆయన అన్నారు దేశంలోని సమస్త శాసనసభల్లో పెద్ద భద్రుడు సంఖ్యా స్వల్పంగా ఉందన్నారు. కళాశాల విశ్వవిద్యాలయ విద్య అభ్యసించినజాతివారే నడిపించాలనే భావం ప్రజల్లో కలగాలని రాజాజీ చెప్పారు.

గోద్రెజ్ సబ్బుల ప్రదర్శనం పోటీ

గెలుపొందినవారికి బహుమతి ప్రదానం

మద్రాసు, ఆగస్టు 26: గోద్రెజ్ సోప్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీవారు నగరంలో నిర్వహించిన సబ్బుల ప్రదర్శన పోటీలో గెలుపొందిన వర్తకులకు నిన్న సాయంత్రము శ్రీమతి పద్మినీ రామచంద్రన్ బహుమతులు, ప్రశంసాపత్రాలు బహూకరించారు.

న్యూ వుడ్‌లాండ్స్ హోటల్‌లో ఈ సందర్భంలో ఏర్పాటైన సభకు శ్రీయుత రామచంద్రన్ అధ్యక్షత వహించారు. సుమారు 200 మంది వర్తకులు, తడిలర ప్రముఖులు హాజరయ్యారు.

కంపెనీ టాయిలెట్ విభాగం మేనేజర్ శ్రీ కె. ఆర్. పాఠక్ శ్రీమతి రామచంద్రన్‌కు, సభికులకు సాగతంచెబుతూ, తమ కంపెనీఇరవైఆంటి పోటీలను దేశంలో 40 నగరాలలో నిర్వహించదనీ, 3000 మందికి పైగా వర్తకులు వీటిలో పాల్గొన్నారనీ తెల్పారు మద్రాస్‌నగరాన్ని మూడు మండలాలుగా విభజించి పోటీ నిర్వహించామనీ, 111 మంది వర్తకులు ఇదులో పాల్గొన్నారనీ చెప్పారు. పోటీలో పాల్గొన్నవారికీ, బహుమతులు పొందినవారికీ, బహుమతి నిర్ణేతలుగా వ్యవహరించిన వారికీ, బహుమతి ప్రదానానికి అంగీకరించిన శ్రీమతి రామచంద్రన్‌కు కంపెనీ తరఫున కృతజ్ఞత తెల్పారు.

శ్రీమతి రామచంద్రన్ గోద్రెజ్ కంపెనీ నడుకుల ప్రశస్త్యాన్ని వివరించి, పోటీలో గెలుపొందినవారిని అభినందించారు.

పోటీలో పదుగురు వర్తకులు బహుమతులు పొందారు. మరికొందరికి ప్రశంసాపత్రాలు లభించాయి

సభానంతరం అల్పాహారవిందు జరిగింది.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 6; రా॥ 9.]

[ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, ఆగస్టు 28

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమం 6-45 భక్తిరంజని: ముకుందమాల 6-55 సూక్తి ముక్తావళి 7-15 విరామ సంగీతం 7-20 ఈ మానవి పాట 7-25 వి. బి. కనకదుర్గ 7-45 ఎస్. వి. పాటన్‌కర్: వయోలిన్ 8-15 దేశభక్తి పాటలు. ఎస్. విజయలక్ష్మి బృందం 8-30 వి. ఆర్. ధనం 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలకు రామాయణములోని దృశ్యములు నిజముగా ఆనాగరికులేనా? చర్చ 12-10 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమం ప్రసంగము 1-30 ఎస్. వి. పాటన్‌కర్: వయోలిన్ 1-40 హిం. వా. 2-00 బి వరె 2-10 ఉ. వా. 2-20 బి వరె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 కన్నడ శ్రోతలకు 7-15 ఆదాన్ ప్రదాన్ ప్రసంగం (హిందీ) 7-30 బి వరె 8-00 నాటిక (విజయవాడనుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-45 లలిత సంగీతం: 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ. వా. 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-45 నాటిక (హిందీ) 10-15 ఎస్. వి. పాటన్‌కర్: వయోలిన్ 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప

25.21 మీ (1190 కిలోహెర్జ్)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వరె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వరె 12-10 వి. బి. కనకదుర్గ 12-30 ఎ వరె 2-00 వాతావరణసూచన, వి. ఆర్. ధనం 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం చెప్పుకోతగ్గ వార్తలు 7-30 సంస్కృత నాటిక (విజయవాడనుండి రిలే) 8-00 ఎ వరె 9-15 భారతరేఖ: చైనాభూతం 9-25 మణిమాల 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-45 లలిత సంగీతం 10-00 ఎస్. ఎన్. గోపాలకృష్ణన్, ఎస్. ఎస్. సంతరామన్: వయోలిన్ 10-35 వాతావరణ, సూచన ప్రసారసమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని: (హైదరాబాదు నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-15 నేటి విశేషం 7-20 పత్రరంగం కడపల కార్యక్రమము 7-30 ఎస్. ఎస్. గోపాలకృష్ణన్, ఎస్. ఎస్. అనంతరామన్: వయోలిన్ 8-15 హైదరాబాద్ వరె 8-30 హైదరాబాదు వరె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగీతము 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌నుండిరిలే) 12-10 భారతదేశం: చైనాభూతం రూపకము 12-20 గానసుధ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళాసమాజం (హైదరాబాద్‌నుండి రిలే) 1-30 ఫిల్మి సంగీతం 2-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం చెప్పుకోతగ్గ వార్తలు 7-30 సుందర సందం నాటిక (సంస్కృతం) 8-00 అనసూయ అనసూయ నాటిక 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 వాద్యబృందం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశం: చైనాభూతం 9-25 మణిమాల 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-45 లలిత సంగీతం 10-00 ఎస్. ఎన్. గోపాలకృష్ణన్, ఎస్. ఎస్. సంతరామన్: వయోలిన్ 10-35 వాతావరణ, సూచన ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుదిస్పీడల్‌గార్ 7-00 ఆరుగో వాక్కు మత్రగ్రంథ పఠనం 7-05 వాద్యసంగీతం 7-10 నేటి కార్యక్రమ వివరణ, తమిళం 7-15 త వా. 7-30 మయూరం ఎస్. రాజం 8-00 మధురగీతం 8-15 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 పెద్దలకు స్త్రీలకు 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణసూచన గీతమంజరి 2-00 త. వా. 2-10 ఉన్నతపాఠశాలలకు 2-40 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 సీతారతి 6-05 పాంతీయ శ్రేయిదిగల్ 6-15 శ్రేయిది కురిప్పుగల్ 6-20 గ్రామస్థులకు తమిళము తిరుచి నుండి రిలే 7-15 త. వా. 7-30 శ్రేయిది అరంగం 7-45 నాటిక తమిళం తిరుచి నుండి రిలే 8-00 ఎస్. రాజేశ్వరి వీణ 8-30 ఢిల్లీ నుండి రిలే 8-45 వాద్య సంగీతం 9-00 ఎస్. ఎస్. శ్రీనివాసన్ 9-30 తమిళదేశపు జానపదగేయాలు 9-45 అనిక్కి అండవన్ తిరువాల్ సాహిత్యోపన్యాసం తమిళం 10-30 ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 మద్రాసు ఎ వరె 7-15 వాద్యగోష్ఠి 7-30 మణిత్రివేణి రూపకం 7-45 మెల్లిశై 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90 మీ.)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ వరె 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ఎ వరె 2-40 ప్రసారసమాప్తి.

(211.3, 60.98. మీ.)

సా॥ 5-30 సాత్వతి సంగీతం 6-05 ఎ వరె 6-20 వాతావరణ సూచన వాణిజ్య వార్తలు (ఆంగ్లము) 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 కథానిక (తమిళం) 6-50 కదంబం 7-15 బృందగాన

శ్రీ గులాంబక్షీ

డాక్టర్ శ్రీమాలి

నెహ్రూ నిర్ణయంపై గోపాలరెడ్డి విభ్రాంతి

కొందరు మంత్రులకు విషయం తెలుపకుండానే ప్రధాని నిర్ణయం

సెప్టెంబర్ 1-న 6 గురు మంత్రుల పదవీవిరమణ

న్యూఢిల్లీ, ఆగస్టు 25: ప్రధానమంత్రి చే రాజీనామాలు ఆమోదింపబడిన కేంద్రమంత్రులు ఆరుగురు సెప్టెంబర్ 1.న పదవుల నుంచి వైదొలగుతారు. శ్రీ నెహ్రూ ఈ ఉదయం, రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణను దర్శించి నప్పుడు తాను తీసుకున్న నిర్ణయాన్ని తెలియబరచి ఉంటారని భావిస్తున్నారు. ఈ ఆరుగురు మంత్రుల రాజీనామాలనుగురించి ఒకటి రెండు రోజుల్లో రాష్ట్రపతికి లాంఛనంగా ఆయన ఒక లేఖ పంపుతారని తెలుస్తున్నది.

శ్రీ పట్నాయక్

ప్రధానమంత్రి తన మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించింది యీరోజుకు అచ్చిలైన ఏ ఘటన ఏదీ వెలువడలేదు, త్వరలో పదవులనుండి వైదొలగుతున్నమంత్రుల నివాసాలకు ఎంతోమంది వచ్చిపోతున్నారు.

ప్రధానమంత్రితో సన్నిహితంగా మెలగుతూ ఏమి జరుగుతున్నదీ తెలిసిన్న మంత్రి 'దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఒక్కరే. ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, అహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ యస్. కె. పాటిల్, రవాణా, తంతితపాలా శాఖమంత్రి శ్రీ జగజీవన్‌రామ్-లు, ప్రధానమంత్రి తమ రాజీనామాలను ఆమోదించ నిశ్చయించుకున్న సంగతిని శుక్రవారంరాత్రి పొద్దుపోయిన తరువాత తెలుసుకున్నారు.

శ్రీ నెహ్రూ యీ ప్రకటనను కార్యవర్గ సమావేశంలో మరో రెండు గంటల్లో చదువుతారనగా, దేశీయాంగమంత్రి యీ సమాచారాన్ని శ్రీ గోపాలరెడ్డికి తెలియబరచాలని చూచారు. అయితే శ్రీ గోపాలరెడ్డి ఆ సమయంలో కలకత్తాలో ఉన్నందువల్ల శనివారం రాత్రి ఢిల్లీకి తిరిగివచ్చిన తరువాతనే ఈ నిర్ణయాన్ని గురించి వివరం తెలుస్తుంది. అధికార ప్రకటనకు రెండు గంటలు ముందుగా, డా. శ్రీమాలికి ఆయన రాజీనామాను ఆమోదించి వార్త తెలియపరచబడ్డది. తమ పేర్లు రంగంలోకి వస్తాయని వీరు అనుకోకపోవటంవల్ల, ప్రధానమంత్రి నిర్ణయం, పిరిదు పురికి దిగ్భ్రాంతి కలిగించినట్లుతోచింది. అయితే శ్రీ గోపాలరెడ్డి అంతలోనే తమాయించుకుని, ఉదాత్త వైఖరితో యీ నిర్ణయాన్ని తన పరిధి తికి అనుగుణంగా తమ మిత్రులమధ్య సంచరించగలిగారు.

డా॥ శ్రీమాలికి మాత్రం, యీ వార్త అశనిపాతంలాగా సంభవించినట్లు కనిపించింది

శ్రీ పాటిల్‌కు కామరాజు పథకం యొక్క శక్తి సామర్థ్యంపై పూర్తి విశ్వాసం లేనప్పటికీ, అఖిలభారత కాంగ్రెస్ సమావేశంలో ఎంతో పొందుగా ఆయన యీ ప్రతిపాదనను బలపరచారు. ఈ పథకాన్ని ఆచరణలోపెట్టి చూడటానికి తను సంసిద్ధతను కూడా ఆయన వ్యక్తపరచారు. శ్రీ లాల్‌బహదూర్ ఎంతో ఉదాత్తంగా మెదులుతూ మిత్రులు అభిమానులు తెలిపిన అభినందనలను నమస్కారాలతో స్వీకరించారు.

మంత్రుల మార్పువల్ల నెహ్రూకు నియంత్రత్వాధికారాలు

ఎస్. ఎం. జోషీ, గాడ్గిల్ వివరణ: మార్పులపై కాంగ్రెస్ నాయకుల వివరణ

పూనా, ఆగస్టు 25

కేంద్ర మంత్రివర్గ పునర్నిర్మాణంవల్ల ప్రధాని శ్రీ నెహ్రూకు విస్తృతమైన అధికారాలు లభించగలవనీ, అసలు అందరి కంటే ముందుగా ఆయన రాజీనామా ఇవ్వవలసిందనీ ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషీ నేడు ఇక్కడ అన్నారు.

పార్టీ కార్యక్రమాల నిర్వహణకోసం ఆరుగురు కేంద్రమంత్రులు సమర్పించిన రాజీనామాలను అంగీకరిస్తూ కాంగ్రెసుకార్యవర్గం చేసిన నిర్ణయాన్నిగూర్చి మాట్లాడుతూ శ్రీ జోషీ ఈ వ్యాఖ్య చేశారు.

మంత్రులు రాజీనామా చేసినంతమాత్రం చేత ప్రభుత్వ విధానాలలో మార్పు ఏమీ కలదనీ, ప్రజలకు కావలసింది ప్రభుత్వం నిర్దుష్టమైన విధానాలను అమలు చెయ్యటమేనని ఆయన అన్నారు.

ప్రధానికి నియంత్రత్వ అధికారాలు లభిస్తాయి గాడ్గిల్ వ్యాఖ్య

కేంద్రమంత్రివర్గంనుంచి ఉన్నతస్థాయి మంత్రులు తప్పకొనటంవల్ల శ్రీ నెహ్రూకు నియంత్రత్వాధికారాలు లభిస్తాయనీ, అప్పుడు దేశం సంపూర్ణ నియంత్రత్వపాలనకోసం ఎదురుచూడవలసి వుంటుందనీ పంజాబ్ మాజీ గవర్నర్ శ్రీ ఎస్. వి. గాడ్గిల్ తెలియజేశారు.

ప్రభుత్వ ఆర్థిక విధానంలో పెద్దపెట్టున మార్పు వస్తేతప్ప కొద్దిమంది మంత్రులు పదవులనుంచి తప్పకుండుంటమాత్రాన పరిస్థితులు బాగుపడవని శ్రీ గాడ్గిల్ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

సామ్యవాద వ్యవస్థ స్థాపనకై కృతనిశ్చయంతో పురోగమనం సాగించినప్పుడే, కష్టపడి సంపాదించుకున్న స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడానికి కాంగ్రెసు త్రికరణశుద్ధిగా పనిచేస్తుందన్న భావం ప్రజలకు కలుగుతుందని ఆయన చెప్పారు.

నరిహద్దులోని పంజాబ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో మార్పులు జరుగుటకు తాము సంతోషిస్తున్నామన్నారు. బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో కేవలం ముఖ్యమంత్రులు మారినంత మాత్రాన పరిస్థితులు మెరుగవుతాయని తాము భావించటం లేదన్నారు.

పారిశ్రామిక ఉత్పత్తికి బొంబాయి అతి ముఖ్యమైన నగరమనీ, అక్కడ కార్మికసమస్యలు మాంచి చాకచక్యంగా వ్యవహరించటం అవసరమనీ శ్రీ గాడ్గిల్ సూచించారు.

అల్జీరియాతో వర్తక ఒడంబడిక

ప్రాథమిక సంప్రతింపుల సాఫల్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 26: అల్జీరియాతో వర్తక ఒడంబడిక కుదుర్చుకొనేందుకు ఈనెల 16 నుంచీ 24 వరకూ అల్జీర్స్‌లో జరిగిన ప్రాథమిక సంప్రతింపులు సఫలమైనాయి.

ఒడంబడిక షరతులను నిర్ణయించుకునేందుకు మళ్లీ అక్టోబరులో ఢిల్లీలో గానీ, అల్జీర్స్‌లోగానీ ఉభయదేశాల ప్రతినిధులూ సమావేశం కావలసి వుంటుంది. ఈ రెండు దేశాలూ ఇటువంటి ఒడంబడిక చేసుకోవటం ఇదే మొదటిసారి కాగలదు.

కేరళ ముఖ్యమంత్రి అభిప్రాయం

తిరువేంద్రం, ఆగస్టు 25: పార్టీ పని కోసము కొందరు మంత్రులను విడిచిపెట్టాలని కాంగ్రెసు కార్యవర్గంచేసిన నిర్ణయంవల్ల సర్వత్రా హర్షం వ్యక్తమైందనీ, దీనివల్ల సమస్త మైన పరిస్థితులను చక్కదిద్దడానికి కాంగ్రెసువాదులు దీటుపూనారని నిరూపితం అవుతోందనీ కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ ఈ వేళ ఇక్కడ చెప్పారు.

శ్రీ శంకర్ నేడు ఢిల్లీనుంచి తిరిగివచ్చిన తరువాత విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ, మంత్రులలో ఇంకా ఎవరెవరు పదవులనుంచి తప్పుకోవాలో త్వరలోనే నిర్ణయం కావచ్చునని తెల్పారు.

'మలయాసియా అవతరణ తప్పదు': తుంకూ వెల్లడి

ఈనెల 30-న బోర్నియో, సారవాక్‌లచే ముఖ్య ప్రకటన జరిగే సూచన

సింగపూరు, ఆగస్టు 25: మలయాసియా గురించి ఈనెల 30 న సింగపూరు, ఉత్తర బోర్నియో, సారవాక్‌లు ఒక ముఖ్యప్రకటన చేస్తాయని సింగపూరు ప్రధాని శ్రీ-లి-కువాన్-యు నేడు విలేకరులతో మాట్లాడించారు. వివరాలు చెప్పలేదుగాని ప్రస్తుత పరిస్థితితో పోలిస్తే ఆ ప్రకటన బాగా ప్రోత్సాహకరమైనదిగా వుండగలదని అన్నారు.

ఈనెల 31 నాటికి మలయాసియా ఏర్పడినా ఏర్పడకపోయినా, తమ దేశం మాత్రం ఆరోజున స్వయంపాలిత రాజ్యంగా ప్రకటించబడగలదని ఉత్తర బోర్నియో ముఖ్యమంత్రి కానున్న శ్రీ డోనాల్ స్టీఫెన్స్ నేడు కౌలాలంపూరులో చెప్పారు. అయితే మలయాసియా నిర్మాణపరకు మాత్రమే ఈ స్వయంపాలన సాగుతుందని తెలియజేశారు. అపిదన సమాఖ్యలో స్వతంత్ర సభ్యరాజ్యాలుగా వ్యవహరిస్తుందన్నారు.

సారవాక్, ఉత్తరబోర్నియోలలో తమ కార్యక్రమాన్ని సమితిబృందం అనుకున్నప్రకారం సాగిస్తుందని ఇండోనీషియన్ ఫిలిప్పైన్ పరిశీలకులు వచ్చినా రాకపోయినా తనదని మానుకోదని అధికార ప్రకటన వెలువడింది. సమితి ప్రతినిధి శ్రీ దాజాని నేడు కువింగ్‌వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం తృప్తపరచారు.

బ్రిటిష్ ప్రభుత్వ కామన్వెల్త్-వలస శాఖ మంత్రి శ్రీ డంకన్ శాండిస్ మలయాసియా నిర్మాణాన్ని కొలాలంపూరులోని బ్రిటిష్ హైకమీషనరు నివాసభవనంలో మంగళవారం జరిపిస్తూ వుంటారని అభిజ్ఞవర్గాలవారు తెలిపారు. వారంరోజులు పైగావేసుండి ఇండోనీషియా వ్యతిరేకతా, మలయాసియా రాజ్యాల నాయకుల విభేదాలు, ముప్పగు అంశాలు పరిష్కరించే ప్రయత్నం చేస్తారు.

శాండిస్‌తో నేటి రాత్రి గంటసేపు శ్రీ డీనాల్డ్ స్టీఫెన్స్ మాట్లాడారు. తరువాత విలేకరులతో ప్రసంగిస్తూ మలయాసియా అవతరణకు ఒక క్రొత్తతేది నిర్ణయించగురించి ఇందుమించు అంగీకారం కుదిరినట్లే చెప్పవచ్చునన్నారు. బహుశః సెప్టెంబరుమధ్యలో గాని చివరలోగాని కావచ్చని ఇక్కడ భావిస్తున్నారు.

ఫిలిప్పైన్స్, ఇండోనీషియాలకు లొంగి మళ్లీ తాము వెనక్కిపోమని మలయా ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహిమాన్ తెలియజేశారు. మలయాసియా నాయకులందరితో శ్రీ శాండిస్ మాట్లాడారు.

సమితి బృందం వెల్లడించే అభిప్రాయాలతో ఇండోనీషియా, ఫిలిప్పైన్లు అంగీకరించినా లేకపోయినా మలయాసియా అవతరణ జరిగి తీరుతుందని మలయా ప్రధాని శ్రీ తుంకు నేడు ఒక మలయా జాతీయవేంద్ర వార్షిక సమావేశంలో స్పష్టంచేశారు. వెంటనే 700 మంది ప్రతినిధులు మిన్నుముట్టేటట్టు హర్షధ్వానాలు చేశారు. మనిలా నప్పందాన్ని ఆ రెండుదేశాలు మన్నిస్తాయన్న ఆశను శ్రీ తుంకు వ్యక్తం చేశారు.

500 మైళ్ళు నడిచిన క్షుత్ నివారణోద్యమ ప్రచారకులు

లండన్, ఆగస్టు 24: క్షుద్బాధ నివారణ ద్యమాన్ని బలపరుస్తూ కాలినడకన ఇంగ్లాండ్, వేల్సులలో 500 మైళ్ళ ప్రయాణంచేసి నేడు ఇక్కడకు చేరుకున్న ఐదుగురు ప్రదర్శకులలో భూగర్భ శాస్త్ర పట్టభద్రుడైన భారతీయ విద్యార్థి శ్రీకృష్ణ సామా (వయస్సు 29 సంవత్సరాలు) ఒకరు.

అంధ్రప్రదేశ్ ప్రభుత్వం - ప్రాజెక్టు డిపార్టుమెంటు

శ్రీశైలం ప్రాజెక్టు

టెండరు నోటీసు నెంబరు 6/63-64

ఈ దిగువ నుదహరించిన పనులకు సీలు వేసిన టెండర్లు, శ్రీశైలం ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీరువారిచే శ్రీశైలంలో వారి ఆఫీసునందు 30-9-63 తేది సాయంకాలము నాల్గు గంటల వరకు పుచ్చుకొనబడును.

1. శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో ఒక్కొక్కదానికి 6 యూనిట్ల చొప్పున 40 బ్లాకులు, ఎ. సి. షీట్సు రూఫింగ్‌తో టెంపరరీ డిజైను నం. 2 - టెంపరరీ ఇండ్ల నిర్మాణము.
2. శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో ఒక్కొక్కదానికి 6 యూనిట్లచొప్పున 20 బ్లాకులు, ఎ. సి. షీట్సు రూఫింగ్‌తో టెంపరరీ డిజైను నం. 4 - టెంపరరీ ఇండ్ల నిర్మాణము.

పని పూర్తి చేయు కాలము: ఆరు నెలలు.

కంట్రాక్టు ఫారం: కె.2.

దరఖాస్తు సొమ్ము డిపాజిట్టు రు. 11,000/-

ఒక్కొక్క సెట్టుకు టెండరు పెడ్యూల్సు ఖరీదు: రు. 51/-

టెండరు ఫారములకు అప్లికేషనులు సూపరింటెండింగు ఇంజనీరు వారి పర్సనల్ అసిస్టెంటుగారికి పంపుకోవలయును. టెండరు ఫారముల ఖరీదు పైన నుదహరించిన విధముగా మార్కాపురం సబ్ డివిజనులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీశైలం కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం. 1 వారి పేర "P.W. III other remittances" కొరకు చెల్లించి, సదరు చలానాను దరఖాస్తుతో పంపుకోవలయును. టెండరు ఫారముల అప్లికేషనులు 14-9-63 తేదీలోగా పంపుకోవలయును.

టెండరు ఫారములు ఆఫీసు పని చేయు కాలములో 16-9-63 తేది తర్వాత సమర్పయి చేయబడును.

(సం) వి. సూర్యనారాయణ,
సూపరింటెండింగ్ ఇంజనీరు, శ్రీశైలం ప్రాజెక్టు సర్కిలు.
శ్రీశైలం

కొద్దిరోజుల్లో మద్రాసుకు కొత్త మంత్రివర్గం

కామరాజు స్థానే భక్తవత్సలం ముఖ్యమంత్రి కాగల సూచన

మద్రాసు, ఆగస్టు 26: కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయాన్ని పురస్కరించుకొని, ముఖ్యమంత్రి శ్రీ కామరాజు రాజీనామా, మద్రాసు మంత్రివర్గ పునర్నిర్మాణం కొద్ది రోజులలోనే జరుగనున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ కామరాజ్ రాజీనామాతో, మదరాసు మంత్రుల సంఖ్య మారదనీ, ఆర్థికాభివృద్ధి యోజనా శాఖను పునర్విభజన చేయటం జరుగుతుందనీ అభిజ్ఞవర్గాలవారు సూచిస్తున్నారు.

మంత్రు లందరిలోను మిక్కిలి అనుభవజ్ఞుడైన శ్రీ యం. భక్తవత్సలం కొత్త ముఖ్యమంత్రి కావచ్చునని భావిస్తున్నారు.

శ్రీ కామరాజ స్థానే శ్రీ భక్తవత్సలం ముఖ్యమంత్రి కావటానికి అధికారవర్గంలో గూడా సుముఖభావం ఉన్నట్లు తెలుస్తున్నది.

రాజీనామా ఎప్పుడు యిస్తారు? అన్న ప్రశ్నకు కుదురైన నుంచి వచ్చినతరువాత ప్రకటన చేస్తానని ముఖ్యమంత్రి చెప్పారు.

రెండురోజుల క్రితం తమిళనాడు కాంగ్రెసు కార్యవర్గసమావేశాన్ని పిలవాలని ఆలోచిస్తున్నామని శ్రీ కామరాజ్ తెలిపారు.

'ఇజ్రేల్ దురాక్రమణ ధోరణి విసర్జించాలి'

శాంతి ఏర్పడేందుకు అదే మార్గమని సిరియా ప్రకటన

డమాస్కస్, ఆగస్టు 26: ఇజ్రేలీ నాయకులు దురాక్రమణ మనస్తత్వం విడిచి, తమ సేనలను నిష్పక్షిక మండలాలకు దూరంగా వుంచితే లప్పుడే సిరియా ఇజ్రేల్ సరిహద్దున ఉద్రిక్తతను తగ్గించి చేసేందుకు దౌత్యరాజ్య సమితిచేసే ఏ సూచననూ తాను అంగీకరించేది లేదని సిరియా ప్రకటించింది.

ఇజ్రేల్ సరిహద్దు భద్రతా మండలికి ఫిర్యాదుచేసిన సిరియా సేనలు 98 సార్లు సరిహద్దును బద్దలుకొట్టి రోపించింది. ఇజ్రేల్ సరిహద్దున సైన్యాలను పెంచి వుందనీ, ఆ చొరబాటు కార్యాలు జరిపించిందనీ సిరియా ప్రత్యారోపణ చేసింది.

ఇజ్రేల్ ఎప్పుడు చేసిన ఫిర్యాదులన్నీ కేవలం కల్పితాలు, తప్పుడు సమాచారమని చూపే కొన్ని పెద్ద రాజ్యాలను తనకు అనుకూలంగా మార్చుకోవటానికి అది ఈ ఫిర్యాదులు చేసినదనికూడా సిరియా ప్రకటించింది.

ఐరాస సంస్థలో జరిగిన సమావేశంలో సిరియా సరిహద్దులో ఇజ్రేలు మరణపాకులు, ఫిరంగులు, బుల్డోజర్లతో ముట్టడి జరిపినట్లు బోర్డాడ్ ప్రకటించింది. ఇజ్రేలి సైనికు డొకడు చనిపోయాడట. బోర్డాడ్ పైనికు డొకడు గాయపడ్డాడట. ఈ సంఘటనలు గంటలసేపు జరిగాయనీ, దేవాలయాలూ, విద్యాలయాలూ తగులబెట్టబడినవనీ బోర్డాడ్ ప్రతినిధి అన్నారు.

కాంగ్రెసు సంస్థకు పునరుజ్జీవనం

రక్షణమంత్రి అభిప్రాయం

బొంబాయి, ఆగస్టు 25: శ్రీ కామరాజు పథకాన్ని అమలుచేసినందువల్ల కాంగ్రెసుసంస్థ పునరుజ్జీవనంపొంది, రానున్న దశాబ్దంలో ఎదురయ్యే సవాలును ఎదుర్కోగలుగుతుందని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఈవేళ ఇక్కడ మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ రహస్యసమావేశంలో చెప్పినట్లు తెలిసింది.

శ్రీ చవాన్‌కూడా మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యులలో ఒకరు. కాంగ్రెసుపార్టీ తీరిగి ప్రజాభిమానాన్ని చూరగొనగలిగేందుకు సమారు ఒక సంవత్సరం క్రితమే మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజు తమపథకాన్ని సూచించారనీ, చైనీయుల దురాక్రమణమూలంగా ఏర్పడిన క్లిష్ట పరిస్థితిని, రక్షణ కృషిని పటిష్టం చేయడానికి ఆర్థిక వ్యవస్థపై కలిగిన ఎత్తిడిని దృష్టిలో వుంచుకుని ప్రధానమంత్రి ఎట్టి శేరకు పెద్దపెట్టున మార్పులకు అంగీకరించారనీ ఆయన చెప్పారు.

అధికారంకోసం ప్రాకులాడటమన్నది ఏదేశ చరిత్రలోనూ కొత్తసంగతేమీకాదనీ, అయితే ఈ సమస్యకు ప్రధానంగా పరిష్కారం కనుగొన్నది భారతదేశమేనని శ్రీ చవాన్ అన్నారు.

బీహార్ ముఖ్యమంత్రి ప్రకటన

పాట్నా, ఆగస్టు 25: పార్టీకార్యక్రమాలను చేపట్టేందుకుగాను పిలైనంత త్వరలో పదవులనుంచి తప్పుకోవలసినట్లు కాంగ్రెసు కార్యవర్గానికి తెలియజేశామని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ బినోదానందఝా ఢిల్లీనుంచి తిరిగిరాగానే నేడు ఇక్కడ విమానాశ్రయంలో విలేకరులకు చెప్పారు.

అయితే రాష్ట్ర శాసనసభ మళ్లీ సమావేశమయ్యేలోగా మార్పులకు అవకాశం ఉండకపోవచ్చు నని ఆయన సూచించారు.

సి. బి. గుప్త హర్షం

లక్నో, ఆగస్టు 25: ముఖ్యమైన కార్యక్రమానికి తరుచు ఎన్నుకున్నందుకు ప్రధాని శ్రీ నెహ్రూకు కృతజ్ఞత తెల్పుతున్నామని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్త నేడు ఇక్కడ చెప్పారు.

నూతన నాయకుణ్ణి ఎన్నుకునే నిమిత్తం శాసనసభ కాంగ్రెసుపార్టీ పిలువెంట సమావేశంకాగలదనారు

కామరాజు వివరణ

మదురై, ఆగస్టు 25: పార్టీనిపటిష్టం చేసేందుకు పాటుపడేమిత్తం ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పదవులనుంచి తప్పుకోవాలంటూ అఖిలభారత కాంగ్రెస్ సంఘం చేసిన నిర్ణయానికి దారితీసిన కారణాలు ఏమిటో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ ఈ రాత్రి ఇక్కడొక బహిరంగసభలో వివరించారు.

కాంగ్రెసు ప్రభుత్వంలో అవినీతి ఉన్నదంటూ ప్రతిపక్షాలుచేసిన ఆరోపణలు ప్రస్తావించి, అవినీతిఖండనే కాంగ్రెసుసంస్థను మాత్రమే పరిమితం అయిందికాదని ఆయన తెలియజేశారు. అది దేశంలో చాలకాలంగా ఉన్న దురాచారమనీ, దానిని నిర్మూలించడానికి వచ్చు నన్నారు. బహుశః సెప్టెంబరుమధ్యలో గాని చివరలోగాని కావచ్చని ఇక్కడ భావిస్తున్నారు.

ఫిలిప్పైన్స్, ఇండోనీషియాలకు లొంగి మళ్లీ తాము వెనక్కిపోమని మలయా ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహిమాన్ తెలియజేశారు. మలయాసియా నాయకులందరితో శ్రీ శాండిస్ మాట్లాడారు.

సమితి బృందం వెల్లడించే అభిప్రాయాలతో ఇండోనీషియా, ఫిలిప్పైన్లు అంగీకరించినా లేకపోయినా మలయాసియా అవతరణ జరిగి తీరుతుందని మలయా ప్రధాని శ్రీ తుంకు నేడు ఒక మలయా జాతీయవేంద్ర వార్షిక సమావేశంలో స్పష్టంచేశారు. వెంటనే 700 మంది ప్రతినిధులు మిన్నుముట్టేటట్టు హర్షధ్వానాలు చేశారు. మనిలా నప్పందాన్ని ఆ రెండుదేశాలు మన్నిస్తాయన్న ఆశను శ్రీ తుంకు వ్యక్తం చేశారు.

UNION PUBLIC SERVICE COMMISSION

ADVERTISEMENT NO. 34

APPLICATIONS are invited for undermentioned posts from Indian citizens; subjects of Sikkim and persons of Indian Origin migrated from Pakistan with intention of permanently settling in India, subjects of Bhutan, subjects of Nepal and Tibetans who came over to India before 1-1-1962 with intention of permanently settling in India subject to issue of certificate of eligibility in their favour. Age as on 1-1-1963 must be within the prescribed limits. Age limits relaxable for Govt. servants except where otherwise specified. Upper age limits relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from Pakistan. No relaxation for others, save in exceptional circumstances, and will in no case be relaxed beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 9"x4" indicating thereon name of post for which forms are required. Closing date of receipt of applications with treasury receipt or crossed Indian Postal Order for Rs. 7.50 nP (Rs. 1.87 nP for Scheduled Castes and Scheduled Tribes) 23rd September, 1963 (7th October, 1963 for applicants from abroad). Commission may remit genuinely indigent and bonafide displaced persons fee. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview.

1. Two Research Assistants (Zoology) in the Central Hindi Directorate, Ministry of Education. Posts temporary, but likely to continue. Reserved for Scheduled Castes|Scheduled Tribes candidates if such suitable candidates available; otherwise will be treated as unreserved. Pay:- Rs. 325-15-475-EB-20-575. Higher initial pay to specially qualified and experienced candidates. Age:- 35 years and below. Qualifications: Essential: (i) Master's or equivalent honours degree in Zoology; (ii) A good knowledge of Hindi evidence of which, should be furnished with the application:

2. One Research Assistant (Linguistics) in the Central Hindi Directorate, Ministry of Education. Post temporary, but likely to continue. Reserved for Scheduled Castes|Scheduled Tribes candidates if such suitable candidates available; otherwise will be treated as unreserved. Pay:- Rs. 325-15-475-EB-20-575. Higher initial pay to specially qualified and experienced candidate. Age:- 35 years and below. Qualifications: Essential:- (i) A good knowledge of Hindi, evidence of which should be furnished with the application.

3. One Reserach Assistant (Bengla) in the Central Hindi Directorate, Ministry of Education. Post temporary, but likely to continue. Reserved for Scheduled Castes|Scheduled Tribes candidates if such suitable candidate available; otherwise will be treated as unreserved. Pay:- Rs. 325-15-475-EB-20-575. Higher initial pay to specially qualified and experienced candidate. Age:- 35 years and below. Qualifications: Essential: (i) Master's or equivalent honours degree in Bengali; (ii) A good knowledge of Hindi, evidence of which, should be furnished with the application.

4. One Research Assistant (Telugu), in the Central Hindi Directorate Ministry of Education. Post temporary, but likely to continue. Post reserved for Scheduled Castes|Scheduled Tribes candidate if such suitable candidate available; otherwise will be treated as unreserved. Pay:- Rs. 325-15-475-EB-20-575. Higher initial pay to specially qualified and experienced candidate. Age:- Preferably below 40 years. Qualifications; Essential:— (i) Research degree or second class M.Sc. degree in Biochemistry. (ii) About five years research experience in Biochemistry as evidenced by published papers (iii) Ability to initiate and guide research in Biochemistry.

5. Two Senior Research Officers for the Historical Division of Ministry of External Affairs. Posts temporary but likely to continue indefinitely. Pay:- 700-40-1100-50|2-1250. Higher initial pay to specially qualified and experienced candidates. Age:- 40 years and below. Qualifications: Essential:- (i) At least Second Class Master's or equivalent Honours Degree in History|Political Science|International Relations of a recognised University. (ii) Familiarity with Modern History of West Asia and East Asia. (iii) Sound knowledge of Arabic for West Asia and Chinese for East Asia.

6. Ten Senior Chemical Assistants, Government Test House, Alipore, Calcutta. 5 posts permanent. 5 posts temporary but likely to be made permanent. 3 posts reserved for Scheduled Castes candidates if such suitable candidates available; otherwise treated as unreserved. Pay:- Rs. 325-15-475-EB-20-575. higher initial pay to specially qualified and experienced candidates. Age:- 30 years and below. Qualifications: Essential:- M.Sc. degree in Pure or Applied Chemistry (or) Degree in Chemical Engineering or Technology or Metallurgy of a recognised University or equivalent. (ii) Specialised training in the analysis of (a) general chemicals (organic or (inorganic) for 4 posts, (b) metals and alloys for 2 posts; (c) Oils, Fats, Waxes, etc., for 2 posts and (d) Paints, enamels, varnishes and other dye stuffs for 2 posts.

7. One Senior Scientific Officer, Grade II, Directorate of Technical Development and Production (Air), Ministry of Defence. Post temporary but likely to continue indefinitely. Pay:- Rs. 400-40-800-50-950. Higher initial pay to specially qualified and experienced candidate. Age:- 35 years and below. Qualifications: Essential:- (i) M.Sc. degree in Physics of a recognised University or equivalent. (ii) Experience in Radio-Communication.

8. One Research Officer, National Dairy Research Institute, Karnal. Post temporary, likely to continue for 2 years. Reserved for Scheduled Tribes candidate if such suitable candidate available; otherwise treated as unreserved. Pay:- Rs. 700-50-1250. Higher initial pay to specially qualified and experienced candidate. Age:- 45 years and below. Qualifications: Essential:- (i) M.Sc. degree in Home Science, Home Economics, Biochemistry, or Food Technology of a recognised University. (ii) Five years' practical and|or research experience in nutrition and dietetics.

9. One Assistant Education officer (Anthropology), Central Hindi Directorate, Ministry of Education. Post temporary but likely to continue indefinitely. Post reserved for Scheduled Castes|Tribes candidate if such suitable candidate available; otherwise, to be treated as unreserved.

Pay:— Rs. 400—25—500—30—590—EB—30—680. Higher initial pay to specially qualified and experienced candidate. Age: Preferably 35 years and below. Qualifications: Essential:— (i) Master's Degree in Anthropology from a recognised University|Institute. (ii) Sound knowledge of Hindi and English, evidence of which should be furnished with the application. (iii) About three years' experience of terminological work.

10. One Senior Scientific Officer, Grade I, Defence Research & Development Council, Ministry of Defence. Post temporary but likely to continue indefinitely. Pay:- Rs. 700—50—1250. Higher initial pay to specially qualified and experienced candidate. Age:- Preferably below 40 years. Qualifications; Essential:— (i) Master's degree in Science or B.Sc. degree in Technology or Engineering. (ii) About seven years' experience in Scientific Journalism. (iii) Flair for writing scientific articles in popular style.

11. One Senior Scientific Officer, Grade I, Defence Research and Development Council, Ministry of Defence. Post temporary but likely to continue indefinitely. Pay:- Rs. 700—50—1250. Higher initial pay to specially qualified and experienced candidate. Age:- Preferably below 40 years. Qualifications; Essential:— (i) Research degree or second class M.Sc. degree in Biochemistry. (ii) About five years research experience in Biochemistry as evidenced by published papers (iii) Ability to initiate and guide research in Biochemistry.

12. One Senior Scientific Officer, Grade I, Defence Research and Development Council, Ministry of Defence. Post temporary but likely to continue indefinitely. Pay:- Rs. 700—50—1250. Higher initial pay to specially qualified and experienced candidate. Age:- Preferably below 40 years. Qualifications; Essential:— (i) Research Degree or second class M.Sc. degree in Organic or Polymer Chemistry. (ii) About 5 years' research experience in the field of Polymer Chemistry as evidenced by published papers. (iii) Ability to initiate and guide research work in the field of Polymers.

13. One Senior Scientific Officer, Grade II, Defence Research and Development Organisation, Ministry of Defence. Post temporary but likely to continue. Pay:- Rs. 400—40—800—50—950. Higher initial pay to specially qualified and experienced candidate. Age:- 40 years and below. Qualifications: Essential:- (i) At least second class degree in Civil Engineering of a recognised University or equivalent. (ii) One year's experience in the design and development|production of structures.

14. One Chief Fisheries Project Officer at the Indo-Norwegian Project, Ernakulam, Ministry of Food & Agriculture. Post temporary. Pay:- Rs. 1100-50-1400. Higher initial pay to specially qualified and experienced candidate. Age:- 45 years and below. Qualifications: Essential:— (i) M.Sc. Degree in Zoology of a recognised University or equivalent, (ii) About 7 years' experience in Fisheries Development including Sea Fishing & Marketing of Fish etc. (ii) Administrative experience.

15. Two Controllers of Imports & Exports in the Import and Export Trade Control Organisation, Ministry of Commerce and Industry. Post temporary but likely to continue indefinitely. One post reserved for Scheduled Castes and the other for Scheduled Tribes candidates. Scheduled Castes|Scheduled Tribes candidates alone need apply. Candidates who applied in response to the Commission's earlier advertisement No. 48 for these posts, which appeared on 1-12-62 need not apply again. Pay:- Rs. 740—30—830—35—900. Higher initial pay to specially qualified and experienced candidates. Age:- 45 years & below. Qualifications: Essential; (i) Degree of a recognised University or equivalent. (ii) About 7 years' experience in a responsible supervisory capacity in Government service or business concern.

16. One Principal Scientific Officer, Defence Research & Development Council, Ministry of Defence. Post temporary but likely to continue. Pay:- Rs. 1100—50—1200—100—1500. Higher initial pay to specially qualified and experienced candidate. Age: 45 years and below. Qualifications: Essential:— (i) Master's Degree in Civil|Mechanical Engineering or equivalent; (ii) Design experience of a high order for about 5 years.

17. One Chief Engineer, Exploratory Tubewells Organisation, Ministry of Food and Agriculture. Post temporary, but likely to continue. Pay:- Rs. 1800—100—2000. Higher initial pay to specially qualified and experienced candidate. Age:- Between 40

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద శుద్ధ అష్టమి

1963 సం॥ ఆగస్టు 27 మంగళవారం

మం॥ అష్టమి రా. 1-31; అనూరాధ రా. 1-54; వర్జ్యం లేదు.

శు॥ నవమి ఆగస్టు 28 బుధవారం

బు॥ నవమి రా. 3-28; జ్యేష్ఠ తె. 4-25; వర్జ్యం ప. 8-5 ల 9-51 కు.

ఆంధ్రపత్రిక

ఒరలేయమి యొనరిం[illegible]
నరవరి యాజి[illegible]
వారలా[illegible]
వగ[illegible] (మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద శుద్ధ అష్టమి మంగళవారం

రాజీనామాలు

కామరాజ్ పథకాన్ని ఏ. ఐ. సి. సి. ఆమోదించి అమలు జరపడానికి నిశ్చయించుకున్నప్పటినుంచీ ఎవరో కొందరు నాయకులు పదవులువదలిపోతారని అనుకుంటున్నప్పటికీ ఇంత త్వరగా, ఒక్కుమ్మడిగా ఆరుగురు కేంద్ర మంత్రులు, ఆరుగురు ముఖ్యమంత్రులు-అతిరథ, మహారథులు వెళ్ళిపోవడం ఆశ్చర్యం కలిగించక మానదు. ఈ పథకాన్ని దశలవారీగా అమలు జరపడలచడం చేత, మూకుమ్మడిన ఇలాంటి నాయకబృందాలు ఇంకా ఎన్ని నిష్క్రమించనున్నవో తెలియదు. ఇదంతా పార్టీకోసం చేస్తున్న మహాత్యాగమే కావచ్చు కాని మామూలు ప్రజల కిది ప్రధాన మంత్రి ఆధ్వర్యాన్ని సాగుతున్న 'మహా ప్రస్థానోద్యమం'గా కన్పించడంలో తప్పులేదు.

"అటు పరిపాలనా నిర్వహణ దెబ్బతినకుండా, ఇటు పార్టీ శక్తి పెరిగేందుకు వీలుగా ప్రస్తుతం కొందరిచేత నే పదవీ విరమణ చేయించాన"ని శ్రీ నెహ్రూ కార్యవర్గానికి అందజేసిన ప్రకటనలో తెలిపారు. అలాఅంటూనే ఆరుగురు కేంద్ర మంత్రులను, ఆరుగురు ముఖ్యమంత్రులను తొలగించారు. ఈసంఖ్య ఏమంత తక్కువగాకపోగా, ఎవరెవరు పదవులువదలి వెళ్ళాలనే విషయంలో చేసిన నిర్ణయం తీరుకూడా ఆయన పెట్టుకున్న లక్ష్యం నెరవేరడానికి దోహదం కాజాలదు. ఇప్పుడు వెళ్ళిపోతున్న కేంద్ర మంత్రులందరూ విశేషమైన పరిపాలనానుభవం గలవారు; తమకు అప్పగించిన శాఖలను సమర్థంగా నిర్వహించారన్న పేరు పొందినవారు. ఈ అందరినీ ఒక్కసారి పంపివేయడంవల్ల, తాత్కాలికంగానైనా పరిపాలనలో లోటు కనిపించక తప్పదు. పైగా మరికొన్ని నిర్ణయాలు తరువాత ప్రకటిస్తామని నెహ్రూ చెప్పి వుండటంచేత, ఇదివరకే రాజీనామాలు అందజేసిన మంత్రులకు తాముంటామో, పోతామో తెలియని సంశయావస్థ ఏర్పడి, పరిపాలనలో ఇప్పటివలె శ్రద్ధాసక్తులు చూపే అవకాశం సన్నగిల్లుతుంది. అలాగే ముఖ్యమంత్రులు ఇప్పుడు రాజీనామా ఇచ్చిన రాష్ట్రాలలో కూడా, ఏ ఒక్క మద్రాసులో మినహాయిస్తే, తక్కిన మధ్యప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలలో అన్ని వర్గాలను కట్టుకు రాగలిగిన ముఖ్యమంత్రులను ఎంచుకోవడమే క్లిష్టసమస్య కావచ్చు. ఇక కాశ్మీర్ విషయంలో ఎలాంటి చిక్కు లెదురొస్తాయో తెలియదు. ఒకవైపు చైనా పాకిస్తాన్ సమష్టి దండయాత్ర సంభవమనుకుంటున్న సమయంలో, సరిహద్దు రాష్ట్రాలని పంజాబ్, బెంగాల్, అస్సాం రాష్ట్రాల జోలిక పోక, అదే లోపాకు చెందిన కాశ్మీర్‌లో బక్షీని ఎందుకు కదల్చాల్సి వచ్చిందో తెలియదు. ఆయా రాష్ట్రాల స్థితిగతులను పరిశీలించి, [illegible] కావలసిన వ్యక్తులను [illegible]ని, మూకుమ్మడిగా తొలగించడం, వ్యక్తి విశిష్టతను బట్టి నిర్ణయం జరిగితే కొంత వేలుగా ఉండేది.

ఇదెలావున్నా, ఇప్పుడీ నిర్ణయమువల్ల కాంగ్రెసు సంస్థ బలపడుతుందా అంటే అది అనుమానాస్పదమే. ఏదో కొందరు ప్రముఖులు తిరిగి పార్టీ పని చేపట్టినంతమాత్రాన, పార్టీ అమాంతం ప్రజాదరణ పొందుతుందనుకోవడం పొరపాటు. ప్రజలలో కాంగ్రెసు ప్రతిష్ఠ ఈనాడు సన్నగిల్లిందంటే, అందుకు సంస్థలో పనిచేస్తున్న వారి లోపంకన్నా, ప్రభుత్వ విధానాలలో లోపాలే ఎక్కువగా కారణమన్న సంగతి అందరికీ తెలుసు. నిన్న మొన్నటి దాకా పదవులలో వుండి ప్రజా వ్యతిరేకమైన విధానాలకు బాధ్యులనివిమర్శకు గురైనవారు ఈనాడు ప్రజల ముందుకు ఎలా వెళ్లగలరు? ప్రజల ముందు నిలవాలంటే ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు బాధ్యులం తాముకామని, అంతా ప్రధాన మంత్రి దేననిఆయన నెత్తిన చుట్టవలసివస్తుంది. మంత్రి పదవులలో వుంటూనే కొందరు ఈరకంగా మాట్లాడటం జరిగింది; ఇటీవల అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంలో కూడా ఈధోరణి వ్యక్తమైంది. దీనికంతకూ కారణము ప్రభుత్వ విధానాల విషయంలో నేమి, ప్రధాన సమస్యలపై నేమీ మంత్రివర్గాన్ని లాంఛనంగా సంప్రదించినా, ప్రధానమంత్రే అన్ని నిర్ణయాలు చేయడం, వాటిని అమలు జరపాల్సిన బాధ్యతి మంత్రులపై పడవేయడం ఆవిధానాలు, నిర్ణయాలు సరిగా అమలు జరగకపోతే ఆనిందం ఎవరికైనో నెట్టడం జరుగుతోంది. ఇలా కాకుండా ఆయా శాఖల మంత్రులకు విధానాలను రూపొందించడంలో తగినంత చొరవ ఇచ్చి అలవాదులు, మితవాదులు అన్న అభిప్రాయానికి తావివ్వకి ముఖ్యమంత్రివర్గం సమష్టి బాధ్యతగా వ్యవహరించినట్లైతే ప్రతిష్ఠ అప్రతిష్ఠలలో అందరూ సమాన భాగస్వాములై తప్పించుకోవాలన్న ప్రయత్నానికి సాహసించరు; అందరూ అన్ని విషయాలను చర్చించి సాధక బాధకాలు పరిశీలించే వీలుంటుందగనుక, అనలు ప్రజా వ్యతిరేకమనుకున్న విధానాలు అమలయ్యే అవకాశం కూడా ఉండదు.

ఇటువంటి సమిష్టి నాయకత్వాన్ని ప్రోత్సహించడంతోబాటు జాతి అంతటికీ ఆదర్శప్రాయమైన శీలాన్ని ప్రతి కాంగ్రెసు నాయకుడు అలవర్చుకునేట్లు కూడా చేయాలి. 40 కోట్ల భారత ప్రజలను గాంధీజీ సోషలిజం అనే నినాదమే లేకుండానే శాసించగలిగారు. ఇతర గొప్పతనా లెలాఉన్నా ఆయన సౌశీల్యం ఋజువర్తనే ఇందుకుముఖ్య కారణం. ఈనాడు అటువంటి సౌశీల్యమూర్తి ఏడీ? అవినీతి, ఆశ్రితపక్షపాతం, అధికారవాంఛ ఈప్రలో భాలకు లోనైన కాంగ్రెసు వాదులు తిరిగిసౌశీల్యవంతులు కాగలరా? అటువంటి వారికి చోటివ్వగలరా? అన్నదే ప్రశ్న. అధికారం వదలిపోవడమన్నా, అంతటితో అధికార వ్యామోహం వదలినట్లు కాదు; ఆ వ్యామోహాన్ని, దాన్ని ఆశ్రయించుకున్న అవగుణాలను తొలగించేసినప్పుడు గాని కాంగ్రెస్ బలపడదు.

'నెహ్రూకు మరింత బలం చేకూరింది'

అవిశ్వాస తీర్మానము. రాజీనామాలపై వాషింగ్టన్ భావం: ప్రధానికి వెసులుబాటు

వాషింగ్టన్, ఆగస్టు 25: కాంగ్రెస్‌పార్టీ పునరుజ్జీవనానికిఉద్దేశించబడిన కామరాజ్ పథకము, నెహ్రూ ప్రభుత్వంపై లోక్‌సభలో ప్రతిపక్షాలు చేతిసుకురాబడిన విశ్వాస రాహిత్య తీర్మానము—యీ రెండూ యిక్కడ గొప్ప ఆసక్తి కలిగించాయి.

విశ్వాసరాహిత్య తీర్మానం ఓడిపోతుందనటంలో ఎవరికీ ఏవిధమైన సందేహం లేనప్పటికీ కేంద్రంలోను, రాష్ట్రాలలోను గల అనుభవజ్ఞులైన మంత్రులు, పార్టీ పనికోసం పదవులు నుండి వైదొలగడం నెత్తిపొయినకూగా శ్రీ భగవాన్‌బరుగాని ఈ పాతళగంగ నీరుదాకు. దేవాలయం ఆవరణలో కూడా ఎక్కడ కుళాయి లేదు. భగవాంబగిడిలో కుళాయి వెయ్యనుకు పూర్వమంత్రి రెండేళ్ల క్రితమే ఉత్తరువులేసిన ఈనాటివరకు దానికి అమలుచేసిన వాళ్లుడు లేదు. పర్వతాలలో సరిగా యాత్రికులు వచ్చేవేళకు కుళాయిలో నీరుండదు.

ఈ పథకం కింద సెలీ ఇంజన్ తో పని చెయ్యవలసి వచ్చినందువల్ల దీని నిర్వహణకు యేటాఅయ్యే 56,800 రూపాయల ఇప్పుడు మీద వెళ్లిస్తారు. ఇది ప్రజారోగ్యశాఖవారు భరుతున్నారు. దేవస్థానం వారు ఈ డబ్బు భరించే స్థితిలో లేదు.

ముందు ఈ నీటి సరఫరాపథకం ఎల్లకాలమూ నడిచేస్థితి ఏర్పాటుచేయాలి. వర్షాకాలంవస్తే పాతళగంగ నుంచి గొట్టాలతీసేస్తే పుష్కలంగా నీరు వచ్చి నీరుఆదిచకుండా వర్షాకాలంలో కూడా పాతళగంగ నీరు ఆదిచేటట్లు రక్షణున్నదా? లేదా? అనే ఆలోచించాలి.

మట్టిఖార్జునుడు ప్రమరాంబ దేవాలయాల్లో కుళాయిలు పెట్టించాలి.

ఈ పథకం సరిగా పనిచేయించే పర్యవేక్షణ ప్రభుత్వం తీసుకొని దానికి అయ్యే ఖర్చు కూడా మొదటి రెండేళ్ళమాదిరి ప్రభుత్వమే భరించాలి, భరించలేని దేవస్థానం వారిపై వెయ్యరాదని యాత్రికులు కోరుతున్నారు.

శ్రీశైలంలో నీటివసతి

శీఘ్ర చర్యల ఆవశ్యకత

హైదరాబాద్, ఆగస్టు 26: శ్రీశైలం మంచినీటి సరఫరా పథకం శ్రీశైలదేవస్థానానికి, ప్రజలకు కూడా భారమైపోయింది. దాదాపు ఏడు లక్షల రూపాయలు పెట్టి నిర్మాణం చేసిన పథకం అమలయ్యాక ఈరోజు శ్రీశైలం బజారులో మంచినీటికొళాయి లున్న ప్రజలకు నీరురాదు.

ఏ మట్టి కార్జునుని అభిషేకానికైతే పాతళగంగ నీరు శివరాత్రికి కుళాయిల ద్వారా తేవాలి నుకొన్నారో ఆ మట్టి ఖార్జునుడుగాని శ్రీ భ్రమరాంబకుగాని ఈ పాతళగంగ నీరురాదు. దేవాలయం ఆవరణలో కూడా ఎక్కడ కుళాయి లేదు. భ్రమరాంబగిడిలో కుళాయి వెయ్యనుకు పూర్వమంత్రి రెండేళ్ల క్రితమే ఉత్తరువులేసిన ఈనాటివరకు దానికి అమలుచేసిన వాళ్లుడు లేదు. పర్వతాలలో సరిగా యాత్రికులు వచ్చేవేళకు కుళాయిలో నీరుండదు.

ఈ పథకం కింద సెలీ ఇంజన్ తో పని చెయ్యవలసి వచ్చినందువల్ల దీని నిర్వహణకు యేటాఅయ్యే 56,800 రూపాయల ఇప్పుడు మీద వెళ్లిస్తారు. ఇది ప్రజారోగ్యశాఖవారు భరుతున్నారు. దేవస్థానం వారు ఈ డబ్బు భరించే స్థితిలో లేదు.

ముందు ఈ నీటి సరఫరాపథకం ఎల్లకాలమూ నడిచేస్థితి ఏర్పాటుచేయాలి.

వర్షాకాలంవస్తే పాతళగంగ నుంచి గొట్టాలతీసేస్తే పుష్కలంగా నీరు వచ్చి నీరుఆదిచకుండా వర్షాకాలంలో కూడా పాతళగంగ నీరు ఆదిచేటట్లు రక్షణున్నదా? లేదా? అనే ఆలోచించాలి.

మట్టి ఖార్జునుడు భ్రమరాంబ దేవాలయాల్లో కుళాయిలు పెట్టించాలి.

ఈ పథకం సరిగా పనిచేయించే పర్యవేక్షణ ప్రభుత్వం తీసుకొని దానికి అయ్యే ఖర్చు కూడా మొదటి రెండేళ్ళమాదిరి ప్రభుత్వమే భరించాలి, భరించలేని దేవస్థానం వారిపై వెయ్యరాదని యాత్రికులు కోరుతున్నారు.

ఒరిస్సా కాంగ్రెసు ఎన్నికలు

పి. సి. సి. ప్రధాన కార్యదర్శి ఓటమి

(స్వకీయ విలేఖరి)

భువనేశ్వర్, ఆగస్టు 26: ఒరిస్సా రాష్ట్ర మంతటా నిన్న ప్రదేశ్ కాంగ్రెస్ పక్షాల ఎన్నికలు పోలింగ్ జరిగింది. 40 శాతంలోపే ఎక్కువ సీట్లకు పోటీ జరిగినట్లు తెలిసింది. కాంగ్రెసులో ప్రభుత్వ విభాగానికంటే సంస్థకు ప్రాముఖ్యత యివ్వబడటంలో పి. సి. సి. అధ్యక్షుల ఎన్నికలపట్ల కాంగ్రెసువాదులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. జనవరి ప్రారంభంలో పూరీలో కాంగ్రెసు వార్షిక సమావేశము జరుగనున్నదిగన ఈ ఏడాది ఇక్కడ కాంగ్రెసు ఎన్నికలకు అధిక ప్రాధాన్యత యివ్వబడినది. పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ భవానీచరణ్ పట్నాయక్ నిన్నటి ఎన్నికలో ఓడిపోయారు. డా॥ మహతాబ్ అనుచరుడు శ్రీ మురళీధరజెనాకూడా ఓడిపోయారు. కేంద్రమంత్రి శ్రీ నిత్యానంద కనుంగో, విద్యామంత్రి శ్రీ నిత్రిమోహన్ ప్రధాన్, టిఫ్‌నిస్ శ్రీగదధర్‌సింగ్, ఉపమంత్రి శ్రీ ప్రహ్లాదనల్లిక్‌గారు ఎన్నికైనారు.

అమెరికా విదేశీ సహాయంలో కోత

త్లేఖండన; స్వతంత్ర రాజ్యాలభద్రతకు ముప్పు

వాషింగ్టన్, ఆగస్టు 25: అమెరికా విదేశీ సహాయంలో 5850 లక్షల డాలర్ల కోతను కలిగించటంలో జనరల్ లూషియస్ క్లే అధ్యక్షుడు శ్రీ కెనెడీ పట్టు వహించారు. అందుకు ముందు అమెరికా విదేశీ సహాయ బడ్జెట్టు తగ్గించాలని వాదించినవారు కూడా శ్రీ క్లేయే. అమెరికా అనేక రాజ్యాలకు అమితమైన సహాయం చేయటానికి యత్నిస్తున్నందున జనరల్ క్లే అధ్యక్షుడుగల అధ్యక్షుని సలహాసంఘం గత మార్చిలో అన్నది.

కేవలం జనరల్ క్లే ప్రమేయం తగు విధింపబడిన పెద్దకోత అమెరికా సీటో, స్వతంత్ర రాజ్యాల భద్రతకు తీవ్రమైన ముప్పును తీసుకొస్తుందనీ అన్నారు. విదేశీపాయకార్యక్రమంలో విపరీతమైన కోతలను విధించటం దేశాలకి క్షేమకరం కాదని వారు తెల్పారు.

రాడార్ ఉపయోగాలు

ప్రతిబింబించే శక్తి ఉన్న వస్తువుల ఉనికిని కనిపెట్టడానికి రాడార్ లేక రేడియో తరంగాలను వినియోగిస్తారు. మిగతా వాటితో పోల్చిచూస్తే ఇది చాలా సూక్ష్మమైన విధానం. లక్ష్యం ఉన్న దిశలోనికి లేదా పరిశోధనా ప్రాంతంలోనికి ఏరియల్ మీదుగా అల్ట్రా—షార్ట్ తరంగాలను ప్రసారం చేస్తారు.

ఈ తరంగాలు లక్ష్యంమీద లేక ప్రతిబింబించే శక్తి కల ఉపరితలంమీద పడినప్పుడు వాటి శక్తిలో కొంత భాగం తిరిగి ఉత్పత్తి స్థానాన్ని చేరుకుంటుంది. ప్రతిబింబించిన ఈ శక్తిని దానిని స్వీకరించే ఒక ఏరియల్‌పై ప్రోగు చేస్తారు. దానిని కథోడ్—కిరణ గొట్టంగుండా రాడారు—స్క్రీను లేక తెరమీదికి పంపుతారు. అప్పుడు మనం గురి చూసిన వస్తువు ఎంతదూరంలో ఉన్నది, దాని ఆనుపానులేమిటో తెరమీద పడిన సంకేతాలు వెల్లడి చేస్తాయి.

ఈ సూత్రాన్ని కనిపెట్టిన ఘనత బ్రిటిష్ శాస్త్రజ్ఞుడు సర్ ఎడ్వర్డ్ ఏపిల్‌టన్‌కు దక్కుతుంది. అయితే ఈ సూత్రాన్ని విమానాల ఉనికిని కనిపెట్టటానికి వినియోగించిన వ్యక్తి మరొక బ్రిటిష్ శాస్త్రజ్ఞుడు సర్ రాబర్టు వాట్సన్—వాట్. వీరిద్దరిశక్తి పరీక్షకు గురికాలేదు. కాబట్టి యీ 12 రాజీనామాలు ఆమోదింపబడటం, భారతదేశంలో యిటీవలి రాజకీయ పరిణామాలను గ్రహిస్తూ గమనిస్తున్నవారికి కొంతవరకు ఆశ్చర్యమే కలిగించింది.

శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ యస్. కె. పాటిల్, బక్షీసాదాం మహమ్మద్—యీముగ్గురి రాజీనామాలు ముఖ్యంగా నొక్కడ విభాగానికి కారణమైనయి మొదటి యిద్దరు, కేంద్రంలో మితవాదులుగను, పాశ్చాత్యులకు అనుకూలురుగను యిక్కడ పరిగణింపబడటమే యిందుకు కారణం. ఇక బక్షీ, కాశ్మీర్ విషయంలో నిమాత్రపు లయిలు పరికిరాదని గట్టిగా వాదిస్తున్నట్లు యిక్కడ తెలిసి ఉంగటం ఆశ్చర్యానికి కారణమైంది.

ఇప్పుడు శ్రీ నెహ్రూ స్వేచ్ఛగా ఎన్నికచేసే కొత్త మంత్రివర్గం ఏర్పాటులో ఇంటుదేనేది యిక్కడ చాలామందికి ప్రశ్నార్థకమైంది శ్రీ కృష్ణమేనన్, శ్రీ కె. డి. మాలవియాల నిష్క్రమణము, రాజీనామా యిచ్చిన తరువాతగూడా ఆపరిశాఖల్లో శ్రీ పాటిల్‌ను నిలిపిఉంచటము—మొదలైన సంఘటనలుమాచి మితవాదులదే పైచేయిగా ఉన్నదనే యిక్కడ వ్యాఖ్యానించి ఉన్నారు.

ఇప్పుడు శ్రీయుతులు దేశాయ్, పాటిల్ రాజీనామాలతో వెనకటి అనుసంధితి తిరిగి పరిచేయబడ్డదని వీరు సూచిస్తున్నారు.

ఇప్పుడీ రాజీనామాలవల్ల శ్రీ నెహ్రూ బలపడ్డాడనీ, ఒకే త్రాటిమీద నడిచే మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయటానికి ఆయనకు అవకాశమేర్పడ్డదనీ భావించబడుతున్నది.

ఇటువంటి తన ప్రభుత్వంపైన జరిగిన నిశిత విమర్శలకు సమాధానం యిచ్చి వస్తుండగా శ్రీ నెహ్రూ కంఠంలో లవలేశంగా దౌతకమైన నిరాశాభావం, గమనించకుండా పోలేదు, శ్రీ నెహ్రూ రాజకీయ జీవితంలోను, భారత చరిత్రలోను గూడా అత్యంత క్లిష్ట సమయంలో గానబడిన యీ విశ్వాసరాహిత్య తీర్మానం యిక్కడ కొంతవరకు ఆందోళన కలిగించింది. పాశ్చాత్యులకు ఎలాంటి సంకోచాలు ఉన్నప్పటికీ 73 ఏళ్ళ ప్రాయంలో గూడా శ్రీ నెహ్రూ మంచి ఎత్తైక వాయకుడనటంలో యిక్కడ ఎవరికీ విరోధమైన సందేహాలేదు.

ఈ భావానికే 'వాషింగ్టన్ పోస్ట్' రూపకల్పన చేస్తూ, "పార్లమెంటు తీర్పు న్యాయంగా ఉంది. మహాత్రమైన, వికాసకలైన ఒక జాతికొక్క భవితవ్యాన్ని తీర్చి దిద్దటానికి అన్నివిధాలా అంతేలేని వృద్ధమూర్తిని అది పురోభాగాలో నిలిపి ది" అని వ్రాసింది. ఈ చర్య భారత ప్రజాస్వామ్యాన్ని నిరూపించిందన్న శ్రీ నెహ్రూ ప్రకటనతో 'పోస్ట్' ఏకీభవించింది.

అటువంటి సౌశీల్యమూర్తి ఏడీ? అవినీతి, ఆశ్రితపక్షపాతం, అధికారవాంఛ ఈప్రలోభాలకు లోనైన కాంగ్రెసు వాదులు తిరిగిసౌశీల్యవంతులు కాగలరా? అటువంటి వారికి చోటివ్వగలరా? అన్నదే ప్రశ్న. అధికారం వదలిపోవడమన్నా, అంతటితో అధికార వ్యామోహం వదలినట్లు కాదు; ఆ వ్యామోహాన్ని, దాన్ని ఆశ్రయించుకున్న అవగుణాలను తొలగించేసినప్పుడు గాని కాంగ్రెస్ బలపడదు.

యుద్ధంలో ఉపయోగాలు

అవసరమనేది పరిశోధనకు దారి తీస్తుంది అందులో యుద్ధ మనేది అని టికీ మించిన అవసరం. గత ప్రపంచ యుద్ధంలో ఉభయ పక్షాలవారు అనేక కార్యకలాపాలకు రాడార్ సాధనాన్ని ఉపయోగించారు. నౌకాదళం జరిపిన యుద్ధంలో నౌకల్ని అమర్చిన రాడార్ సాధనం జలాంతర్గాముల ఉనికిని, వర్తకుల నౌకలను కనిపెట్టటానికి సాయపడింది. రాడార్ సాధనానికి పరిశ్రమ గమనాన్ని మార్చివేయగల శక్తి ఉన్నది. ఉదాహరణకు జర్మనీ యుద్ధ నౌక బిస్మార్క్‌ను తీసుకోవచ్చును. రాడార్ సాధనం అమర్చబడిన బ్రిటిష్ నౌక పొగమంచు, వీకటిలో గంటల తరబడి ఆ నౌకను తనఅందుబాటులో ఉంచుకున్నది. ఆ తర్వాత బ్రిటిష్‌వారి నౌకను నాశనం చేశారు.

విమానాల ద్వారా జరిపే యుద్ధానికి తిరిగి వద్దాం. రాడార్ సాధనంలో రాత్రి పగలు భేద మేమీ లేకుండా ముందుగా సమాచారాన్ని రాబట్టవచ్చును. అయితే బ్రిటిష్ రక్షణసేన రాత్రిపూట రాడార్ సాధనాన్ని వినియోగించలేకపోయింది. రాత్రిపూట వారికి అనేక ఆటంకాలు ఉన్నాయి. శత్రు విమానాలకు అత్యంత సమీపంలోనికి పంపబడినప్పటికీ, అవి ఉన్నచోటు కనబడక వారి ఫైటర్ విమానాలు ఇబ్బంది పడవలసి వచ్చింది. ఈ కారణంవల్ల, జర్మన్లు తమ దాడిని పగటిపూటనుండి రాత్రిపూటకు మార్చినప్పుడు బ్రిటిష్ వారి కీది సత్వరం పరిష్కారం కావలసిన సమస్యగా తయారయింది.

రాడార్ సాధనాని ఫైటర్ విమానంలోనే అమర్చినట్లయితే ఫైటర్ శత్రు విమానం ఆ చూడీని కనిపెడుతూ ఉండవచ్చును. చేరువలోకివెళ్ళి శత్రువుకు పని కల్పించవచ్చును. బ్రిటిష్‌వారు ఈ పనే చేశారు. మొదట వారు విమానంలో అమర్చిన రాడార్ సాధనం బరువుగా అస్తవ్యస్తంగా ఉన్నది. అది చాలా తక్కువ దూరంలోని విమానాలను మాత్రమే కనిపెట్ట గల్గేది. విమాన సిబ్బందిలో ఒకరు ఆ రాడార్ సాధనాన్ని పని చేయించవలసి ఉండేది. అయినప్పటికీ అప్పటికి దానితో పని గడచిపోయింది. అలవాటు, అభ్యాసాలతో రాత్రిపూట పోరాడే ఫైటర్ విమానాల సిబ్బంది దాడి చేసే విమానాలమీద విజయవంతంగా ఎదురు దెబ్బ తీయగల్గారు. 1943 లో బ్రిటిష్‌వారు కలకత్తా మీదుగా జపాన్ దాడి విమానాలపై గట్టి దెబ్బ తీశారు. బ్యూ ఫైటర్ విమానం ద్వారా ఈ విజయాన్ని సాధించారు. విమానంలో తొలి రకపు రాడారు సాధనాన్ని అమర్చారు.

ఏరియల్ ఏర్పాటుసమస్య

విమానాలలో రాడార్ సాధనాన్ని అమర్చాలంటే ఏరియల్‌ను ఏర్పాటుచేసే సమస్య తలెత్తుతుంది. మొట్ట మొదట ఏరియల్స్‌ను విమానాలకు వెలుపల అమర్చేవారు. అప్పటి విమానాలు ఇప్పటి వాటికన్నా తక్కువ వేగంతో ప్రయాణం చేసేవి. విమాన వేగం పెరిగినకొద్దీ వాటిని నేడు రాడార్ డోమ్ లేక 'రాడోమ్' అని పిలుస్తున్న దానిలో అమర్చటం అవసరమయ్యింది. రాడోమ్‌నుండి రేడియో సంకేతాలు కనబడాలి. మొట్ట మొదటి రాడోమ్‌లలో తెలుతురు, విద్యుచ్ఛక్తి కాంతిలో సంకేతాలను చూపించే స్క్రీన్‌స్క్రీన్‌ను ఉపయోగించారు. తర్వాత ఒక రకమైన ప్లాస్టిక్‌ను ఉపయోగించారు. నేటి ఆధునిక ఫైటర్ విమానంలో ముందరి భాగాన్ని సాధ్యమైనంత చిన్నదిగా ఉంచుతున్నారు. రాడోమ్‌లో ముఖ్యమైన ఎలక్ట్రానిక్ పరికరాలను ఉంచుతున్నారు. వీటిని తయారు చేయటానికి నైపుణ్యం అవసరం.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం పూర్తి కాకముందుపే రాడార్ సాధనంలో ఎక్కువ క్లిష్టంగా ఉన్న కొత్తరకం ఆయుధాలను అమర్చారు. ఆ పద్ధతిని ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. నిజానికి పటిష్టంగా కూడా చేశారు. ఇదివరలో ఫైటర్ విమానాన్ని శత్రువుకు చేరువగా తెచ్చి, మిగతా పనిని ఫైలట్‌కు వదిలి చేసేవారు. కాని, ఇప్పుడ రోజులు గతించాయి. ఆధునిక విమానాలు, బాంబర్లు, ఫైటర్లు రెండూ ప్రయాణిస్తున్న వేగం, అవి దాడి సాగిస్తున్న ఎత్తు, ఉపయోగిస్తున్న ఆయుధాల స్వరూపం, ఆయుధాలను ప్రయోగించగల దూరం ఇవన్నీ పాత రక్షణ విధానాలను ఎందుకూ కొరగానివిగా చేశాయి.

ఎలక్ట్రానిక్ మెదడు

నేటి ఫైటర్ విమానంలో ఎలక్ట్రానిక్ మెదడు అమర్చబడుతున్నది. ఇది లక్ష్యాన్ని, అది వెళ్తున్న త్రోవను కనిపెడుతుంది. శత్రు విమానానికి అడ్డంగా వెళ్లే దారిని చూపుతుంది. సరియైన సమయంలో గురిచూసి ఆయుధాలను ప్రేలుస్తుంది. ఫైలట్‌ను, అతని విమానం, ఆయుధాలను చేతివేళ్ళుకు, చేతితో పోల్చవచ్చును. చేతిలోని కండరాలు ఒకదానితో మరొకటి పెనవేసుకుని ఉంటాయి. అతి క్లిష్టమైన రక్షణ ఏర్పాటు వాటిని పని చేయిస్తుంది. ఈ రక్షణ ఏర్పాటులో రాడారు, ఎలక్ట్రానిక్స్ ముఖ్యమైనవి.

ఆయుధాలు, ఆయుధాల కూర్పు తేలికగా పాడవుతాయి. ఎలక్ట్రానిక్ ఆయుధాలు కూడా ఇందుకు భిన్నం కావు ప్రతి చర్యలనుతీసుకోవటం జరిగితే అవి ఇట్టే పాడవుతాయి. భారీ రక్షణ ఏర్పాటులో ఎలాగ్రానిక్స్ చేసే అతిముఖ్యమైన పనులపై దెబ్బతీయటానికి సదా వద్దతులను కనిపెడుతూ ఉన్నారు. యుద్ధంలో పరస్పరం కాలాలు జరుపుకున్నట్టుగానే ఒకరి ఎలక్ట్రానిక్ పరికరాలను వారొకరు పాడు చేయటానికి ప్రయత్నిస్తూ ఉంటారు. అంటే మన మిప్పుడు ఎలక్ట్రానిక్ యుద్ధం జరిగే దశను చేరుకున్నాం. ఇది సాంకేతిక విషయాలకు సంబంధించిన క్లిష్టమైన అంశం. యుద్ధవ్యవహారాలకు సంబంధించిన పుస్తకాలు మాత్రమే ఈ అంశాన్ని వివులంగా చర్చించగలవు. అయితే ఎలక్ట్రానిక్ పరికరాలు పాడుకావటానికి తీసుకునే చర్యల్లో మనం కొన్నిటిని గురించి చెప్పుకుంటే సరిపోతుంది. తగరపు పాటు రిబ్బన్లు లేక ప్రతిబింబించేశక్తిఉన్నఇతర వస్తువులుకాని క్రిందపడవేయటం,సమాచారవిర్వాట్లు, ఆయుధాలను పని చేయించే ఏర్పాట్లకు అవరోధం కల్గించటం,వాటిని నొక్కి వేయటం మున్నగు పద్ధతులను అవలంబిస్తారు.

శాంతి ప్రయోజనాలు

యుద్ధంలో రాడార్ ఉపయోగం గురించి ఇంతవరకు చెప్పుకునాం. రాడార్ శాంతి పరిశీలతోల్లోకూడా ఉపయోగపడుతుంది. నౌకాయానం సురక్షితంగా జరగటానికి రాడార్ విశేషమైన పాత్రను వహిస్తుంది. విమానంలో అమర్చబడిన రాడార్‌వల్ల పైలట్‌కు తన క్రింద నేం ఏవిధంగా ఉన్నదీ తెలుస్తుంది. ఆకాశంలో మబ్బులు ఉన్నప్పటికీ, వీకటిగా ఉన్నప్పటికీ ఎలకు నేలను గురించి తెలుసుకోగలడు. విమానం వెళ్లే త్రోవలో తుపాను తెచ్చిపెట్టే మబ్బులున్న విషయం, తదితర నిలువైన సమాచారం అతనికి రాడార్ సాధనంవల్ల తెలుస్తుంది. సముద్రంలో నౌకను నడిపే వ్యక్తి రాడార్ సహాయంతో నౌకను సాగమంచు గుండా సురక్షితంగా తీసుకుని వెళ్ళగలడు. నౌకలు మొట్టమొదట తయారైన నాటినుంచి పొగమంచు నౌకాయానం చేసేవారికి ప్రబల శత్రువుగా ఉంటూ వచ్చింది. విమానాశ్రయాలలో రాడారు విమాన రాకపోకలకు మార్గ దర్శకంగా ఉంటుంది. వాటిని అడుపులో ఉంచుతుంది. యుద్ధంలో రాడార్ అనేక విధాలుగా ఉపయోగ పడినప్పటికీ, రాడార్ దాడి చేయటానికన్నా, ఆత్మరక్షణకే ఎక్కువ చురుగ్గా పని చేస్తుందనే విషయాన్ని గమనించాలి. రాడార్ ఒక వరం వంటిది. దానిని నవీన నాగరికతాప్రపంచం తేలికగా తీసిపారెయ్యలేదు. (న్యూస్ వీక్ నుంచి)

వికలాంగులకు ఆశాకిరణం

శ్రీ జాన్ ఫాస్టర్

పుట్టుకతో వచ్చే అంగవైకల్యాలను బాగు చేయవచ్చుననే ఆశాభావం, ఆత విశ్వాసం నేడు శాస్త్రజ్ఞులకు కలిగింది. న్యూయార్కులో ఇటీవల పుట్టుకతో వచ్చే అంగవైకల్యాలకు సంబంధించిన ద్వితీయ అంతర్జాతీయ సమావేశం జరిగింది. సమావేశానికి హాజరైన 1400 మంది శాస్త్రజ్ఞులు ఈ ఆశాభావాన్ని ప్రకటించారు. మొదటి సమావేశం రెండేళ్ళ క్రితం లండనులో జరిగింది. ఆనాడు శాస్త్రజ్ఞులు ప్రకటించిన వైఖరికి ఈనాటి వైఖరికి ఎంతో వ్యత్యాసం ఉన్నది. ఆనాడు వారికి అంగవైకల్యాన్ని బాగుచేయగలమనే ఆశలేదు.

అయితే ఈ 1400 మందిలో ఎవరూ కూడా ఈ విషయమై మితిమీరిన విశ్వాసాన్ని ప్రకటించలేదు. పుట్టుకతో వచ్చే అంగవైకల్యాలకు కారణ లేమిటో వాటిని గురించిన ప్రాథమిక విజ్ఞానం లభించటం లేదు. పుట్టుకలోని అంగవైకల్యంవల్ల శిశువు మరణించటంకాని లేక ఒక అసాధారణమైన జీవితాన్ని గడపాల్సి రావటంకాని జరుగుతున్నది. అందువల్ల వాటి కారణాలను తెలుసుకోవటానికి నిస్తారమైన పరిశోధన జరగాలని శాస్త్రజ్ఞులు సూచించారు.

పోలియో టీకాజబందు పరిశోధనకు పెట్టుబడిపెట్టిన నేషనల్ ఫౌండేషన్—మార్చ్ ఆఫ్ డైమ్స్ ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసింది.

ఒక స్త్రీ అన్యజాతీయ

దేశంలో 45 చోట్ల పౌరరక్షణ చర్యలు

డైరెక్టరు జనరలు వివరణ

సింగపూర్, ఆగస్టు 24 పౌరరక్షణ చర్యలు అమలు జరిపే దుకై ఇంతవరకూ దేశంలో శత్రుభయం కలిగిన సుమారు 45 ప్రాంతాలను ఎన్నుకొనటం జరిగిందని పౌర రక్షణ శాఖ డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ సుదర్శన్ సింగ్ నేడు ఇక్కడ చెప్పారు.

అత్యవసర సవరణలలో విమానదాడులు మొదలైనవాటినుంచి ఆత్మరక్షణ చేసుకొనటం, ఇతరులను రక్షించటం ఎలాగో ప్రజలకు బోధించేందుకే ఈ పౌర రక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పత్రికా విలేకరులకు తెలియజేశారు. పౌర రక్షణ చర్యలతోనే యుద్ధంలో విజయం సాధించలేమనీ, ప్రజలను నిబ్బరంగా ఉంచి, అత్యవసర పరిస్థితులలో ఏమి చెయ్యాలో చెప్పేందుకే ఇవి తోడ్పడగలవని అన్నారు. ఈ చర్యలలో శిక్షణ పొందినవారు యుద్ధకాలంలోనే కాక, శాంతి సమయంలోకూడా ప్రభుత్వ కృషికి తోడ్పడవచ్చునన్నారు.

పౌర రక్షణ చర్యలవగా స్వయం సహాయం అలవడటమేనని జనరల్ సింగ్ చెప్పారు.

కొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ పౌరరక్షణ పథకానికి తుది స్వరూపం అంటూ ఏమీలేదనీ, అది అవసరాలను బట్టి మారుతూ ఉంటుందని ఆయన వివరించారు. దేశంలో శత్రుభయం కలిగిన ముఖ్యమైన ప్రాంతాలను, నిర్మాణాలను రక్షించడానికి చర్యలు తీసుకొనటం జరిగిందన్నారు.

జనరల్ ఘన్‌శ్యామ్‌సింగ్ ఇటీవల సరిహద్దు రాష్ట్రాలలో పర్యటించివచ్చారు. నాగపూర్, బొంబాయి నగరాలలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించడానికి ఇప్పుడు ఉపక్రమించారు.

హోంగార్డ్ దళాలలో మహిళా విభాగాలు ఏర్పాటు చేసుకోవలసిందిగా కేంద్ర రాష్ట్రాలకు సలహా ఇచ్చింది అయన తెల్పారు. నాగపూర్‌లోని కేంద్ర అత్యవసర సహాయ శిక్షణ సంస్థ త్వరలో ప్రత్యేకించి మహిళలకోసం ఒక కోర్సు నిర్వహించగలదన్నారు.

దుస్తులకయ్యే ఖర్చు దృష్ట్యా హోంగార్డులకు అవి ఉండి తీరాలని పట్టువట్టకూడదని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు.

దక్షిణవియత్నాంలో సైనిక దాడులు

అవసరమని బౌద్ధ సంఘ అధ్యక్షుని చిలుకపలుకులు

సైగాన్, ఆగస్టు 25: దక్షిణ వియత్నాం బౌద్ధ మతాధిపతుల సంఘం అధ్యక్షుడు శ్రీ తిక్ తి యెన్ హోవా నిన్న ఒక ప్రకటనచేస్తూ, సైగాన్‌లోని బౌద్ధ ఆరామాలమీద ప్రభుత్వం యిటీవల ఉత్తరువు చేసిన సైనిక దాడులను బలపరచారు. ఆ తరువాత జరిగిన వందలాది బౌద్ధ నున్నాములు, సన్యాసినుల అరెస్టులుగూడా ఆయన సమర్థించారు. దేశాన్ని బౌద్ధ ఉద్యమాన్నుంచి రక్షించటానికి యీ చర్యలు విధాయక కృత్యంగా ఆయన అభివర్ణించారు.

క్రిందటి మంగళవారంనాడు వందలాది యితర బౌద్ధులతోపాటు అరెస్టు కావింపబడిన యీ 50 ఏళ్ళ భిక్షువును, దక్షిణ వియత్నాంలో బౌద్ధుల అధినాయకుడుగా చేయటానికి ప్రభుత్వం దువ్వుతున్నట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలపై కాల్పులు

ద. వియత్నాం ఉత్తర్వులు

సింగపూర్, ఆగస్టు 25: ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు, సమావేశాలు జరపవలసిందిగా అడేకమ్మా సైగాన్‌లోని సైనికగవర్నర్ బ్రిగేడియర్ జనరల్ టాన్‌థాట్ దిన్హ్ నేడు పేన, భద్రతాదళాన్నిటికి ఉత్తరులిచ్చినట్టు ఇటలి ప్రసారంచేసిన సైగాన్‌రేడియో ప్రకటన వెల్లడిచేసింది.

దేశంలో సైనికశాసనాన్ని అమలుచేసినందుకు నిన్న విద్యార్థులు ప్రదర్శన చేశారు. తత్ఫలితంగా ఈ ఉత్తర్వులను జారీచేశారు.

నౌకాదళాలు ప్రశాంతంగా ఉండాలని కోరే విజ్ఞప్తినికూడ రేడియో ప్రసారం చేసింది. నేటి ఉదయం సైగాన్‌లో ప్రభుత్వాన్ని సమర్థిస్తూ మూకతిమ్మడి సమావేశం జరిగిందని రేడియో తెల్పింది.

మ్యా నగరంలో అరెస్టులు

సైగాన్, ఆగస్టు 25: సైనికశాసనం అమలైన వెనుక మ్యా పట్టణంలో అరెస్టు చేయబడిన ఉపాధ్యాయులలో పెక్కుమందిని విడుదలచేసినట్టు ప్రభుత్వ ప్రకటన వెలువడింది, వియత్నాం వార్తాసంస్థ నేడు ఆ ప్రకటన ఉదహరించింది.

ఉపాధ్యాయులు, విద్యార్థులు శాంతం వహించాలని విచక్షణాజ్ఞానాన్ని కలిగివుండాలని ప్రభుత్వప్రకటన కోరింది. మ్యాలో ఇంకా స్వల్పసంఖ్యలో ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్బంధంలో ఉన్నారని కూడా ప్రకటన తెల్పింది.

నేటినుండి బౌద్ధ దేవాలయాధికారులను వారి వారి బౌద్ధ దేవాలయాలకు వెళ్ళనిస్తారు. ప్రభుత్వం, బౌద్ధమతానికి నెలన పెక్కుమంది ధికార ప్రతినిధులమధ్య జరుగుతున్న చర్చలు జరుగుతున్నాయనీ బౌద్ధ మతాధిపతులు ఉద్యమ నాయకులను సంతృప్తిపరచి వారి సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పడినట్టు ప్రకటన తెల్పింది.

విజయవాడలో నేరాలు తగ్గుముఖం

పోలీసుఅధికారి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 21: ఈ పట్టణంలో మొత్తంమీద నేరాలు చాలవరకు తక్కువగానే ఉన్నవని యీ పట్టణ అసిస్టెంట్ పోలీసు కమిషనరు శ్రీ పి. జగన్మోహన్ నేడు తెలిపారు.

రోడ్లపై ప్రమాదాల నివారణకు సంబంధించిన ప్రశ్నకు సమాధానం చెప్తూ, గార్డ్ రోడ్‌లో పరిస్థితి మెరుగయినదని చెప్పారు. ఈ విషయంలో తాము ఒకరీతికాన్ని అమలు పరుస్తున్నట్లు తెలిపారు. రోడ్లపై ప్రమాదాలు యీ ఏడు మార్చివరకు కొంత ఎక్కువగానే జరిగినా, ఏప్రిల్‌లో ఒక్కటిగూడ లేదనీ, మే నెలలో ఒకటి, జూన్, జూలైలలో రెండేసి, ఈ నెలలో ఇంతవరకు రెండు ప్రమాదాలు సంభవించాయన్నారు.

ఈ ఏడు ఇంతవరకు మూకదాడులు ఏమీ జరగలేదని సమాధానపరచారు.

శిక్షాస్మృతి 110 వ శక్షన్ కింద పట్టుకున్న 174 మందిలోను 46 మంది కొడిలున్నారని ఇంకొక ప్రశ్నకు సమాధానంచెప్పారు.

ఇళ్లలో దొంగతనాలు క్రిందటి ఏడాదికన్నా కొద్దిగా ఎక్కువగానే ఉన్నాయి. ఈ ఏడు ఇంతవరకు పగటి దొంగతనాలు 14, రాత్రి దొంగతనాలు 41 కాగా క్రిందటి సంవత్సరం పగటి దొంగతనాలు 8 రాత్రి దొంగతనాలు 25 అని దొంగతనాలకు సంబంధించిన ప్రశ్నకు జవాబుచ్చారు.

కాలువకట్టలను పరిశుభ్రంగా ఉంచేందుకు సేవ్‌మెంట్స్‌పై దుకాణాలు తొలగించి భారీగా ఉంచడానికి వేరువేరు పథకాలను అనుసరిస్తున్నట్లు ఆయన అన్నారు.

వ్యభిచార నిర్మూలనకు సంబంధించిన విషయానికి జవాబిస్తూ ఇంతవరకు యీ ఏడు 250 మందిని పట్టుకున్నట్లు తెలిపారు కాటన్‌మార్కెట్ ఆడవారిని ఇంతవరకు సుమారు 750 మందిని పట్టుకున్నట్లు కూడ ఆయన చెప్పారు. ఇటీవల పాతబస్తీలో మూడు రిజిస్టర్డ్ కుటీరాలను మూయించివేసినట్లు ఇంకొక ప్రశ్నకు జవాబుచ్చారు.

విశాఖ ఉక్కుఫాక్టరీ రాకతప్పదు

కేంద్రమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25: కొత్తగూడెంలో కొన్నికోట్ల రూపాయల పెట్టుబడితో ప్రభుత్వరంగంలో నెలకొల్పదలచిన బొగ్గు తవ్వే యంత్రాగార నిర్మాణస్థానానికి తగిన స్థలము, నీరు, విద్యుచ్ఛక్తి ఏర్పాట్లు చెయ్యవలసిందిగా రాష్ట్రప్రభుత్వానికి ప్రాశాఖా కేంద్ర భారీపరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇవ్వాళ బేగంపేట విమానాశ్రయంలో ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

విశాఖపట్నంలో ఉక్కుపరిశ్రమ కర్మాగార స్థాపన దర్యాప్తులో వున్నదని, అదికూడా రాకతప్పదనీ ఆయన అన్నారు.

మలేసియా సమాఖ్య వచ్చేనెల 16 నప్రారంభం

తుంకూ, శాండీస్‌ల గోష్ఠిపై అభిజ్ఞుల సూచన

క్వాలాలంపూర్, ఆగస్టు 25: మలేసియా నాయకులతో చర్చలకుగాను నిన్న యిక్కడికి వచ్చిన బ్రిటిష్ కామన్వెల్త్ శాఖామంత్రి శ్రీ డంకన్ శాండీస్, మలేయా ప్రధానమంత్రి శ్రీ టుంకూ అబ్దుల్‌రహ్మాన్‌తను, ఉప ప్రధాని టున్ అబ్దుల్‌రజాక్‌తను లండన్‌లో సెప్టెంబర్ 16 న చాయల ప్రారంభోత్సవం నిర్ణయించ బడవచ్చునని అభిజ్ఞవర్గాలవారు సూచించారు.

హైదరాబాదులో సాయంత్రం కళాశాల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 25: 1964 సం చి హైదరాబాదులో ఒక కొత్త కళాశాలను ప్రారంభం చేయడానికి ఆలోచన జరుగుతున్నది. ఈ కళాశాలను డా॥ రాజేంద్ర ప్రసాద్ పేరును నెలకొల్పుతారు. ఇది సాయంత్రపు కళాశాలగా నడపబడుతుంది.

మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురాం మేధీ దోర్నాలలో ఆగస్టు 21 న శ్రీ భ్రమరాంబా మల్లికార్జున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రారంభించారు చిత్రములో ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ధర్మదాయాల మంత్రిణి, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ యం. సుబ్బారెడ్డి వున్నారు.

భారత సాయుధదళ సభ్యులకు తర్ఫీదు: బ్రిటన్ బృహత్పథకం

గోవా, అండమాన్‌లలో స్థావరాల నిర్మాణకృషి

న్యూఢిల్లీ, ఆగస్టు 25:

భారత్‌కు సైనిక సహాయం చెయ్యడానికై లండన్‌లో ఇటీవల జరిగిన నిర్ణయాలలో భాగంగా భారత రక్షణ దళ సభ్యులకు, సాంకేతికులకు పెద్దపెట్టున శిక్షణ కార్యక్రమం ప్రారంభించేందుకు బ్రిటన్ చేసిన ఒక ప్రతిపాదనను అధికారులు ప్రస్తుతం పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

సైనిక సహాయంలో ముందువెనుకలను దృష్టిలో పెట్టుకొని ప్రాధాన్య క్రమాన్ని నిర్ణయించుకుంటున్నారు.

ఆయుధోత్పత్తి కర్మాగారాలలో లబ్ధిప్రదమైన మార్పులు చెయ్యడం, అధికోత్పత్తికి నీటు చూపడంవంటి విషయాలపై కూడా బ్రిటిష్ ప్రతినిధులు భారత నిపుణులతో చర్చించబోతున్నారు. ఈ శిక్షణ అవసరాలకు అధిక ప్రాధాన్యమివ్వబోతున్నారు.

ఫైటర్ విమాన చోదకులకు శిక్షణకు కూడా అధిక ప్రాధాన్యమిస్తున్నారు.

ఈ సందర్భంగా న్యూఢిల్లీ ఈవరకే కొన్ని ప్రతిపాదనలు చెయ్యబడినవని, కొన్నింటి అమలు కూడా ప్రారంభమైనదని తెలుస్తున్నది. బ్రిటన్‌లో భారత ప్రతినిధులు శిక్షణ పొందడానికి, బ్రిటిష్ ప్రతినిధులు యిక్కడకు వచ్చి శిక్షణ నివ్వడానికి కూడా పథకాలు తయారవుతున్నవి.

పూర్వమిచ్చిన సరకాల అయుధాలను ఇకముందు కూడా సమకూర్చేందుకు బ్రిటన్ నిర్ణయించింది. వ్యవసాయరంగంలో పోరుకు కొత్తగా కొన్ని డివిజన్లను తయారు చేసేందుకు ప్రభుత్వం తలపెట్టిన పథకానికి బ్రిటన్ తలపెట్టిన కొత్త సహాయ కార్యక్రమానికి సంబంధ లేదంటున్నారు.

ఇది ఇలా వుండగా చైనావల్ల భారత్‌కు, అసియా భద్రతకు నిర్మించిన ముప్పును దీర్ఘకాలిక ప్రాతిపదికపై ఎదుర్కొనవలసిన ఆవశ్యకతను లండన్ వాషింగ్టన్‌లకు ఢిల్లీ తన దౌత్య ప్రతినిధుల ద్వారా వివరించింది.

భారత సరిహద్దులకు చైనానుంచి తక్షణ ప్రమాదం లేకపోయినా ఆస్థిరకపు దాడులకు అవకాశం లేకపోలేదంటున్నారు.

గోవాలోని డబోలిమ్‌లో జెట్ విమానాలకు ఉపయోగపడగల విమానాశ్రయం నిర్మిస్తున్నారు. నౌకాదళానికి చెందిన విమానాలకు అది వినియోగంకాగలదని అశిస్తున్నారు. భారత నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ సోరన్ వచ్చే వారంలో ఆ ప్రాంతాన్ని తనిఖీచేయబోతున్నారు. గోవాలో నౌకాస్థావర అభివృద్ధికూడా తలపెట్టబడింది. అండమాన్ దీవులలోని పోర్ట్ బ్లయర్‌లో కూడా నౌకాస్థావరం ఏర్పాటుకు ఆలోచనలు జరుగుతున్నవి. అండమాన్ నికోబార్ దీవులలో నౌకాస్థావరాల నిర్మాణాన్ని ఇండోనీషియను కమ్యూనిస్టులు వ్యతిరేకిస్తున్నారు.

బాంకాక్, ఆగస్టు 24: థాయ్‌లాండ్ ప్రధాని శ్రీ సి. వి. నరసింహం నేడు ఇక్కడికి వచ్చారు. తాయి ప్రభుత్వనాయకులతో శ్రీ నరసింహం సమావేశాలు చేస్తారు. మంగళవారం బయలుదేరి కాంబోడియా వెడతారు.

రాజకీయ నిర్ణయం

బక్షీ వివరణ

శ్రీనగర్, ఆగస్టు 25: "నా రాజీనామా రాజకీయ నిర్ణయం మాత్రమే. ఇప్పటికి రాజ్యాంగ విధానం ప్రకారం నడుచుకోవలసి వున్నది" అని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహ్మద్ వేలాది ప్రతినిధులలో మాట్లాడుతూ వెల్లడి చేశారు.

కాంగ్రెసు కార్యాచరణ సంఘం సమావేశంలో పాల్గొనివారు నేటి ఉదయం ఢిల్లీనుండి ఇచటికి వచ్చారు.

"నిన్నటి జాతీయ సమావేశం తాలుకు సర్వసంఘంలో వర్కింగ్ కమిటీలో సంప్రతింపులు జరుగుతాయి. ఇది దీర్ఘమైన అడుగు. దీనికి పాల్పడ్డ పార్టీ అండ, సహాయకావాలి. ఈరెండూ యాంకాలభిస్తుందనివిశ్వాసంనాకున్నది" అనివారుఅన్నారు.

గుప్తా వివరణ

ఢిల్లీ సమావేశంనుండి నేడు లక్నోను చేరుకున్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ తాము కాంగ్రెసుసంస్థలో మరగ్గా పనిచేసిన నిమ్మటనే ముఖ్యమంత్రి పదవికి వచ్చామని అన్నారు. సంస్థ ఇప్పుడు తిమను పిలిచిందనే ఆ పదవిని తాము చేస్తామని వారు చెప్పారు. పార్టీ ఏ పదవులో పనిచేయమన్నా క్రమశిక్షణగల సైనికునిలా తామా ఆజ్ఞను శిరసావహిస్తామన్నారు.

శ్రీ గుప్తా తదనంతరం ముఖ్యమంత్రి పదవికి ఎవరు రాగలరని ప్రశ్నించగా ఆ విషయాన్ని పార్టీ నిర్ణయించవలసి వున్నదనారు ఆ పార్టీ తమ అభిప్రాయాన్ని అడిగితే తాము పేరు సూచిస్తామని చెప్పారు.

యువజనులకు శిక్షణ

ఇక నెహ్రూ కర్తవ్యం: బ్రిటిష్ పత్రికల సలహా

లండన్, ఆగస్టు 24: ప్రభుత్వమీద వచ్చిన విశ్వాసరాహిత్య తీర్మానాన్ని భారతీయ పార్లమెంటు తిరస్కరించటం ప్రధాని శ్రీ నెహ్రూకు లభించిన పేరుమైన విజయంగా బ్రిటిష్ పత్రికలు భావిస్తున్నాయి.

ప్రత్యక్ష దాడిని ఎదుర్కోవలసి వస్తుందని ఏనాడూ అనుకోనివారికి విశయంకూడా అరుచ్యంగానే ఉంటుందని "గార్డియన్" వ్రాసింది.

విశ్వాసరాహిత్య తీర్మానం వీగిపోయిన దరిమిలా మంత్రివర్గంలో మార్పులు రావచ్చునని, శ్రీ నెహ్రూ వివేకవంతులే కనుక అయినట్లయితే "మళ్లీ ఇలాంటిది సంభవించకుండా మంత్రివర్గం సభ్యుల సంఖ్యను తగ్గించాలి" కూడా ఈ పత్రిక పేర్కొన్నది.

శ్రీ నెహ్రూ పదవినుంచి తప్పుకుని తనకంటే చిన్నవారికి ఆ పదవిని కట్టబెట్టాలని ఎవరూ మాచించటంలేదు నిజానికి ఆ భారం మోయగలవాడుకూడా కనిపించటంలేదు. కాని శ్రీ నెహ్రూ తమ శక్తియుక్తులను ప్రభుత్వ కృషికి వినియోగించటం కొంతవరకూ మానుకొని, యువజనులను ఎన్నుకొని శిక్షణనిచ్చి, రాబోయేవారులుగా తయారుచేయాలనీ, వారికి మార్గదర్శకులుగా వ్యవహరించాలనీ "గార్డియన్" విజ్ఞప్తిచేసింది. ఈ కర్తవ్య నిర్వహణకు ఆయన ఎంతో నాతగినవాడనీ, "కొత్త మంత్రివర్గాన్ని ఎన్నుకొనటంలో శ్రీ చవాన్ వంటి సమర్థులైన 'కొత్తవారికి' అవకాశం కల్పించినట్లయితే, అధికారాన్ని వినియోగించుకొనటంలో తమ నేర్పరితనాన్ని ఇంతవరకూ నిరూపించుకున్నట్లుగానే, దానికి బదులు పోదాను స్వీకరించటంలోకూడా అంత నేర్పరితనం ఉన్నట్లు ఆయన నిరూపించుకున్నవారవుతారు" అని కూడా ఆ పత్రిక తెల్పింది.

"ఒక్కసారి తమ ప్రధానమంత్రిని చూచుకుని మరిపోయిన భారతీయులు ఉత్సాహం ఇంతగా తగ్గిపోవటాన్ని" బట్టి చైనీయులు సాధించిందేమిటో అంచనా వేయవచ్చునని "ఫైనాన్షియల్ టైమ్సు" వ్రాసింది.

లోక్‌సభ చర్చల్లో కలిగిన మార్పేమీలేదనీ, అయితే "శ్రీ నెహ్రూ పాలకు ప్రత్యామ్నాయమేమీ లేకపోయినప్పటికీ ప్రభుత్వంమీద విశ్వాసను తుడిచివేసే అవకాశం మాత్రం లేదని స్పష్టమైందనీ "స్కాట్స్‌మన్" పత్రిక పేర్కొన్నది.

"కొందరు ప్రముఖ కాంగ్రెసు వాదులను పార్టీ కార్యక్రమాల నిర్వహణకు బదలీ చెయ్యటంవల్ల ప్రభుత్వానికి ప్రయోజనం కలిగేదీ లేదీ, లేక గత కొన్ని సంవత్సరాలుగా కాల్పోయిన చోరవను పార్టీ తిరిగి పొందగలిగేదీ లేనిదీ చెప్పటం కష్టమే."

జాతి విచక్షణ

వాషింగ్టన్‌కు లక్షమంది ప్రదర్శకుల పాదయాత్ర

న్యూయార్క్, ఆగస్టు 24: అమెరికాలో జాతివివక్షకు వ్యతిరేకంగా దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి లక్ష మంది నీగ్రోలకు అమెరికన్ నీగ్రోలు, శ్వేతజాతులు, భారీఎత్తున ప్రదర్శనలు జరుపుతూ వచ్చే బుధవారంనాడు వాషింగ్టన్‌కు పోతారు.

మా ప్రదర్శకులు ఆరోజున వాషింగ్టన్ స్మారక చిహ్నంనుంచి సుమారు ఒక మైలు దూరంలోఉన్న లింకన్ మెమోరియల్‌కు పోతారు. తమకు ఉద్యోగాలు స్వాతంత్ర్యము యివ్వాలనీ, పౌరహక్కుల బిల్లును కాంగ్రెసు ఆమోదించాలనీ వీరు కోరుతారు.

దేశంలోని వివిధ నీగ్రోసంస్థలు, ముఖ్యమైన అల్పసంఖ్యాక సంస్థలు, సమాజ చర్చి సంస్థలు, యీ ప్రదర్శనలకు ఏర్పాటుచేశాయి.

ఆంధ్ర ఖాదీ గ్రామోద్యోగ మండలి

కుట్టుపని విభాగం ఏర్పాటుకు నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 28 చొకాగా వచ్చే రెడీమేడ్ దుస్తులకు రాష్ట్రంలో నుంచి గిరాకీ వున్న కారణంచేత, ఆంధ్ర ఖాదీ గ్రామోద్యోగ మండలివారు, ఆ మండలి ఆధీనంలో కుట్టుపని విభాగాన్ని ఒకదాన్ని ఏర్పాటు చేయడానికి నిశ్చయించుకున్నారు.

ఇదువల్ల కొంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించడమేగాక, ప్రజలకు సరసమైన ధరలకు రెడీమేడ్ దుస్తుల లభించే సౌకర్యం ఏర్పడుతుంది.

ఈనెల 22 వ తేదీనాడు రాష్ట్ర ఖాదీ గ్రామోద్యోగమండలి అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి కుట్టుపని విభాగానికి ప్రారంభోత్సవం చేశారు ఈ ఉత్సవాలకు శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో మాట్లాడుతూ శ్రీ తిమ్మారెడ్డి, ఇటువంటి విభాగాలను ఇంకా అధికంగా నెలకొల్పాలని మండలివారు ఆలోచిస్తున్నట్లు పేర్కొన్నారు.

హైద్రాబాదు కార్పొరేషన్

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 25 మేయరు, డిప్యూటీ మేయర్లను ఎన్నుకునేందుకుగాను హైదరాబాదు కార్పొరేషను ఆగస్టు 30 న సమావేశమౌతుంది.

ఈ పదవులకు తమ అభ్యర్థులు ఎవరో మునిసిపల్ కాంగ్రెస్ పార్టీవారు ఆగస్టు 28 న నిర్ణయించుకుంటారు.

ప్రస్తుతం ఈ పదవులకు కాంగ్రెస్ అభ్యర్థులుగా శ్రీ బాబాసాహెబ్ గుప్తా, శ్రీ రామారావు దోకే పేర్లు వినిపిస్తున్నాయి.

సమాజ సేవా మహాసభ

ఆంధ్రశాఖకు అధ్యక్షులుగా ఆర్థికమంత్రి ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 28: భారత సమాజసేవా మహాసభ ఆంధ్రశాఖకు రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షులుగా ఎన్నిక అయినారు. ఆయన నేడు స్త్రీ ఉద్యోగకేంద్రాన్ని, ఆ కేంద్రం తాబ స్టోర్సును దర్శించారు. హైదరాబాదు జిల్లా కలెక్టరు శ్రీ సి. వి. రత్నంగూడా మంత్రితో వున్నారు.

ఈ కేంద్రం అధ్యక్షులు శ్రీమతి రోడ మిస్త్రీ, కార్యవర్గం సభ్యులు శ్రీమతి హిస్మి మన్‌జూర్ ప్రభృతులు ఆయనకు స్వాగతం ఇచ్చారు.

కమ్యూనిస్టు ఆర్థిక కూటమిలో యుగోస్లావియా సహకారం

—కృశ్చేవ్ వెల్లడి

స్లీవిట్. (యుగోస్లావియా) ఆగస్టు 24: సోషలిస్టు కృషి విభజనసరంగంలో యుగోస్లావియా ఇతర ఐరోపా సోషలిస్టు రాజ్యాలకు సన్నిహితం అయిందని సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ నేడు ఇక్కడ తమ ఉపన్యాసంలో ధృవపరిచారు.

స్టీల్ నౌకా నిర్మాణ సంస్థ కార్మికులు నుద్దేశించి ప్రసంగిస్తూ, సోషలిస్టు కృషి విభజనలో పాల్గొనడానికి యుగోస్లావియా ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నదనుకు తాము లనందిస్తున్నామని సోవియట్ ప్రధాని చెప్పారు.

సోషలిస్టు కృషి విభజన విధానం క్రింద "కామెకాన్" (పరస్పరం ఆర్థిక సహాయం చేసుకొనడానికి సోవియట్ కూటమిలో ఉన్న మండలి) లో సభ్యత్వంకల రాజ్యాలన్నిటికీ వాటి శక్తిని, సంపదనుబట్టి పరిశ్రమిక, వ్యవసాయోత్పత్తి, లక్ష్యాలను నిర్ణయిస్తారు.

యుగోస్లావియా కామెకాన్‌లో సంపూర్ణ సభ్యత్వం పొందక పోయినప్పటికీ దానితో ఏదోరీతిలో సంబంధం పెట్టుకోవచ్చునని సోవియట్ ప్రధాని నిన్న డుబ్రోవ్‌నిక్‌కు వచ్చిన సందర్భంలో పుకారు బయలుదేరటం, ఆ వెంటనే నేడు శ్రీ కృశ్చేవ్ ఈ ప్రకటన చేయడం జరిగింది.

సోవియట్ యూనియన్, మరో ఎదు తూర్పు ఐరోపారాజ్యాలు కలిసి 1949 లో కామెకాన్ ఏర్పాటు చేసుకున్నప్పుడు, యుగోస్లావియాకు అందులో సభ్యత్వం నిరాకరించటం జరిగింది. అంతకు ఒక సంవత్సరం క్రితం యుగోస్లావియా కామిన్‌ఫారంనుంచి తొలగింపులు చేసుకొనటమే ఇందుకు కారణం.

శ్రీ కృశ్చేవ్ తమ ఉపన్యాసంలో చైనా నాయకులపేర-పేరుపెట్టి చెప్పకపోయినా-మళ్లీ దాడిచేశారు.

పెట్టుబడిదారీ విధానాన్ని సర్వ భాషలలోనూ నిందిస్తూ దానితో పోటీ సాగిస్తున్నామనీ సామ్యవాదాన్ని నిర్మిస్తున్నామనీ అనుకుంటున్న వారినందరినీ ఆయన విమర్శించారు.

హైద్రాబాదు వార్తలు:

కరీంనగర్ హైదరాబాదులలో 137 మంది మేస్త్రీల తొలగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 25: రిపబ్లిక్ ఎర్క్స్ శాఖలో పని చేస్తున్న తాత్కాలికపు మేస్త్రీలను (టి. ఎమ్‌లు) దాదాపు 137 మంది దాకా కారణంచెప్పకుండా పనిలో నుంచి తొలగించడం జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ తాత్కాలికపు మేస్త్రీల సంఘం సంఘాహోదారుడు డా॥ రాజ్ బహదూర్ గౌడ్ నిన్న వెల్లడి చేశారు

ఈ 137 మందిని రాష్ట్రంలోని రెండు జిల్లాల్లో తొలగించడం జరిగిందని, ఆజిల్లాలు కరీం నగర్, హైదరాబాదులని గూడా ఆయన తెలియజేశారు.

ఈ విషయాన్ని గూర్చితాను దర్యాప్తు చేయగా, వారికి ఇది ఇట్లా జరుగుతున్నట్లు తెలియకుండానే ఇది అంతా జరిగినట్లు తేలిందని, దీనిని చూడగా ఈరకం ఉద్యోగుల బ్రతుకులతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చెలగాటం ఆడుతున్నట్లు వ్యక్తం అవుతున్నదని గూడా డా॥ గౌడ్ పేర్కొన్నారు.

హైకోర్టు ప్రెస్ వర్కర్ల సంఘం

హైకోర్టుప్రెస్ వర్కర్ల యూనియన్ వారి రెండవ వార్షిక సమావేశం నేడు జరిగింది ఈ సమావేశంలో ఈ యూనియన్ అధ్యక్షులుగా శ్రీ జి సంజీవరెడ్డి ఎన్నికలయినారు ఉపాధ్యక్షులుగా శ్రీ ఎస్. జి. రామస్వామి ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎస్. ఓబియన్, సంయుక్త కార్యదర్శిగా శ్రీ ఓ ఎస్. ప్రకాశరావు, కోశాధికారిగా శ్రీ ఎస్. వెంకటేశ్వరరావులు ఎన్నిక అయినారు.

బొగ్గు సరఫరాలకు దరఖాస్తులు

హైదరాబాద్, ఆగస్టు 22: 1964 జనవరినుంచి డిశంబరువరకు బొగ్గు సరఫరాల కేటాయింపుకొంకు పెట్టుకునే దరఖాస్తులు హైదరాబాదులోని కంట్రోలు పరుకుం డైరెక్టరు కార్యాలయానికి 1963 సెప్టెంబరు 15 వ తేదీలోగా చేరాలని రాష్ట్ర ప్రాధాన్య (క్రమంలోని బొగ్గు వాడకం దార్లందరికీ తెలియబడుతున్నది. దరఖాస్తులపై ఒక రూపాయి కోర్టుఫీజు స్టాంపును అంటించాలి.

జిల్లాలలో వాడకందార్లు, తమ దరఖాస్తులను ఆయా జిల్లాలలోని పరిశ్రమలు, వాణిజ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టరుద్వారా దాఖలుచేయాలి.

హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలవారు తమ దరఖాస్తులను హైదరాబాదు, అబిడ్ రోడ్డులోని కంట్రోలు పరుకుం డైరెక్టరు కార్యాలయానికి నేరుగా పంపవచ్చు.

ఇటిక కాల్చడానికి షేర్‌కోత్‌ను మాత్రమే సరఫరా చేస్తారు. కనుక ఇలాంటి బొగ్గు కావల్సినవారు తమ దరఖాస్తులను, ఇటిక బట్టీలు కాల్చుకోవడానికి మునిసిపాలిటీ లేదా పంచాయతీ ఇచ్చిన లైసెన్సుకు జతపరచి పంపుకోవచ్చు దరఖాస్తులపై ఒకరూపాయి కోర్టుఫీజు స్టాంపును అంటించాలి,

సున్నపు బట్టీలకై బొగ్గు కావలసినవారు దరఖాస్తులను నిర్ణీతఫారాలపై వ్రాసిపంపించవలసి వుంటుంది. ఈ ఫారాలను హైదరాబాదులోని పరిశ్రమలు, వాణిజ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు కార్యాలయం నుండిగానీ, కంట్రోలు పరకుల డైరెక్టరు కార్యాలయం నుండిగానీ పొందవచ్చును.

దరఖాస్తుపత్రంతోపాటు, 1963-64 సం. కాలానికి తవాసిల్దార్లు జారీచేసిన పేరియొన రైజ్ రాయల్టీ సర్టిఫికేటును నూ 1963-64 సం. కాలానికి మునిసిపాలిటీగాని, పంచాయతీగాని జారీచేసిన సున్నపుబట్టీ లైసెన్సునూ జతపరచవలసి వుంటుంది.

దరఖాస్తులు ఆగస్టు 15 వ తేదీ తరువాత చేరినా రూ 1 ఖరీదుగల కోర్టుఫీజు స్టాంపును అంటించకున్నా, అవసరమైన సర్టిఫికెట్లను జతపరచకున్నా వాటిని పరిశీలించడం జరగదు.

ఇందుకు సంబంధించిన విషయాలను వివరంగా తెలుసుకోదలచినవారు హైదరాబాదులోని కంట్రోలు పరకుల డైరెక్టరు కార్యాలయంనుండిగాని, పరిశ్రమల, వాణిజ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు కార్యాలయంనుండిగాని పొందవచ్చును.

కేరళలో బస్సు రవాణా పరిశ్రమ

క్రమంగా జాతీయం చేయబడుతుందని శ్రీ శంకర్

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25: కేరళ రాష్ట్రమున కొచ్చిలో న

రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిలో అభివృద్ధి

కేంద్రము, రిజర్వు బ్యాంకు అవలంబించిన చర్యల ఫలితం

న్యూఢిల్లీ, ఆగస్టు 26:

కేంద్ర ఆర్థికశాఖ, భారత రిజర్వుబ్యాంకు తీసుకున్న చర్యల ఫలితంగా రిజర్వుబ్యాంకినుంచి రాష్ట్రప్రభుత్వాలు హద్దులకు మించి నిధులు తీసుకోవడం చాలావరకు తగ్గినదని తెలుస్తున్నది.

ప్రస్తుతం నిరాష్ట్రప్రభుత్వమూ రిజర్వుబ్యాంకినుంచి అనుమతిలేని ఖాతాపరంగా ఓవర్‌డ్రాఫ్ట్ తీసుకొనవుండలేదు. నిర్వచించబడిన పరిమితులలో ఓవర్‌డ్రాఫ్ట్ తీసుకొనేందుకు మామూలుగా అనుమతి వుండనేవుంటుంది.

గత కొలది సంవత్సరాలలో కొన్నిరాష్ట్రాలు అదేపనిగా రిజర్వుబ్యాంకునుంచి హద్దులకు మించి డబ్బు తీసుకొనడం జరిగింది. వాటి ఆర్థికపరిస్థితి కేంద్రానికి కొంత ఆందోళన కలిగించింది. ప్రణాళికల అమలుకు రాష్ట్రప్రభుత్వాలు అవసరనిధులను సమకూర్చుకోలుగుతవనుకొన్నారు. కాని అది సాధ్యపడక పోయేసరికి రాష్ట్రప్రభుత్వాలు చిక్కుల్లో పడ్డట్టు తెలుస్తున్నది.

ఎప్పటికప్పుడు ఎంస్థితిని ఆయారాష్ట్రప్రభుత్వాలతోను, ప్రణాళికాసంఘంతోను కలసి సమీక్షలోకనం చేస్తూనేవున్నారు.

ఆర్థికపరిస్థితిని అభివృద్ధిపరచుకొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు అనుసరించవలసిందని రాష్ట్రాలనుకోరడం కూడా జరిగింది.

న్యాయమూ, సమంజసమూ అని తోచిన సందర్భాలలో కేంద్రప్రభుత్వమే ఆదనపు సహాయానికి ముందుకు వచ్చింది.

కాగా తమ పరిపాలనకు లోబడే వ్యయం చెయ్యవలసిందని రాష్ట్రప్రభుత్వాలకు ఎప్పటికప్పుడు సలహాయిస్తూ వున్నారు బడ్జెట్ లోట్ల భర్తీకి రిజర్వుబ్యాంకుని దేవురించవలడనుకూడా సూచించారు. రిజర్వుబ్యాంకి, తన ప్రణాళికబట్టి ఈ లోట్లభర్తీ బాధ్యత వహించజాలదు.

తాత్కాలికపు అరుగులేమైనా వస్తే రాష్ట్రప్రభుత్వాలు కేంద్రప్రభుత్వాన్నే సహాయం కోరవలసి వుంటుంది.

తాత్కాలికపు చిక్కులుకాక ఆదాయానికి వ్యయానికి తీవ్రవ్యత్యాసం ఎక్కువకాలం వుండగలపక్షంలో రాష్ట్రాలు తమకుతామై అదనపు ఆదాయమార్గాలు చూసుకొని పొదుపు పాటించి ఆర్థిక విషయాలలో కఠినక్రమశిక్షణ తీవ్రపరుచుటలు విధించుకోవలసి వుంటుంది.

రోజువారీ అవసరాలకు రాష్ట్రప్రభుత్వాలు రిజర్వుబ్యాంకి కరెన్సీకేంద్రానుంచి తీసుకొచ్చు. కేంద్రప్రభుత్వము, ఇతరరాష్ట్రాలు చేసిన సప్లయిలకు, నిర్వహించిన ఇతర కార్యక్రమాలకు (బెంగళీలలో సబ్‌బెజరీలలో రిజర్వుబ్యాంకు సెంట్రల్ అకౌంట్స్ జనీసులు రాష్ట్రప్రభుత్వ ఖాతాలో కొన్ని ఖర్చులు చేర్చబడుతవి.

ఈ లావాదేవీలన్నీ కొద్దిరోజులకుగానీతేలవు. రాష్ట్రప్రభుత్వాల జమాఖర్చుల పట్టిక తయారైతే కాని ఎవరెవరు ఎంత తరుగులో వున్నారో, మిగులులో వున్నారో, తెలియదు

ఒక్కొక్కప్పుడు అనుకోకుండానే రాష్ట్రప్రభుత్వాలకు మైనస్ బ్యాలెన్స్ (తరుగు) వుండవచ్చు. అనగా ఓవర్ డ్రాఫ్ట్ కావచ్చు.

సాంకేతికంగా ఆట్టిది రాష్ట్రప్రభుత్వాలకు, రిజర్వుబ్యాంకుకు కల ఒప్పందాలకు విరుద్ధం. భారత రిజర్వుబ్యాంకి చట్టం నిబంధనలకుకూడా అది భిన్నం. స్వల్పకాలికపు ఓవర్ డ్రఫ్ట్‌లు తాత్కాలికపు ఇబ్బందులవల్ల ఏర్పడి వుండవచ్చు. కాని దీర్ఘకాలంపాటు అవి వుండేటట్లయితే రాష్ట్రప్రభుత్వాల బడ్జెట్‌లో లోపములు అవి సూచిస్తవి.

భారత రిజర్వుబ్యాంకి చట్టం 21 (ఏ) సెక్షనుప్రకారం రిజర్వుబ్యాంకు ఏ రాష్ట్రప్రభుత్వంతోనయినా ఒక ఒప్పందం ఏర్పాటు చేసుకొని దానిపరంగా దేశంలో బ్యాంకింగ్ వ్యవహారాలు చూడవచ్చు.

ఈ వీలుబట్టి జమ్మూ, కాశ్మీర్‌తప్ప దేశంలోని అన్నిరాష్ట్రాల ప్రభుత్వాలు రిజర్వుబ్యాంకితో ఒప్పందాలు చేసుకొన్నవి. దాని ప్రకారం ప్రతి రాష్ట్రప్రభుత్వం రిజర్వుబ్యాంకి ఖాతాలో కనీసపు మొత్తం (మినిమమ్ బ్యాలెన్స్) వేసి వుంచుకోవాలి. అమొత్తానికి రెట్టింపు అడ్వాన్సులుగా రాష్ట్రప్రభుత్వాలు పొందవచ్చు. భారతప్రభుత్వపు సెక్యూరిటీలను కుదువబెట్టి అదనపు అడ్వాన్సుల పొందే వీలు గూడా వుంది.

భారత రిజర్వుబ్యాంకి చట్టం 17 (5) సెక్షనుక్రింద ఈ అడ్వాన్సులను రాష్ట్రప్రభుత్వాలు మూడునెలలోపల తిరిగి చెల్లించవలసి వుంటుంది.

అమెరికా రవాణా విమానాల సిబ్బంది భారత్ ప్రశంస

న్యూఢిల్లీ, ఆగస్టు 24: సి-130 అమెరికా రవాణా విమానాలదళం ఇక్కడ పనిచేసినప్పుడు, ఆ దళం సిబ్బంది ప్రదర్శించిన అత్యుత్తమ కార్యదీక్షను భారతదేశం ప్రశంసిస్తున్నట్లు రక్షణశాఖ కార్యదర్శి శ్రీ పి.వి. ఆర్. రావు అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్‌ద్వారా అమెరికా ప్రభుత్వానికి తెలియజేశారు.

ఈ విమానదళం వచ్చేవారం ప్రారంభంలో భారతదేశంనుంచి బయలుదేరి వెడుతోంది. ఈనేల చివరిసరికా ఇనిమిద అడక్ వెళ్లి వచ్చింది.

గత సంవత్సరం నవంబరు మాసంనుంచి ఈ రవాణా విమానాలు అడక్, లేహ్‌లోని అగ్రస్థావరాలకు అత్యవసర సరఫరాలు చేరవేస్తున్నాయి.

స్వతంత్ర సంస్థగా ఆకాశవాణి మార్పు

ఇది తగినసమయం కాదని డా॥ గోపాలరెడ్డి

న్యూఢిల్లీ, ఆగస్టు 25: భారత ఆకాశవాణిని స్వయంనిర్ణయాధికారంగల సంస్థగా చేసే విషయాన్ని పరిశీలించేందుకు ఒక సంఘాన్ని నియమించాలన్న సూచనను గత గురువారం రాజ్యసభలో బ్రాడ్‌కాస్టింగ్ సమాచార శాఖలమంత్రి డా॥ బి. గోపాలరెడ్డి నిరాకరించారు

అలాంటి సంఘాన్ని నియమించడానికి ఇది తగినసమయం కాదని, ఆకాశవాణి స్వయంనిర్ణయాధికారంగల సంస్థగా చేయబడితే దానిపై పార్లమెంటుకున్న అజమాయిషీ చాలావరకు పోతుందని డా॥ గోపాలరెడ్డి చెప్పారు. శ్రీ ఎ. ఎం. తారీఖ్, శ్రీ ఎ. హెచ్. శామ్యూల్‌గారు సమాధానమిస్తూ, ప్రస్తుతము ఆకాశవాణి విస్తరణ కార్యక్రమము అమలు జరుగుతున్నదని ఆకాశవాణి లోటు బడ్జెట్‌పై నిర్వహించబడుతున్నదని, విస్తరణ కార్యక్రమం పూర్తి అయినప్పుడు బహుశః ఆకాశవాణిని స్వయం నిర్ణయాధికారం గల సంస్థగా మార్చే విషయమై ఆలోచించేందుకు కమిటీ నియామకం విషయము ఆలోచించ వచ్చునని డా॥ గోపాలరెడ్డి చెప్పారు.

అంతకు ముందు ఉపమంత్రి శ్రీ శ్యామ్‌నాథ్ శామూయల్‌కు సమాధానమిస్తూ ఆకాశవాణిని స్వయంనిర్ణయాధికారంగల సంస్థగా మార్చడం లాభదాయకంగా వుండదని భావించబడినదని చెప్పారు. ఆకాశవాణి శ్రోతలు ఎక్కువగా రేడియో లైసెన్సులు తీసుకు చెల్లించి ఆకాశవాణి బడ్జెట్ లోటును పూర్తిగా తొలగించ వచ్చునని డా॥ గోపాలరెడ్డి చెప్పారు. ఈలోటు తీర్చుకోడానికి ఆకాశవాణి ప్రసారాలలో వాణిజ్య కార్యక్రమాలను ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదన విరమించినట్టు స్పష్టం చేశారు.

చైనాముష్కరుల దౌర్జన్యం: భారత జవాన్ల ధైర్యం

ప్రధానికి పంజాబీలో పద్యసంపుటి బహూకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 25: చైనాదురాక్రమణ, చైనీయులమోసం, మన జవాన్లు, ప్రజలధైర్య సాహసాలపైన పంజాబీభాషలో వ్రాయబడిన పద్యరచనల సంపుటిని పంజాబీ సమీక్షనభ అధ్యక్షుడు శ్రీ గయానీ గురుముఖ్ సింగ్ ముసాఫిర్ నిన్న ప్రధాని నెహ్రూకు బహూకరించారు. తమకు అంకితము చేయబడిన వున్న కొన్ని పద్యాలనెహ్రూ స్వీకరిస్తూ, "ఇది పంజాబీలు నాకు ఇచ్చిన ఉత్తమ బహుమతి" అన్నారు. ఈ పుస్తకంపేరు 'రాష్ట్రనాద్'.



స్కాట్లండులోని ఎడింబరోలో జరుగుతున్న సంగీతసభలలో వేదికమీద శ్రీ మెహూదీమెనూహిన్, డాక్టర్ నారాయణమీనన్ (మధ్యను వీణతో వున్నవారు) భారత సంగీతాన్నిగురించి జరిగిన గోష్ఠిలో పాల్గొన్న శ్రీ నారాయణమీనన్‌ను శ్రీ మెనూహిన్ సభికులకు పరిచయం చేశారు.

చైనాతో కలిసి పాకిస్తాన్ కుట్ర

భారత్ ఆరోపణలకు పాక్‌మంత్రి ఖండన

ఢాక్కా, ఆగస్టు 24: భారతదేశం మీద చైనా కొత్తగా దాడిజరిపే విషయమై పాకిస్తాన్ చైనాతోకలిసి కుట్రపన్నుతోందనే దుష్ప్రచారాన్ని పాకిస్తాన్ వార్తాప్రసార సమాచారశాఖ మంత్రి శ్రీ ఖాన్ సబూర్ గేదు ఖండించారు.

శ్రీ సబూర్ గేదు రావల్పిండికి బయలుదేరి వెళ్ళేముందు ఢాక్కా విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ, భారతదేశం పరోక్షంగా కేవలం అర్థరహితమైనవనారు.

పాకిస్తాన్ శాంతిని కోరేదేశమని గతంలో దాని చర్యలవల్ల ప్రపంచానికి నిరూపితం అయిందని, మరోదేశంమీద దురాక్రమణ జరిపే ఉద్దేశ్యం దానికి లేనేలేదని ఆయన చెప్పారు.

అస్సాం, త్రిపురాలనుంచి పాకిస్తానీ ముస్లింల తరలింపును గూర్చి ప్రస్తావించి, భారతీయ ముస్లింలను గెంటివేస్తున్నారంటూ గతంలో పాకిస్తాన్ చేసిన అరోపణను ఆయన పునశ్చరణ చేశారు. భారత ప్రభుత్వం ఈపని (భారతీయ ముస్లింలను గెంటివెయ్యటం) మానుకుని పాకిస్తాన్‌తో స్నేహపూర్వకమైన ఒప్పందానికి రావాలన్నారు.

వెనుకబడిన వర్గాల సంక్షేమ పథకాలు

చతుర్థ ప్రణాళికకు సిఫారసులు

న్యూఢిల్లీ, ఆగస్టు 24 చతుర్థ ప్రణాళికకు సంబంధించిన వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యక్రమాలను రచించే కార్యవర్గం నేడిచట తొలి సమావేశాన్ని జరిపింది

నవంబరు నాటికి తాత్కాలిక నివేదికను సమర్పించవలసిందిగా దేశీయాంగశాఖ ఈ వర్గాన్ని కోరింది. నివేదికలో చతుర్థ ప్రణాళిక కార్యక్రమాలను మాత్రమేగాక తృతీయప్రణాళిక శేషభాగంలోని పథకాలను త్వరితగతిని సామర్థ్యంతో నిర్వహించే సూచనలను కూడా యిస్తారు.

తుది నివేదిక వచ్చేఏడాది మార్చినాటికి తయారుకావచ్చు ననుకుంటున్నారు.

నేటి సమావేశంలో మాట్లాడుతూ ప్రణాళికాసంఘం సభ్యుడు డా. వి. కె. ఆర్. వి. రావు వెనుకబడిన తరగతుల సమస్యను గురించి పరిశోధన జరిపేవారు, శిక్షణ పొందేవారను ప్రణాళికాసంఘం త్వరలో సమావేశపరచా లనుకుంటున్నదని తెల్పారు.

వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యక్రమాలలో పనిచేయటానికి ఉపాధ్యాయులకు శిక్షణయిచ్చే ప్రతిపాదన గురించికూడా వారు ప్రస్తావించారు.

నార్వేలో గెర్ హార్డ్‌సన్ మంత్రివర్గ పతనం

28 ఏళ్ళ లేబర్‌పార్టీ పరిపాలన అంతం

ఓస్లో, ఆగస్టు 23: శ్రీ ఐనార్ గెర్ హార్డ్‌సన్ నాయకత్వంక్రింద పని చేస్తున్న నార్వే లేబర్ ప్రభుత్వం నేటిరాత్రి పడిపోవటంతో, 28 సంవత్సరాలనుంచి నిరంతరాయంగా కొనసాగుతున్న లేబర్‌పార్టీ పాలన అంతమైంది.

నాలుగు సోషలిస్టేతర పక్షాలు ప్రతిపాదించిన విశ్వాస రాహిత్య తీర్మానం నెగ్గటంతో ప్రభుత్వం పడిపోయింది. నూతనపక్షానికి నేతగా సోషలిస్టు పీపుల్స్‌పార్టీ సభ్యులిద్దరు ఈ తీర్మానాన్ని బలపరిచారు తీర్మానానికి అనుకూలంగా 76 ఓట్లు, ప్రతికూలంగా 74 ఓట్లు వచ్చాయి.

శ్రీ గెర్‌హార్డ్‌సన్ వయస్సు 66 సంవత్సరాలు యుద్ధానంతరం ఒక్కనాలుగేళ్లు మినహా ఇంతవరకూ ఈయన ప్రధానమంత్రిగా ఉంటూ వచ్చారు. రేపు ఈయన తమమంత్రివర్గం రాజీనామాను, రాజుగారికు అందజేస్తారు లేబరుపార్టీ నాయకత్వంక్రింద మిశ్రమమంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే బాధ్యతను కన్సర్వేటివ్ పార్టీనాయకుడు శ్రీ జాన్‌లిన్‌కు అప్పగించవలసిందిగా శ్రీ గెర్‌హార్డ్‌సన్ రాజును కోరవచ్చునని తెలుస్తోంది.

కొత్త ప్రభుత్వం సోషలిస్టేతర ఏడుపార్టీల సంకీర్ణం కావచ్చు ఇందులో వారుగురు అన్సర్వేటివ్ పార్టీ సభ్యులు, నలుగురు అగ్రేరియన్ సెంటర్‌పార్టీ సభ్యులు, ముగ్గురు లిబరల్ సభ్యులు, ముగ్గురు క్రిస్టియన్ పీపుల్‌పార్టీ సభ్యులు ఉండవచ్చు ననుకుంటున్నారు.

కమ్యూనల్ జి. ఓ. కోసం ఆందోళన

11 మంది సభ్యులతో సంఘం ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 26: సంజీవయ్య మంత్రివర్గం ప్రకటించిన కమ్యూనల్ జి.ఓ. అమలు జరిగేటు మాచేందుకుగాను ఆంధ్రప్రదేశ్‌లోని వెనుకబడివున్న జాతుల సమాఖ్యలాలుకు మహాసభలో మొన్న 24 వ తేదీనాడు 11 మంది సభ్యులతో ఒక సంఘం ఏర్పాటు చేయబడింది. ఈ సంఘం అధ్యక్షులో కమ్యూనల్ జి. ఓ. అమలుకోసం ఆందోళన జరుగుతుంది.

ఈ వెనుకబడిన జాతుల మహాసభను శ్రీ నాగప్ప ఏర్పాటుచేశారు. ఇది శ్రీ వేమ కూర్మయ్య అధ్యక్షతను జరిగింది దాదాపు 60 మంది ప్రతినిధులు ఈ సభకు హాజరైనారు శ్రీ గౌతు లచ్చన్న, శ్రీ జె. హెచ్ కృష్ణమూర్తి, డా॥ ప్రకాశం, హాజీ అబ్దుల్ రతీఫ్‌ఖాన్ శ్రీ ప్రేమకుమార్, శ్రీ నానాదాస్ ప్రభృతి నాయకులు గూడా ఈ సభకు వచ్చారు.

నేపాల్-భారత్‌ల సాన్నిహిత్యం

ఈ 27 న నేపాల్ దంపతుల రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 25 నేపాల్‌రాజు శ్రీ మహేంద్ర, రాణి శ్రీమతి రత్న ఈనెల 27 న భారత్‌కు వస్తున్నారు; 12 రోజులు వుంటారు, 16 నెలల్లో నేపాల్ రాజు రెండవ తూరి భారత్‌ను సందర్శించడం ఉభయదేశాల సాన్నిహిత్యానికి మాచకమని పరిశీలకులు భావిస్తున్నారు.

2 దేశాల్ప్రతీకం ఉభయదేశాలమధ్య సంబంధాలు బెడిసిపుండినవి. బెడిసిపోయిన సంబంధాలను సరిచేసుకునే దుకుగాను గత 16 నెలల్లో నేపాల్ విదేశాంగమంత్రి డా॥ తులసీగిరి భారత్‌ను సందర్శించారు. ఇందుకు బదులుగా భారతదేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, భారతసైన్యానికి జనరల్ జె. ఎన్. చౌధురి నేపాల్ సందర్శించారు. ఈపర్యటనలు, నేపాల్ రాజు. నేపాల్ నాయకులతో శ్రీ శాస్త్రి జరిపిన సంప్రతింపులు ఉభయదేశాలమధ్య సదవగాహన ఏర్పడటానికి దోహదం చేశాయి.

హోంగార్డులకు ప్రత్యేక సెలవు

మదరాసు, ఆగస్టు 25: హోంగార్డు దళంలో చేరిన ప్రభుత్వోద్యోగులకు రక్షణకు పిలిచినప్పుడు వారికి ప్రత్యేక సెలవు—కాజువల్ లీవ్ — మంజూరుచేయనున్నదని మదరాస్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది. మామూలు సెలవునుంచి దీనిని తగ్గించరు.

ఉపాధ్యాయులకు మూడు "అడ్వాన్సు ఇంక్రిమెంట్లు"

రాష్ట్రవిద్యాశాఖ ఉత్తర్వు: "గ్రేడు"లలోగూడా మార్పులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 25: రు 90-200 వేతనపుస్కేలులో 1-11-1961 ముందు నుండి పనిచేస్తున్న ట్రైనింగు పొందిన పట్టభద్రులైన ఉపాధ్యాయులకు రు 130-250 గ్రేడులో మూడుఅడ్వాన్సు ఇంక్రిమెంట్లను అనగా రు 145 లను యివ్వాలని ఆదేశిస్తూ రాష్ట్రప్రభుత్వం ఒక సర్క్యులర్‌ను విడుదల చేసింది.

నిన్న ఇచట సమిష్టిసిబ్బంది సంఘం సమావేశమైనప్పుడు ఆర్థిక కార్యదర్శి శ్రీ అబ్బాస్ ఈ విషయాన్ని వెల్లడిచేసినట్టు తెలుస్తున్నది.

సమావేశానికి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ అధ్యక్షత వహించారు.

సిబ్బంది ప్రతినిధులుగా శ్రీయుతులు రామచంద్రారెడ్డి, యోగీంద్ర, రామయ్య (రాష్ట్రోపాధ్యాయులసమాఖ్య), ఏ శ్రీరాములు (ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం), సురేంద్రనాథ్, కన్నప్ప (కేంద్ర ఎన్. జి. ఓ. ల సమాఖ్య), భద్రయ్య, ఇస్మాయిల్ (4 వ తరగతి ఉద్యోగుల సమాఖ్య)

ఉద్యోగ సంఘాల కార్యనిర్వాహకులు సారాదదవుల్లో ఉన్నంతకాలం తాలూకాస్థాయి నుండి మీదికి బదిలీచేయరాదని సమావేశసభ్యులు భావించారు. ప్రభుత్వోద్యోగులకు వైద్యచికిత్స కయ్యే సొమ్మును ముందుగా యిచ్చేపద్ధతిని తిరిగి ప్రవేశపెట్టాలనికూడా వారు భావించారు.

జిల్లాపరిషత్‌లు, సమితులకుకూడా ఈ పద్ధతిని విస్తరించాలనే అభ్యర్థనను పరిశీలిస్తామని ఆర్థికకార్యదర్శి హామీయిచ్చారు

ఉపాధ్యాయ వృత్తికి వృత్తి విద్యల స్థాయి

ప్రభుత్వం ఉపాధ్యాయవృత్తిని ఇంజనీరింగ్, వైద్యంవంటి ఇతర వృత్తి విద్యలతో సమానమైనదిగా గుర్తించాలని నిన్న స్వయంప్రతిపత్తి సంస్థ బి.ఇడి. కోర్సు సమాఖ్య, ప్రభుత్వ శిక్షణా కళాశాల, వారు జరిపిన వీడ్కోలు సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయుల మధ్య ఆశాంతిని రేపుతున్న ప్రధానాంశాలు వ్యవహారాల్లో జరుగుతున్న జాప్యం, సదా మారుతున్న నిబంధనలు, బదిలీలు, ప్రమోషన్ల విషయాలలో తగు సమాధానం అనుసరించకపోవటం మున్నగునవి ఆ సమావేశంలో వక్తలు వెల్లడి చేశారు.

సమావేశాన్ని జమీసాన్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. వి. రామకృష్ణారావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు వి. పి రాఘవాచారి ఎం ఎల్, సి; కె. రామచంద్రారెడ్డి, కె. వి. యోగీంద్ర ఆనందరావు తోటా ప్రభృతులు ప్రసంగించారు

సంతీస్త బి. ఇడి. కోర్సు సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎం. సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ ఎం. ఫ్రాన్సిస్, కోశాధికారి శ్రీ యాదయ్య తదితరు కార్యవర్గ సభ్యులు అతిథులను ఆహ్వానించారు.

నాసర్ ఆరిఫ్ మంతనాలు

విఫలమయ్యే సూచన

కైరో, ఆగస్టు 24: ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్ ఇరాక్ అధ్యక్షుడు శ్రీ ఆరిఫ్ కొనసాగిస్తున్న రాజీ చర్చలు ఏమాత్రం ఫలప్రదం కాలేదనీ, వారు ఒక ఒప్పందానికి రాగలుగుతారన్న ఆశబొత్తిగా కనిపించడం లేదనీ ఆ చర్చలకు సన్నిహితులైన వారు నేడు తెలియజేశారు.

ఈజిప్టు, ఇరాక్ సిరియాలతో ఒక సమాఖ్య ఏర్పాటు చేసుకొనడానికి లోగడ కుదిరిన ప్రయత్నాన్ని పునరుద్ధరించు కునేందుకు, ప్రస్తుతం సిరియా, ఇరాక్‌లలో అధికారంలో ఉన్న బాత్ పార్టీలతో కైరో ప్రభుత్వం రాజీపడేందుకు ఈ చర్చలకు పూనుకొనటం జరిగింది. ఇంత వరకూ మొత్తం 13 గంటలపాటు చర్చలు కొనసాగాయి.

మీకు చాలా ఉపయోగం

పటిక వేడిచేసి తేలు కుట్టినచోట అంటించితే వెంటనే బాధ పోతుంది. నిత్యజీవితాని కుపయోగించే ఇలాంటి 200 అద్భుత రహస్యాలు 'చేతిపనులు' పుస్తకంలో ఉన్నాయి. అతి చౌకగా మంచిబలానికి, పిప్పిపంటి పోటుకి, మొటిమలకు, మూలశంకకు శరీర నొప్పులకు, నరాల బలహీనతకు, గుండె బలానికి, వాతాన్ని పోగొట్టే వి, ఇలాంటి వెన్నో నులువుగా, స్వంతంగా చేసుకొనే పద్ధతు లందున్నాయి. ఇంకా అత్తర్లు, తల నూనెలు, సబ్బు, స్నో, టూత్ పేస్టు, పౌడర్లు మొదలయినవన్నీ చేసేపద్ధతు లున్నాయి. 'చేతిపనులు' అనే ఈ పుస్తకం చాల ఉపయోగమైనదిగా ఉన్నదని 3-8-52 ఆంధ్రప్రభ వ్రాసింది. వెల రు. 3-50 నా॥ పై. పోస్టు ఖర్చులు ఉచితం. ఇది క్రిందిచోట మాత్రమే దొరుకును. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు వ్రాస్తే వి పి. పోస్టులో వెంటనే మీకుకూడా ఒక పుస్తకం పంపబడును.

మీ పొట్టకు చల్లదనమును
పేకూర్చుటకు

పైత్యము
గుండెల్లో మంట
విరోచన బద్ధకము
మాన్పుటకు

బి.ఐ.
మిల్క్ ఆఫ్
మెగ్నీసియా

నత్వర పైత్యనాశిని, నెమ్మదైన విరోచనకారి

పెద్దలకు పిల్లలకు
గూడా మంచిది

బెంగాల్ ఇమ్యూనిటీ కంపెనీ
లిమి

మీ పొలంలో ఫాస్ఫేటు కొరతను భర్తీచేస్తే పలసాయం తగినంతగా పెరుగుతుంది. కొఠారీవారి 'గుఱ్ఱము' మార్కు సూపర్‌ఫాస్ఫేటు తప్పనినరిగా కావలసిన ఫాస్ఫేటు మూల పదార్థాన్ని సరఫరా చేస్తుంది. ఎక్కువగా పుష్టిని కల్గించే పదార్థాలు చేరి ఉండడంచేత ఇది మొక్కల వేళ్ళకు బలాన్ని కల్గించడానికి, మొక్కలు త్వరగా ఏపుగా పెరగడానికి, పలసాయం అనేక రెట్లు పెరగడానికి సహకరిస్తుంది.

కొఠారీవారి సూపర్‌ఫాస్ఫేటు రేణువులుగా దొరుకుతుంది. ఇది గడ్డకట్టనివ్వదు. నిర్భయంగా నిల్వ చేయవచ్చు. నాగటిచాలులో సుళువుగా చేరి వృథాగా ఎగిరిపోనీయకుండా సమంగా చల్లడానికి సహకరిస్తుంది.

మీ పొలంలో పాతు ఉంది

కొఠారీవారి 'గుఱ్ఱము' మార్కు
సూపర్‌ఫాస్ఫేటుతో మీ పొలంలోని అదనపు
సౌభాగ్యాన్ని అనుభవించండి

తయారీ:
బ్లూ మౌంటెన్ ఎస్టేట్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
ఓరియంటల్ బిల్డింగ్స్, ఆర్మీనియన్ స్ట్రీటు, మద్రాసు-1

IW1-KS-BIP-2193

భారత మైకా వ్యాపారానికి పెద్ద నష్టం: గనుల మూత

విదేశాలలో ధర పడిపోయిన ఫలితం

కలకత్తా, ఆగస్టు 25: మైకా ఎగుమతులవల సంపాదన 1961-62 లోరు 10 66 కోట్లుకాగా, 1962-63 లోరు 10.54 కోట్లకు పడిపోయిందని మైకా ఎగుమతుల అభివృద్ధిమండలి అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. సేన్ నిన్న ఇక్కడ చెప్పారు

1961-62 లో 2 85 కోటి కిలోగ్రాముల మైకా ఎగుమతిచేస్తే 1962-63 లో 3 44 కోట్ల కిలోగ్రాముల మైకా ఎగుమతి చేయడం జరిగిందనీ, అయినా ఈ ఎగుమతులవల్ల వచ్చే సంపాదన పడిపోవడానికి కారణము భారతీయ మైకాధర పడిపోవడమేనని, ఫలితంగా దేశంలో 30 శాతం మైకా గనులు మూసివేయబడినవని, చాలా గనులు పనిచేయడం లాభదాయకంగా లేకుండా పోయిందని శ్రీ సేన్ మైకా ఎగుమతుల అభివృద్ధి మండలి వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

అమ్మకంకోసం ఏజెంట్‌కు అప్పగించే నిమిత్తము మైకాను ఎగుమతి చేయడానికి నిషేధించాలని, మైకా పరిశ్రమకు స్థిరత్వము చేకూరేవిధంగా మైకాకు కనీస ఎగుమతిధరను నిర్ణయించాలని మైకా ఎగుమతుల అభివృద్ధి మండలి ప్రభుత్వానికి సూచించింది.

కేంద్ర అంతర్జాతీయ వాణిజ్య మంత్రిత్వశాఖకు చెందిన శ్రీ పి. సి. నందా మాట్లాడుతూ, కస్టమ్స్‌డ్యూటీలో ప్రతికదికన మైకా ఎగుమతి చేయడాన్ని నిషేధించడానికి కేంద్రప్రభుత్వము సూత్రప్రాయంగా విన్నయించిందని వివరించారు. పీడకు ఎత్తడాన్ని దుర్వినియోగపరచకుండ పరిశీలించడం, నాణ్యతను కాపాడే చేయడంలాంటి చర్యలు తీసుకున్నప్పుడు మాత్రమే కేంద్రప్రభుత్వ నిర్ణయము అమలు పరచడము సాధ్యపడుతుందని శ్రీ నందా చెప్పారు. మైకా ఎగుమతులపై 10 శాతము మేరకు, మైకా పరిశ్రమకు అవసరమైన యంత్రాలు, విడిభాగాలు దిగుమతి చేసుకోవడానికూడా ఆరుశాతం వెల్లడించారు

దుక్కి ఇనుము సప్లయి దిగుమతి తప్పదు

కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 23 వివిధ రాష్ట్రాలకు దుక్కి ఇనుము సప్లయి పరిస్థితి హీనంగా వున్నదనీ, కొంతయినా దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం సంకల్పించి దని ఉక్కు—భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో వెల్లడించారు. కేటాయింపుల పద్ధతి కూడా వుపక్రమించ దంచామని చెప్పారు రాష్ట్రాలలో పౌండ్రీలకు కొంచెం ఎక్కువచేసే అభిప్రాయం వున్నదన్నారు 1963-64 లో అన్ని రాష్ట్రాలకు ఫౌండ్రీ గ్రేడ్ ఇనుము న్యాయమయిన కోటా ప్రకారం లభించగలదని హామీచిన్నారు. ప్రభుత్వ బేరాలు తీసుకుని రైల్వే స్లీపర్స్ వగయిరా నిర్మించే ఫౌండ్రీలకు తగిన కేటాయింపు లభించగలదని వివరించారు.

సమితి బృందంతో

జకార్తాలో ఇండోనేషియా విదేశాంగమంత్రి డా॥ సుబంద్రియో నిన్న ఒక ప్రకటన చేస్తూ, ఇండోనేషియా ఎమిదిమంది సభ్యులతో గూడిన ఒక బృందాన్ని కొద్దిరోజుల్లో పంపుతుందని వెల్లడించారు.

మా పొలంలో పాతు ఉంది

Printed and Published for Rajeswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad
Phone Madras 22244 & 21747 Hyderabad42703.